ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-8-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 187, పేజీలు : 12 వెల : 8.00

పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు జైలు
మణిపూర్‌లో ఆగని హింస: మరో ముగ్గురు బలి
5లో


# రైతులకు రుణ 'భరోసా'



## • ఆర్బీకేల స్థాయిలోనే అన్నదాతలకు రుణ సౌకర్యం • అందుబాటులో బ్యాంకింగ్ కరస్పాండెంట్లు • శీతల గిడ్డంగులు, గోదాముల నిర్మాణానికి చర్యలు • ఆర్బీకేల్లో సార్టింగ్, గ్రేడింగ్ యూనిట్లు: సీఎం జగన్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్త ప్రతినిధి:** రైతు భరోసా (ఆర్బీకె)ల స్థాయిలోనే రైతులకు రుణాలు అందించే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. రైతులకు వ్యవసాయపెట్టుబడులకు సమీపంలోనే రుణాలందించాలని సిఎం జగన్మోహనరెడ్డి నిర్ణయించారు. ఆ దిశలో రైతు భరోసా కేంద్రాల్లో పలు సంస్కరణలు అమలులోకి వచ్చాయి.రైతు భరోసా కేంద్రాలంటే గ్రామాల్లో బహుళ ప్రయోజనకరమైనవి ఉండాలన్నదే సిఎం జగన్ కీలకంశంగా భావిస్తున్నారు. ఆర్థిక ప్రయోజనాలను అన్ని సదుపాయాలను కల్పించాలని సిఎం జగన్మోహనరెడ్డి కీలకాదేశం. సమాచార పౌర సంబంధాలశాఖ, సహకార శాఖ అధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి రైతులకు పంటపెట్టుబడి అవసరాలకు అనుగుణంగా ఆర్థిక లావాదేవిలు రైతు భరోసా కేంద్రాల ద్వారా జరగాలని సిఎం జగన్ ఆదేశించారు.ఆర్బీకెల్లో బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఉన్నారని, ఆ స్థాయిలో ఈ క్రాప్ జరుగుతోందని తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రం(ఆర్బీకె) పరిధిలో గిడ్డంగులు, గ్రేడింగ్,సార్టింగ్ యంత్ర పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు.తన వద్ద ఫలానా పంట ఉందని రైతులు రైతుభరోసా కేంద్రాలకు సమాచారం ఇస్తారన్నారు. ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరాలన్నారు.ఈ ... జరిగే విధంగా చూడాలన్నారు. కనీస గిట్టుబాటు ధరకన్నా తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితులు ఉంటే ధరల స్థిరీకరణ నిధి ద్వారా ఆదుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.

అంటే ఖరీఫ్ పంట చేతికి వచ్చేనాటికి ఈ మొత్తం ప్రక్రియను అమలులోకి తీసుకుని రావాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయదలిచిన గోదాములు తదితర అంశాలపై సిఎం జగన్‌కు అధికారులు పలు అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించారు.గత సమావేశాల్లో సిఎం ఇచ్చిన ఆదేశాల ప్రకారం గోదాముల మ్యాపింగ్‌ను వివరించారు. దశలవారిగా కాకుండా ఒకే సారి గోదాముల నిర్మాణం చేపట్టాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రక్రియలో వాటిని నిల్వచేయడం కోసం విధిగా ప్రతి మండలంలో శీతల గిడ్డంగి, శీతల గదులు ఉండాలన్న మన లక్ష్యం ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. గోదాములకు, శీతలగిడ్డంగులకు, శీతలగదుల నిర్మాణం, ఇతర సదుపాయా ≫2



శనివారం రాత్రి చంద్రుడి కక్ష్యలోకి చంద్రయాన్ ప్రవేశించిన దృశ్యం

## జాబిలి కక్ష్యలోకి చంద్రయాన్-3

### 18 రోజులపాటు చంద్రుని కక్ష్యలోనే
### లక్షల కిలోమీటర్ల దూరాన్ని దాటి చంద్రుని వైపు క్షేమంగా పయనం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 5 ప్రభాతవార్త:** అంతరిక్షంలో మరో అద్భుతం చోటుచేసుకుంది. జాబిలి పరిశోధనలకు ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 లక్షల కిలోమీటర్లు అధిగమించి చంద్రుని కక్ష్యలో ప్రవేశించింది. శనివారం రాత్రి 7.00 గంటలకు చంద్ర కక్ష్యలో ప్రవేశించిన క్షణం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు ≫2

### టిటిడి చైర్మన్‌గా
# మళ్లీ భూమన

### తిరుమలేశుని సేవకు రెండోసారి నియామకం
### అందరిలో ఒకడిగా సేవలందిస్తానని వెల్లడి



**పి.పద్మనాభమ్/తిరుమల:** తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలిలో సభ్యుడుగా కొనసాగుతున్న కరుణాకర్‌రెడ్డి రెండవసారి టిటిడి పాలకమండలి చైర్మన్‌గా నియమితులయ్యారు. భక్తుల సేవకు పునరంకితమవడం తనకు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కల్పించిన అవకాశంగా భావిస్తున్నారు. టిటిడి చైర్మన్ హోదాలో అటు అధికారులతో ఇటు పాలకమండలి సభ్యులతో కలసి అందరిలో ఒకడిగా సేవలందించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని వెల్లడించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో 2006వ సంవత్సరం నుండి 2008 వరకు టిటిడి చైర్మన్‌గా పనిచేశారు. అప్పట్లోనే టిటిడి ఉద్యోగుల సంక్షేమానికి, సామాన్యభక్తులకు మెరుగైన స్వామివారి దర్శనం కల్పించడం, శీఘ్రదర్శనం పేరుతో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనం టిక్కెట్లు, సర్వదర్శనం టోకెన్లు ప్రవేశపెట్టడం జరిగింది. అంతేగాక ఉమ్మడిరాష్ట్రంలో మారుమూల గ్రామాల్లో కూడా స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాపింపజేసేందుకు కల్యాణోత్సవాలు, దళిత గోవిందం, కల్యాణమస్తు వంటి కార్యక్రమాలను నూతనంగా ప్రవేశపెట్టి సామాన్యజనం పరవశించేలా పాలన సాగించారు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేసే ఉద్యోగులు ప్రతి ఒక్కరూ శనివారంరోజు సాంప్రదాయ దుస్తులు ధరించి విధులకు హాజరయ్యేలా చూశారు. కొంతకాలం తిరునామం ధరించి ఉద్యోగులు విధులకు వచ్చేలా తనవంతు అమలుచేశారు. అప్పట్లోనే టిటిడి ఉద్యోగులకు సొంత ≫2



### రాష్ట్రంలో సామాన్యులు బతికే పరిస్థితి లేదు
### - పవన్ కల్యాణ్

**విజయవాడ, ఆగస్టు5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సామాన్యులు బతికే పరిస్దితులేవని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అరాచక విధానాలు ప్రబలుతున్నాయన్నారు. రాష్ట్రంలో జీవించాలంటే రౌడీయిజం చేయాలా? అనే ప్రశ్నలు తలెత్తున్నాయన్నారు.పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్ఆర్ఐ జనసేన గల్ఫ్ విభాగ సభ్యులతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు.పార్టీకి ఎన్ఆర్ఐ గల్ఫ్ విభాగం రూ.కోటిని విరాళంగా అందించింది, కౌలు రైతు భరోసాయాత్రకోసం మరో రూ.1.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రౌడీయిజం చేయగలిగిన వాడే రాజకీయ నాయకుడు అనుకోవాలా?అని ప్రశ్నించారు.కరుడు గట్టిన చట్టా లున్న దేశాల్లోను సామాన్యులు ≫2

# 'వర్క్ ఫ్రం హోం' తెస్తా

### రాష్ట్రంలో వచ్చేది టిడిపి ప్రభుత్వమే..
### హైటెక్ సాంకేతికతను అందరికి అందుబాటులోకి తెస్తా
### శ్రీకాళహస్తి బహిరంగ సభలో చంద్రబాబు


శనివారం శ్రీకాళహస్తి బహిరంగసభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు నాయుడు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే. నాడు తెలంగాణాను హైటెక్‌గా మార్చాను. అలాగే అంధ్ర ప్రదేశ్‌ను తీర్చి దిద్దాలనుకున్నా.కానీ అమ్మ చెల్లెల్లు,తమ్ముళ్ల గుర్తించలేదు.రాబోవు రోజుల్లో ప్రపంచ దేశాలను ఆకర్షిస్తాను. 'ఆంధ్ర ప్రదేశ్‌లోని' విజ్ఞానాన్ని సద్వినియోగం చేయటానికి 'వర్క్ ఫ్రం హోం' వ్యవస్థను తెస్తామని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అశేష జనవాహిని ఉద్దేశించి సుమారు గంటన్నర సేపు చంద్రబాబునాయుడు అనర్గళంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా బేరివారి మండపం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభను ఏర్పాటు చేసారు.

**యువగళం: 20లక్షల ఉద్యోగాలు:**
రాబోవు రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వచ్చిన తరువాత చదువుకున్న పిల్లలకు 20లక్షల ఉద్యోగాలు అందిస్తాం. మన పిల్లలు అమెరికా వెళ్లి అక్కడ అమెరికన్ల కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. మన సంపదను మన ప్రాంతం నుంచే ఉంచి ప్రపంచ దేశాల్లో పేరు ప్రఖ్యాతుల్ని చాటుతాము.అందుకే రాబోవు రోజుల్లో 'వర్క్ ఫ్రం హోం' వ్యవస్థను అమలుచేస్తామని చంద్రబాబునాయుడు వివరించారు. 2047లో భారతదేశం నెంబర్ వన్ అవుతుందని, ప్రపంచంలోనే భారతీయులు ఉంటారని తెలిపారు.అందులో 30శాతం తెలుగు జాతి ఉంటుందన్నారు.పిల్లల భవిష్యత్తు నా బాధ్యత. జాబ్ రావాలంటే బాబు రావాలి. నాడు నేను టెక్నాలజిని తీసుకొస్తే నేడు పరిపాలిస్తున్న దుర్మార్గుడు దానిని దుర్వినియోగం చేస్తున్నాడు.ముఖ్యమంత్రి సంతకాలను డిజిటల్‌లో ఫోర్జరీ చేస్తే పట్టించుకోలేదంటే ఈ పరిపాలనలో అవినీతి ఎలా ఉందో గుర్తించుకోవాలన్నారు.

**గోదావరి జలాలతో సీమ సస్యశ్యామలం:**
గోదావరి జలాలను తీసుకొచ్చి రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నది లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. సీమలోని ≫2




# 24 మంది జడ్జిల బదలీ

### 'సుప్రీం' కొలీజియం నిర్ణయం
### ఇంత అధికంగా జడ్జిల మార్పు అసాధారణం

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** దేశవ్యాప్తంగా ఒకేసారి 24 మంది హైకోర్టు న్యాయమూర్తులను బదలీలు చేస్తూ సుప్రీంకోర్టు కొల్లిజియం నిర్ణయం తీసుకుంది. ఒకేసారి భారీ స్థాయిలో న్యాయమూర్తులను బదలీచేయడం అత్యంత అరుదయిన సంఘటనగా చెప్పాలి. ఎపి, తెలం గాణ, పంజాబ్, గుజరాత్, అలహాబాద్; పాట్నాతో సహా పలురాష్ట్రాల హైకోర్టుల్లో పనిచేస్తున్న జడ్జిల బదలీలను ప్రతిపాదించినట్లు సమాచారం. చీఫ్‌జస్టిస్ వైవిచంద్రచూడ్ నేతృత్వంలోని కొల్లిజియం ఈమేరకు కేంద్ర న్యాయ శాఖకు సిఫారసులు పంపించింది. కొల్లీజియం ప్రతిపాదిత అంశాల్లో ఒకటిగా న్యాయమూర్తుల బదలీ అంశంకూడా ఉంది. బదలీకి సంబం ధించినలేఖలు కూడా న్యాయ ≫2

### గ్రామ పంచాయతులకు
# కేంద్రం నిధులు నిల్!


శనివారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో ప్రసంగిస్తున్న ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్

### విధులు, నిధులు నేరుగా సర్పంచ్‌లకు అందాలి
### ఎపి పంచాయతీ ఛాంబర్ అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్
### 16 డిమాండ్ల పరిష్కారం కోసం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద సర్పంచ్‌ల సంఘం భారీ ధర్నా

**అమరావతి, ఆగస్టు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రప్రభుత్వం పంపిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మా గ్రామ ప్రజలకు , సర్పంచ్‌లకు నిధులు అందకుండా సైంధవుడిలా అడ్డుపడి దిగమింగుతున్నారని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.. శనివారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఉదయం నుంచి ధర్నా నిర్వహించారు.. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వానపల్లి లక్ష్మీముత్యాలరావు, రాష్ట్రప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ నాయకత్వంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన సర్పంచ్‌లు ధర్నా నిర్వహించారు.

ఈసందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడారు.రాష్ట్రంలోని 12,918 గ్రామ సర్పంచ్‌ల తరపున కేంద్ర ప్రభుత్వానిన మేము ఒకటే డిమాండ్ చేస్తున్నామని అన్నారు.. ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెంటనే జోక్యం చేసుకుని మా గ్రామా ప్రజల మనోభావాలను గౌరవించి మా గ్రామాల అభివృద్ధికోసం మా గ్రామీణ ప్రజల సంక్షేమంకోసం మా సర్పంచ్‌ల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా మా నిధులను, అధికారాలను మాకు వెంటనే తిరిగి సర్పంచ్‌ల ఖాతాలో జమ చేయించే విధంగా కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వంపై మేంఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సర్పంచ్‌ల ధర్నా కార్యక్రమానికి ఎంపి రఘురామకృష్ణంరాజు, రాజ్యసభసభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ ≫2

## మళ్లీ కరోనా మహమ్మారి కలకలం!
5లో


గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు టిడిపి నాయకులు ప్రభుత్వంపై ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

### అరాచక విధానాలతో
# ప్రజలు బెంబేలు
### గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి నేతలు

**విజయవాడ, ఆగస్టు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ అరాచక విధానాలతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు పిర్యాదు చేసారు. విపక్షాల కార్యక్రమాలను, సభలను ప్రభుత్వమే ఉద్దేశ పూర్వకంగా భగ్నం చేయిస్తోందని ఆరోపించింది.,శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీరును టిడిపి జాతీయ కార్యదర్శి వర్ల రామయ్య నేతృత్వంలో శాసన సభ్యులు నిమ్మల రామానాయుడు, గద్దె రామ్మోనరరావు, ఎంఎల్‌సీ పర్చూరి అశోక్‌బాబు, మాజీ ఎంఎల్‌ఏ బొండా ఉమా కలుసుకున్నారు.రాష్ట్రంలో తాజా పరిస్దితులపై ఆయనకు వినతి పత్రం అందజేసారు.శుక్రవారం పుంగనూరు ఘటనపై ఫిర్యాదు చేసారు.ఇందుకు సంబంధించిన దాడుల వీడియో క్లిప్పింగ్‌లు,ఫోటోలను గవర్నర్‌కు అందజేసారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని వినతి పత్రంలో ఆరోపించారు.ప్రశ్నిస్తే దాడులు, హత్యలు చేస్తున్నారంటూవివరించారు. గవర్నర్‌ను ≫2




శనివారం న్యూఢిల్లీలో 'గ్రంథాలయాల పండుగ'ను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# నిధులు ఇవ్వకపోవడంతో సర్పంచ్‌లు ఆత్మహత్య

## తెలంగాణ శాసనసభా పక్ష నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పంచాయితీలో చేసిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని కాంగ్రెస్ పక్ష నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. పల్లె, పట్టణ ప్రగతిపై శాసనసభలో శనివారం జరిగిన చర్చలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిధులను మళ్లిస్తోందని, అదే సమయంలో పంచాయితీల్లో చేసిన పనులకు బిల్లులు విడుదల చేయడం లేదన్నారు. పంచాయతీల్లో చేపట్టిన పనులకు అప్పులు చేసి సర్పంచ్‌లు వాటిని పూర్తి చేస్తున్నారని చెప్పారు. అయితే వాటికి నిధులు విడుదల చేయకపోవడంతో అప్పుల పాలై ఆర్థిక సమస్యలతో మానశిక వ్యధతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పలు సంఘటనలను గూర్చి సభ దృష్టికి తీసుకువచ్చారు. మరికొందరు ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిన వాటిని ఉదహరించారు. అలాగే వివిధ పనులకు ప్రభుత్వ, భూస్వాముల భూములను తీసుకోకుండా బలహీనవర్గాల వారి భూములను లాక్కోవడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అదేవిధంగా పంచాయితీలకు కేంద్రం ఇస్తున్న నిధులను కరెంటు బిల్లులు తదితర వాటికి మళ్లిస్తున్నారని ఇది కరెక్ట్ కాదన్నారు. పంచాయితీలను ఇబ్బంది పెట్టకుండా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణ ప్రగతి అంటున్నారని, ట్రాక్టర్ల డ్రైవర్లకు కూడా జీతాలు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. కేంద్ర నిధుల విడుదల విషయమై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేయాలని సూచించారు. పట్టనాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. ప్రధానంగా హైదరాబాద్ నగరానికి ఇతర ప్రాంతాల నుండి ఉపాధికై వస్తుంటారని తెలిపారు. హైదరాబాద్‌ను డల్లాస్‌లా మార్చుతామని ప్రభుత్వం అంటోందని, ఉపాధి అవకాశాలపై దృష్టిసారించడం లేదని చెప్పారు.

ఏం చేసినా కాంగ్రెస్ హాయంలోనే చేశారని తెలిపారు. తమ హాంయలో ప్రధానంగా హైదరాబాద్‌లో వివిధ సంస్థలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించామని, అలాగే నగరానిన అభివృద్ధి చేశామని వివరించారు. కానీ హైదరాబాద్‌ను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిందని చెప్పుకోవడం సరికాదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధి మీ వల్ల కాదని, మా వల్ల అని తెలిపారు. అవుటర్ రింగ్ రోడ్‌ను 30 ఏళ్లకు ఒక ప్రైవేటు కంపెనీకి దారాదత్తం చేస్తున్నారనిఆరోపించారు. భవిష్యత్‌కు ఉపయోపడే పనులు చేయకుండా వచ్చే 30 ఏళ్ల ఆదాయాన్ని ఇప్పుడే వసూలు చేస్తే వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే కాంగ్రెస్‌కు ఆదాయం ఎలా వస్తుందని నిలదీశారు.

# రైతులకు రుణ 'భరోసా'

≫లకు మనం రూ.నాలుగువేలు కోట్లు కేటాయించినట్లు తెలిపారు,ఇందుకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డిపిఆర్)లను చాలావరకు సిద్ధం చేసినట్లు తెలిపారు..చరిత్రలో ఒక విప్లవాత్మకమైన మార్పుకు ఇది నాంది రైతు భరోసా కేంద్రాల అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్‌తో పాటు,మార్కెటింగ్, గిట్టుబాటు ధర చెల్లింపు, ధరలస్థిరీకరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ముఖ్యంగా రైతులకు ఈ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు,పురుగుమందులు,ఎరువులు,ఆక్వాఫీడ్,పశువుల దాణా సరఫరా లభిస్తాయన్నారు. వాటి నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీగా నిలిచే విధంగా ల్యాబ్‌లు, విత్తనశుద్ధికేంద్రాలు ఉంటాయన్నారు. ఇక్కడ,పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు. మార్కెటింగ్ ఇంటిలిజెన్స్ద్వారా ఎప్పటికప్పుడు ఈ కేంద్రాలకు ధరవరులపై సమగ్రం సమాచారం లభిస్తుందన్నారు. రైతులకు సాగు,సస్యరక్షణ చర్యలతో పాటు,ఆధునీక వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు.ఇంటి గ్రిటెడ్ కాల్ సెంటరు నెంబరు 155251 ద్వారా రైతులకు సలహాలు,సూచనలు లభిస్తాయని తెలిపారు.ప్రతి వైఎస్సార్ రైతు భరోసా కేంద్రంలోను గోదాములు నిర్మించాలని స్పష్టం చేసారు.ఆర్‌బికెల్లో నిర్మించే గోదాములు, సార్టింగ్, గ్రేడింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వలన రూ.350కోట్లు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేసి,ఆ వివరాలను సిఎం జగన్ తెలిపారు.రైతులు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు., రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు,రైతు భరోసా కేంద్రాల పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకున్నారు.రాష్ట్ర సమాచార శాఖ.సీఎంవో ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించిఆయా అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ మన ప్రభుత్వం అంటే రైతు పక్షపాతి నమ్మకం రైతులో సడలనివ్వకూడదన్నారు.కష్టమోస్తే మనకు ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని వారికి చేతల రూపంలో కలిగించాలన్నారు.రైతుల సంక్షేమం కోసం ఎంత ఖర్చుపెట్టడానికైనా ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు,రైతుకు అవసరమైన సమయంలో సాయం అందాలని విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అడుగడుగునా తోడుగా ఉంటామన్నారు. గ్రామాల్లో ఏదీ కావాలన్నా లంచంలేకుండా పనులు చేసుకోవచ్చునన్నారు.రైతుల ఉత్పత్తులలో స్ధానిక మార్కెట్లు,జనతా బజార్లు ద్వారా కనీసం 30శాతం విక్రయాలు జరగాలని సిఎం జగన్ అన్నారు.మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషి చేయాలన్నారు.

# బతికే పరిస్థితి లేదు

≫ స్వేచ్ఛగా జీవించవచు ్చనన్నారు.మనదేశంలో,రాష్ట్రంలో ఆ పరిస్థితులులేవన్నారు.అటువంటి వాతావరణాన్ని ఇక్కడ కల్పించారన్నారు.అన్యాయం జరిగితే ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితులున్నాయన్నారు.మన దేశంలో మనకున్న స్వేచ్ఛ కోల్పోకూడదన్నదే తన లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో చట్ట నిబంధనలు పాటించాలని ,అలాగని వాటికి భంగం కలిగిస్తే,అన్యాయం జరుగుతున్నప్పుడు గట్టిగా ప్రతిఘటించాలన్నారు.అటువంటి రాజకీయ వ్యవస్థ రాష్ట్రంలో తీసుకుని రావాలన్నదే తన తాపత్రయమన్నారు. విదేశాల్లో ఉన్నవారంతా తిరిగి స్వదేశానికి వచ్చే పరిస్థితులు కల్పించాలన్నారు. కుల దూషణలు చేసే వారు, ఇష్టం వచ్చినట్లు మాట్లాడే వారే రాజకీయ నాయకులుగా ఉన్నారన్నారు.ఇటువంటి పరిస్థితులన్నింటిని అధిగమించి ఒక తరం కోసం నా ఆఖరి శ్వాస వరకు నా నేల కోసం పనిచేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు.గల్ఫ్ దేశాల్లో బతకగలిగిన మనం మన దేశంలో ఎందుకు బతకలేమన్నారు.ఏ మతమైనా,ఏ కులం అయితే ఎంటీ?మా తరపున సమాజానికి మేము ఏమివ్వగలనన్న ఆలోచనలు నుంచే పార్టీని స్ధాపించానన్నారు.10ఏళ్ళు నిలబడి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారన్నారు.ప్రజల్లో ఇప్పుడు 100శాతం గుర్తి ్తంపు వస్తుందన్నారు.జనసేనకు మద్దతు ఇచ్చేవారు బలీయంగా పోరాడగలిగు వారై ఉండాలన్నారు.ఆర్థికంగాను గట్టి స్తోమత కలిగి ఉండాలన్నారు.అలా లేకపోతే మనలను బతకనివ్వరన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు.దాడులకు పాల్పడుతునా ్నరన్నారు.సీఎం జగన్ వచే ్చ ఎన్నికల్లో ఆ పదవిలో ఉండరన్నారు.



శనివారం అసోంలోని కోక్రాఝర్‌లో 132వ డ్యూరాండ్‌కప్ ప్రారంభం సందర్భంగా క్రీడాకారులతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# జాబిలి కక్ష్యలోకి చంద్రయాన్-3

≫ ఉత్సాహంతో ఆ దృశ్యాలను వీక్షించారు. బెంగళూరులోని ఇస్రోకు చెందిన టెలిమెట్రి అండ్ టెలికమాండ్ ట్రాకింగ్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు చంద్రయాన్-3ని నియంత్రించారు. చంద్రుని పరిశోధనల కోసం భారత శాస్త్రవేత్తలు రూపొందించి ప్రయోగించిన మూడవ ఉపగ్రహం ఇది. జూలై 14న శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్‌విఎం3 ఎం4 రాకెట్ ద్వారా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టిన చంద్రయాన్-3 అప్పటి నుంచి అంచలంచెలుగా చంద్రుని వైపు దూసుకెళ్లింది. చంద్రయాన్-3లోని ద్రవ ఇంధన ఇంజన్‌ను భూకేంద్రాలనుంచి ఎప్పటికప్పుడు మండిస్తూ రైజింగ్ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసిన శాస్త్రవేత్తలు శనివారం సాయంత్రం వరకు దాన్ని సక్రమమైన మార్గంలోనే మళ్లించారు. ఈ నెల 1న తెల్లవారు జామున భూమి చుట్టూ ప్రదక్షిణలు పూర్తి చేసుకొని చంద్రుని వైపు మళ్లిన చంద్రయాన్-3 మూడు లక్షల కిలోమీటర్లకు పైగా ప్రయాణించింది. ట్రాన్స్ లూనార్ఇంజక్షన్ (టిఎల్ఐ) అనే ప్రక్రియ ద్వారా చంద్రయాన్-3ని జాబిలికి చేరుకునే మార్గం (లూనార్ ట్రాన్స్‌ఫర్ ప్రాజెక్టరీ) లోకి ఐదురోజుల క్రితం ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి అది జాబిలి దిశగా పయనించి శనివారం సాయంత్రానికి శాస్త్రవేత్తల నమ్మకానికి అనుగుణంగా చంద్రుని కక్ష్యలో చేరింది. లూనార్ ఆర్బిట్ ఇంజక్షన్ (ఎల్ఓఐ) అనే ప్రక్రియతో ఇస్రో చంద్రయాన్-3ని జాబిలి కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.

**ఈ నెల 23న జాబిలి దక్షిణ ధ్రువంపైకి...**

చంద్రయాన్-3 ఇక జాబిలి దక్షిణ ధ్రువంపైకి దిగి పరిశోధనలు చేయడమే మిగిలింది. ప్రస్తుతం చంద్ర కక్ష్యలో చేరిన చంద్రయాన్-3 చంద్రునికి దూరం నుంచి ప్రదక్షణలు ప్రారంభించి క్రమేణా దగ్గరగా ప్రదక్షణలు చేసి స్థాయికి చేరుతుంది. ఈ నెల 17న చంద్రునికి అత్యంత సమీప కక్ష్యలో అంటే కేవలం 100 కిలోమీటర్ల సర్కిల్‌లో పరిభ్రమిస్తుంది. అనంతరం ఈనెల 23న చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ అయితే అమెరికా, రష్యా, చైనాల తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగవ దేశంగా భారత్ అవతరిస్తుంది. చంద్రునిపై దిగిన చంద్ర యాన్-3లోని రోవర్, ల్యాండర్‌లు ఒక లూనార్‌డే (అంటే మన 14 రోజులతో సమానం) చంద్రునిపై పరిశోధనలు చేసి భూ కేంద్రాల్లోని శాస్త్రవేత్తలకు సమాచారం అందిస్తుంది. దీనికోసమే భారత శాస్త్రవేత్తలు రేయింబవళ్లు కళ్లల్లో ఒత్తులేసుకొని ఎదురు చూస్తున్నారు.

# నిధులు నిల్!

≫ పాల్గొని ప్రసంగిస్తూ సర్పంచ్‌ల సమస్యలు వారి వ్యక్తిగతమైనవి కావని వారు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నమూడు కోట్ల 50లక్షల మంది గ్రామీణ ప్రజల తరపున పోరాడుతున్నారని అన్నారు.

వానపల్లి ముత్యాలరావు మాట్లాడుతూ, ఎపిలోని 12,918గ్రామ పంచాయతీల్లో దొంగలు పడ్డారని, ప్రధాని మోడీ దీనిపై విచారణ జరిపి మా పంచాయతీ నిధులు మాకు ఇప్పించాలని, అదేవిధంగా రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన మా సర్పంచ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, మా రాష్ట్రప్రభుత్వం గ్రామవలంటీర్లను, సచివాలయ కన్వీనర్లను నియమించిందని, అలాగే మా సర్పంచ్‌ల న్యాయబద్ధమైన 16 డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తిచేశారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:05/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 516479
2nd Prize Rs.7000/- 11842
3rd Prize Rs.3500/-
05549 06295 23241 28274 40883
51059 52758 56326 74250 90617
4th Prize Rs.200/-
0701 1496 1614 2447 3352 3636 5602
6407 7520 9516
5th Prize Rs.100/-
1419 1590 1749 2620 3816 5783 7766
9189 9230 9458
6th Prize Rs.50/-
0345 1701 2850 4201 6089 7711 9193
0395 1751 2878 4229 6106 7735 9217
0663 1762 2905 4347 6316 8024 9414
0758 1840 2976 4353 6396 8077 9490
0774 1959 2998 4401 6460 8129 9491
0834 2018 3078 4518 6496 8201 9545
1267 2172 3415 4587 6497 8292 9560
1358 2446 3626 4682 6580 8348 9773
1452 2583 3693 5006 6706 8516 9810
1480 2648 3720 5094 6751 8705 9991
1529 2677 3741 5278 6773 8865
1565 2720 3993 5385 7111 8942
1578 2739 4076 5466 7293 8974
1606 2795 4079 5561 7411 9007
1659 2822 4128 5857 7542 9106

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 391991
2nd Prize Rs.7000/- 40364
3rd Prize Rs.3500/-
16849 19873 32364 45536 57367
60358 67643 80400 90404 90493
4th Prize Rs.200/-
1598 2187 2595 2761 3909 6637 6977
7175 7666 7793
5th Prize Rs.100/-
0819 1146 2417 2480 4793 7342 7360
7839 8813 8975
6th Prize Rs.50/-
0092 1228 3531 5149 6404 7966 9225
0162 1419 3612 5163 6503 7993 9232
0352 2072 3633 5210 6518 8023 9440
0361 2108 3646 5342 6554 8253 9506
0474 2190 4031 5430 7007 8282 9624
0519 2492 4490 5538 7064 8314 9635
0716 2602 4783 5598 7125 8348 9691
0757 2787 4784 5818 7191 8401 9774
0824 2823 4807 5895 7199 8505 9779
0890 3101 4832 5908 7379 8796 9918
0980 3133 4891 5927 7472 8829
1085 3225 4902 6041 7520 8899
1109 3360 4987 6124 7683 8978
1122 3411 5099 6182 7706 9057
1213 3472 5120 6372 7958 9146

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:05/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 437576
2nd Prize Rs.7000/- 17199
3rd Prize Rs.3500/-
00232 31908 35581 40055 61207
65397 68402 70299 77855 86520
4th Prize Rs.200/-
3076 3173 3646 5812 6062 6626 7627
8463 9395 9812
5th Prize Rs.100/-
0771 0926 1178 2437 2891 3139 7531
7666 8180 8398
6th Prize Rs.50/-
0093 1720 3430 4339 5853 7643 9236
0110 1733 3438 4452 5904 7656 9262
0198 1883 3546 4702 6145 7710 9275
0264 1994 3553 4743 6205 7768 9324
0274 2017 3605 4767 6215 7912 9394
0474 2064 3717 4806 6244 8077 9410
0595 2465 3750 4837 6317 8110 9413
0606 2529 3816 4917 6632 8164 9455
0692 2621 3949 5374 7153 8192 9547
0910 2764 3969 5562 7427 8446 9628
0914 2858 4146 5588 7434 8578
0961 2888 4193 5720 7521 9058
1200 2909 4200 5764 7523 9064
1496 3036 4245 5813 7566 9095
1706 3352 4282 5840 7641 9101

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 947382
2nd Prize Rs.7000/- 44219
3rd Prize Rs.3500/-
02926 10888 29871 32842 36238
56960 73409 75713 78598 80000
4th Prize Rs.200/-
0194 0967 1279 1683 2050 2543 3061
3398 5995 7429
5th Prize Rs.100/-
0682 1766 2669 3894 4462 5001 5670
7145 8362 8534
6th Prize Rs.50/-
0118 1391 3600 5164 6284 7724 8737
0477 1543 3745 5322 6352 7733 8803
0579 1700 3794 5549 6371 7783 8839
0695 1712 4030 5554 6555 7854 9179
0745 2005 4084 5648 6595 7858 9595
0784 2009 4323 5813 6672 7868 9598
0821 2139 4600 5860 6810 7919 9609
0852 2438 4615 5891 7003 7939 9746
0928 2439 4653 5909 7014 8142 9839
0959 2552 4779 6007 7242 8207 9879
0988 2823 4925 6017 7302 8209
1057 3078 4928 6107 7337 8356
1198 3115 5047 6109 7368 8372
1232 3209 5065 6241 7369 8566
1259 3281 5126 6258 7647 8692

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:05/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 796458
2nd Prize Rs.7000/- 28013
3rd Prize Rs.3500/-
08014 18448 25314 25800 51694
56217 88356 90561 91766 93580
4th Prize Rs.200/-
2690 3201 3346 3879 4405 5098 5774
6945 7453 7511
5th Prize Rs.100/-
1178 2590 2635 4190 4780 5581 5878
5962 6592 7502
6th Prize Rs.50/-
0020 1525 3302 5523 6826 7697 9392
0021 1571 3434 5576 7018 7860 9425
0216 1759 3593 5625 7033 7862 9440
0304 1786 3817 5641 7063 8001 9471
0335 1822 3865 5690 7090 8249 9633
0357 1877 4064 5796 7128 8299 9648
0360 1945 4090 5917 7144 8338 9682
0483 2234 4121 6106 7170 8536 9778
0491 2591 4346 6265 7172 8626 9861
0709 2629 4490 6412 7304 8637 9906
0819 2733 4885 6433 7311 8710
1002 2776 4939 6541 7317 8733
1074 2960 4998 6564 7355 8925
1100 3265 5023 6641 7529 9062
1469 3294 5399 6684 7539 9165

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 598274
2nd Prize Rs.7000/- 68824
3rd Prize Rs.3500/-
09305 47367 61310 69642 73582
73778 74840 78256 84157 86259
4th Prize Rs.200/-
0179 0236 1721 2873 4783 5378 6148
8396 8686 9689
5th Prize Rs.100/-
0588 2836 3255 4440 5105 5703 6620
7656 7941 9411
6th Prize Rs.50/-
0048 1519 2484 3858 5218 7172 8404
0134 1588 2637 3879 5430 7461 8502
0253 1591 2690 3988 5469 7497 8708
0421 1633 2759 4060 5614 7536 8727
0734 1708 2799 4151 5784 7578 9097
0750 1717 2939 4294 5853 7617 9202
0767 1877 2997 4335 5958 7692 9214
0787 1878 3271 4408 6064 7813 9249
0879 1970 3282 4464 6241 7816 9668
0914 2066 3486 4585 6349 7844 9884
0939 2086 3506 4688 6584 7932
1044 2139 3545 4844 6646 7979
1085 2203 3546 5015 6712 8048
1115 2266 3556 5024 6956 8170
1392 2336 3658 5080 6997 8308

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:05/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 468612
2nd Prize Rs.7000/- 67463
3rd Prize Rs.3500/-
07438 14968 21080 23596 40606
66511 82791 83499 86202 94776
4th Prize Rs.200/-
1221 1424 3687 6195 6479 6807 9044
9176 9393 9410
5th Prize Rs.100/-
2017 2089 2327 2805 4262 5993 8282
9161 9554 9958
6th Prize Rs.50/-
0054 1529 3307 4324 5348 7684 9020
0169 1541 3325 4393 5912 7768 9357
0209 1782 3341 4429 5943 7836 9376
0270 2037 3614 4436 6286 7862 9507
0342 2119 3643 4473 6868 7921 9542
0403 2158 3730 4542 6877 7975 9644
0420 2225 3745 4665 7118 8037 9726
0423 2406 3766 4669 7250 8299 9743
0485 2555 3873 4704 7272 8459 9798
0498 2607 3926 4738 7344 8535 9944
0517 2760 4036 4750 7458 8651
0531 2807 4182 4761 7515 8669
0976 3041 4248 5022 7544 8887
1037 3200 4255 5025 7596 9003
1088 3263 4304 5055 7631 9007

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 546562
2nd Prize Rs.7000/- 47079
3rd Prize Rs.3500/-
12675 13591 17951 26245 26630
31311 50461 57578 60934 63032
4th Prize Rs.200/-
0620 2174 2246 4374 7275 7584 7640
8931 9138 9323
5th Prize Rs.100/-
0629 0757 1435 1874 5265 6216 6376
8197 8331 9141
6th Prize Rs.50/-
0024 0897 1659 2951 4956 6726 8392
0082 0898 1765 3081 5111 6749 9273
0244 0904 1905 3349 5129 6762 9286
0313 0997 2050 3380 5425 6848 9305
0390 1033 2083 3597 5449 7238 9472
0527 1163 2191 3739 5533 7478 9732
0612 1178 2247 3760 5604 7554 9767
0623 1310 2401 3778 5877 7669 9829
0643 1323 2426 3798 6029 7753 9935
0646 1415 2504 3853 6039 7856 9990
0676 1424 2562 3883 6071 8088
0765 1485 2693 3958 6522 8229
0775 1521 2776 4425 6574 8280
0862 1529 2888 4511 6694 8311
0892 1584 2904 4825 6721 8357

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:05/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 126730
2nd Prize Rs.7000/- 24112
3rd Prize Rs.3500/-
09547 11485 23085 29408 52008
53895 54850 61790 63118 98949
4th Prize Rs.200/-
0347 1129 1573 2971 3538 4905 4913
4998 5077 6208
5th Prize Rs.100/-
0945 3169 3623 5619 6856 7173 7202
7504 7571 7667
6th Prize Rs.50/-
0101 1134 2238 3363 5356 6389 8677
0142 1146 2319 3622 5533 6594 8744
0209 1331 2348 3701 5560 6848 8745
0226 1349 2544 3773 5595 7195 8752
0412 1424 2612 3878 5676 7234 9169
0421 1475 2620 3998 5788 7494 9501
0474 1508 2635 4161 5853 7715 9517
0550 1514 2705 4207 5901 7766 9692
0569 1555 2886 4390 6041 7778 9873
0575 1710 2911 4408 6042 7858 9988
0615 1764 2935 4799 6131 8064
0674 1828 3121 4906 6136 8068
0781 1875 3124 4924 6225 8101
0823 2047 3184 5057 6293 8474
0841 2054 3362 5349 6354 8620

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 937331
2nd Prize Rs.7000/- 68483
3rd Prize Rs.3500/-
09244 13618 19300 23796 58770
60164 60561 81574 83146 92517
4th Prize Rs.200/-
1822 4179 4610 4734 5648 6616 7340
8255 8363 9615
5th Prize Rs.100/-
0732 5129 5437 6094 8462 8922 9066
9235 9571 9770
6th Prize Rs.50/-
0128 1711 3331 4301 5460 7608 9197
0147 1820 3366 4364 5640 7796 9207
0165 2137 3437 4433 5647 7892 9290
0383 2280 3725 4481 6058 8243 9315
0497 2369 3735 4556 6158 8298 9316
0504 2488 3766 4605 6301 8352 9343
0694 2613 3821 4618 6543 8357 9659
0846 2620 3877 4644 6602 8371 9795
0894 2621 3897 4838 6620 8499 9840
0923 2742 4007 4879 6817 8547 9922
1004 2751 4058 5142 6835 8586
1107 2941 4198 5160 7065 8755
1183 2962 4228 5166 7128 8918
1567 2969 4255 5221 7250 8955
1662 3202 4298 5268 7280 8969

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:05/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 192817
2nd Prize Rs.7000/- 46216
3rd Prize Rs.3500/-
13292 24636 35722 46932 57808
68242 79818 81334 81535 92434
4th Prize Rs.200/-
0266 0271 0391 0477 2519 2876 4230
7083 7098 8059
5th Prize Rs.100/-
0417 1887 4046 4205 4595 6095 6655
7698 9112 9611
6th Prize Rs.50/-
0022 1512 3017 4068 5587 7522 9086
0095 1564 3075 4177 5612 7553 9149
0138 1758 3299 4200 5635 7617 9359
0245 1896 3303 4292 6238 7969 9659
0333 2017 3367 4293 6348 8133 9774
0368 2133 3424 4332 6382 8144 9787
0373 2157 3462 4463 6644 8309 9800
0682 2306 3631 4906 6699 8549 9821
0798 2328 3679 4980 6707 8583 9847
0954 2537 3742 5065 6740 8654 9936
0955 2615 3927 5164 6852 8786
0966 2680 3938 5384 7124 8827
1062 2758 3970 5452 7258 8933
1095 2818 3983 5461 7316 9016
1340 2935 4047 5562 7474 9045

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 523426
2nd Prize Rs.7000/- 67331
3rd Prize Rs.3500/-
12223 12853 23743 34366 45880
56923 67652 78698 89625 91593
4th Prize Rs.200/-
0375 0444 3273 4631 5749 6629 7573
7675 8771 9629
5th Prize Rs.100/-
0880 1450 3171 5113 5475 5507 6596
7966 8492 8545
6th Prize Rs.50/-
0032 1571 3652 4716 6475 7722 9390
0088 1692 3714 4873 6493 7785 9451
0189 1785 3725 4876 6565 8038 9496
0598 1893 3813 4915 6670 8152 9604
0614 2189 4014 4928 6677 8181 9750
0634 2294 4018 5251 6735 8216 9764
0688 2313 4064 5317 6746 8277 9832
0697 2438 4090 5658 6820 8390 9887
0813 2448 4133 5690 6852 8414 9926
0860 2655 4164 5878 6857 8415 9988
1171 2709 4377 5905 6934 8879
1235 3064 4382 6142 7176 9109
1344 3290 4385 6225 7267 9161
1529 3388 4434 6231 7431 9278
1542 3494 4539 6431 7471 9294

# 'వర్క్ ఫ్రం హోం' తెస్తా

≫ ప్రాజెక్టుల విధ్వంసంపై జనాన్ని చైతన్యవంతుల్ని చేయటానికి యాత్రకు వస్తే అంగళ్ళ వద్ద పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొదరుడు ద్వారాకానాథ్‌రెడ్డి అంటా వారి పిఎల్ఆర్ కంపెనీ కాంట్రాక్టుల భాగోతం బయటపెడతానిని దాడులు చేస్తారా? రూ.8500 కోట్ల సొమ్ము ఎవరి అబ్బ సొత్తు అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. నామీద దాడిచేసి పంపేస్తే తరువాత రక్తపాతం పారించుకోవచ్చు. 2003లో తీవ్రవాదులు 23 బాంబులతో దాడి చేస్తే వెంకటేశ్వరస్వామి రక్షించాడంటే స్వామికి తెలుసు రాష్ట్రానికి నా అవసరం ఇంకా ఉందని ఆశీర్వదించారు. నామీద దాడి చేస్తే పోలీసులు దాడి చేసిన వారిని హౌస్ అరెస్టు చేయకుండా నేడు దారి తప్పి పయనించానని పోలీసు అధికారులు చెప్పారంటే వారి తీరు అర్థమౌతుంది, కొందరు పోలీసులు పై స్థాయి అధికారులు దారి తప్పి పోలీసు వ్యవస్థను నవ్వుల పాలు చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే మొదటి ప్రాధాన్యత సాగునీటి ప్రాజెక్టులైన హంద్రీనీవా,గాలేరు నగరి, సోమశిల స్వర్ణముఖి ప్రాజెక్టులను పూర్తి చేయటానికి అవకాశం కల్పిస్తాము.

**లేపేయాలను కుంటున్నారు!**

మేము పరిపాలన, ప్రజాస్వామ్యం గురించి ప్రశ్నిస్తే నన్ను గొడ్డలి పెట్టి లేపేయాలనుకుంటున్నారు. నేను భయపడతానా? ప్రజల సంక్షేమానికి నేను కట్టుబడి ఉన్నా. అంతేకాక నన్ను రెచ్చగొట్టె కొద్ది నేను రెట్టింపు అవుతా అని చంద్రబాబునాయుడు అన్నారు.చెల్లెలికి వెన్నుపోటు పొడిచిన ఘనుడు, పెదనాన్నను మట్టుపెట్టిన వాడు తనను కూడా లేపేయాలనుకుంటున్నాడు. అంత సులభమా? అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు.

# ప్రజలు బెంబేలు

≫ కలిసిన అనంతరం రాజ్‌భవన్ బయట వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ అరాచక విధానాలను గవర్నర్ వివరించామన్నారు. జరుగుతున్న ఘోరాలను విని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసారు.బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేసారన్నారు. పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకాన్ని ప్రపంచమంతా చూసిందన్నారు. వైకాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందన్నారు. పులివెందులలో చంద్రబాబు సభ విజయవంతం కావడంతో పుంగనూరులో వైకాంగ్రెస్ శ్రేణులు రెచ్చిపోయారన్నారు. చంద్రబాబుపై దాడులకు దిగారన్నారు.వైకాంగ్రెస్‌పార్టీకు ఇక భవిష్యత్తు లేదన్నారు.

# టిటిడి ఛైర్మన్‌గా మళ్లీ భూమన

≫ఇంటి కలనెరవేరేలా కృషి చేశారు. అప్పట్లో టిటిడి ఇఒలుగా పనిచేసిన ఐవైఆర్ కృష్ణారావు, కెవి రమణాచారి,స్పెషల్ ఆఫీసర్, ప్రస్తుతం టిటిడి ఇఒగా ఉన్న ఏవి ధర్మారెడ్డి తదితర అధికారులతో ఛైర్మన్ హోదాలో సమన్వయంతో భక్తులకు ఇతోధిక సేవలందించారు.

టిటిడి సొంతంగా భక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాల ప్రసారానికి ఎస్వీబిసిని నెలకొల్ప డంలో ఛైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతంతిరుపతి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఆయన ఆధ్వర్యంలో తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులు చేపట్టడం, వందల సంవత్సరాల చరిత్రఉన్న తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టడంతో బాటు ఈ ఏడాది గంగమ్మజాతరను ప్రభుత్వపండుగగా గుర్తించేలా ఏర్పాట్లు చేయడం వంటివి భూమన ఆధ్యాత్మికవేత్తగా ప్రత్యేకతను చాటుకున్నారు.

**భక్తుల సేవకు పునరంకితం!:**

కడపజిల్లా నందలూరు మండలం ఈదరపల్లెవాసి అయిన భూమన కరుణాకర్‌రెడ్డి రాజకీయంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబంతో సాన్నిహిత్యం...ఆ కుటుంబంలో సభ్యుడిగా మెలగడం ఆయన ఎదుగుదలకు దోహదపడింది. రాజశేఖర్ రెడ్డి రాజకీయ లక్షణాలను పునికిపుచ్చుకున్న భూమన కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. 2004 ఎన్నికలకు ముందు రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో భూమన వెనుకంటే ఉండి ఇతోధికంగా సేవలందించారు. ఆ తరువాత ఎన్నికల్లో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో తొలుత తుడ ఛైర్మన్‌గా ఆ తరువాత 2006వ సంవత్సరంలో టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా అవకాశం దక్కించుకున్నారు. నిత్యం ఏడుకొండలవాడా గోవిందా... ఆపదమొక్కులవాడ గోవింద అంటూ తిరుమలకు వచ్చే భక్తులకు వసతి, దర్శనం మరింత సులభతరం చేసేలా రెండేళ్లలో సంస్కరణలు తీసుకు వచ్చారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు వైఎస్ జగన్‌తో కలసి అడుగువేశారు. వైఎస్సార్సీ ఏర్పాటులో ప్రత్యేకత చాటుకున్నారు. జగన్ పాదయాత్ర సమయంలోనూ కరుణాకర్‌రెడ్డి వెన్నంటి ఉన్నారు. 2019లో వైసిపి అధికారంలోకి రావడంతో తొలుత టిటిడి ఛైర్మన్ పదవి భూమన కరుణాకర్‌రెడ్డి అవకాశం కల్పిస్తారని ఆయన అభిమానులు, రాజకీయనేతలు, తిరుపతి స్థానికులు ఆశించారు. అయితే గత నాలుగేళ్ల టిటిడి ధర్మకర్తలమండలిలో ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి నేతృత్వంలో బోర్డుసభ్యుడుగా, ప్రత్యేక ఆహ్వానితుడుగానే సేవలందించారు.

ఈనెల 8వతేదీతో ప్రస్తుత ధర్మకర్తలమండలి పదవీకాలం ముగియనుండటంతో టిటిడి నూతన ఛైర్మన్ పదవిని ఆశిస్తూ ఇటీవల సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఆ తరువాత కూడా ఒకరిద్దరు పేర్లు తెరపైకి వచ్చినా సిఎం జగన్ తనకు విశ్వాసపాత్రుడైన భూమన కరుణాకర్‌రెడ్డికి ఎంతో ప్రాధాన్యత ఉన్న టిటిడి పాలకమండలి పగ్గాలు అప్పగించారు. త్వరలోనే నూతన ధర్మకర్తలమండలిలో సభ్యుల నియామకం కూడా చేపట్టేదిశగా ఆయన కసరత్తుచేయాల్సి ఉంది. ఇది తనకు ఆ దేవుడు కల్పించిన గొప్ప వరంగా భూమన భావిస్తున్నారు.

# జడ్జిల బదలీ

≫ మూర్తులకు ఇప్పటికే పంపించారని తెలుస్తోంది. బదలీఅంశాన్ని ఏన్యాయూర్తిఅయినా పునః పరిశీలించాలనికోరితే తుదినిర్ణయం కొల్లీజియందే ఉంటుంది. సిజెఐ ప్రతిపాదించిన బదలీ పత్రాలను సంబంధిత కేంద్రమంత్రి ప్రధానమంత్రికి సమర్పిస్తారు. ప్రధాని ఆయా ప్రతిపాదనలను రాష్ట్రపతికి అందచేస్తారు.

## వారం - వర్జ్యం

**6-8-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష
పంచమి మ.12-45;
ఉత్తరాభాద్ర ఉ.09-01
వర్జ్యం రా.08-27 ల 09-58
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**వృషభం:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** వ్యాపారులకు లాభాలు బాగుంటాయి. శుభవార్తలు వింటారు.

**కర్కాటకం:** స్త్రీల వల్ల సమస్యలు. వివాదాలకు దూరంగా ఉంటే మంచిది.

**సింహం:** అధిక ధన లాభం. వ్యాపారులకు సమస్యలు. స్త్రీలకు శుభ యోగం.

**కన్య:** కుటుంబ సమస్యలు. స్త్రీలకు శుభ యోగం. విద్యార్థులకు విజయం.

**తుల:** వివాదాలకు దూరంగా ఉంటే మంచిది. ఖర్చులు అధికం. స్త్రీల వల్ల సమస్యలు.

**వృశ్చికం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**ధనుస్సు:** వ్యతిరేకతలు ఎదురైనా పనులు పూర్తి. వివాదాలకు దూరంగా ఉండండి.

**మకరం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ముఖ్యమైన చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**మీనం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు సిద్ధమా..



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు

## అలజడులు సృష్టించేందుకు చంద్రబాబు వ్యూహం

## చంద్రబాబుపై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్

### రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**కురబలకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు తమ పార్టీ తరపున వైసిపి ఎమ్మెల్యేలు సిద్దంగా ఉన్నారని చంద్రబాబు సిద్ధమేనా అంటూ ఎమ్మెల్యేలు గండికోట శ్రీకాంత్‌రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, నవాజ్ బాషా, చింతల రామచంద్రారెడ్డిలు సవాల్ విసిరారు. శనివారం వారు అంగళ్ళు మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాజెక్టుల సందర్శన పేరిట పేపర్ ప్రెజెంటేషన్ ప్రకటించి అలా కాకుండా తంబళ్ళపల్లె, పుంగనూరులో అలజడులు సృష్టించేందుకు వ్యూహం పన్ని అంగళ్ళు, పుంగనూరులో సంఘటనలకు చంద్రబాబు కారణమని వారు ఆరోపించారు. చంద్రబాబునాయుడు నిర్ణయిత సమయానికి వెళ్లకుండా రౌడీలను పోగు చేసుకొని అంగళ్ళులో అలజడులు సృష్టించి పుంగనూరు రూట్‌మ్యాప్ ప్రకటించిన విధంగా పర్యటించకుండా అక్కడ అల్లర్లు సృష్టించి పోలీసులు, ప్రజలకు సుమారు 90మందికి గాయాలు అయ్యాయన్నారు. పోలీసు వాహనాలకు నిప్పుపెట్టి దారుణానికి ఆపార్టీ కార్యకర్తలు పాల్పడ్డారన్నారు. అందుకు చంద్రబాబు నాయుడును ఏ-1 ముద్దాయిగా చేసి క్రిమినల్ కేసులు పెట్టాలని పోలీసులను డిమాండ్ చేశారు. గాయపడిన వారికి రూ.10లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. తంబళ్ళపల్లె, రాయచోటి, పుంగనూరు, మదనపల్లెలకు గండికోట నుంచి సాగు, తాగునీరు శాశ్విత పరిష్కారం కోసం ముదివేడు, అవులపల్లె, పెద్దపల్లె రిజర్వాయర్‌ల నిర్మాణాలను సాగనీయకుండా సుప్రీంకోర్టుకు వెళ్ళి పనులు ఆపివేయించారన్నారు. ప్రజాదరణ లేక మ్యాన్‌ప్యాక్టరింగ్ స్కిల్స్‌ను, ఎల్లోమీడియాను అడ్డుపెట్టుకొని జిమ్ముక్కులు చేసి గతంలో అధికారంలోకి వచ్చారన్నారు. ఇప్పుడుకూడా అదేవిధంగా అధికారంలోకి రావాలని కుతంత్రాలు పన్నుతు న్నారని ఆరోపించారు. సొంతంగా పోటీకి నిలబడలేక ఇతర పార్టీలపై ఆధారపడాల్సి వస్తోందని భావించి ఇలాంటి అలజడులకు చంద్రబాబు శ్రీకారం చుట్టారని అన్నారు. జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబానికి ఉన్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 14సంవత్సరాలు సిఎంగా ఉన్న చంద్రబాబు ప్రాజెక్టుల రూపకల్పన చేయలేక వాటి స్థితిగతులను తెలుసుకోలేక బహిరంగంగా చెప్పే ధైర్యంలేదని వారు ఎద్దేవాచేశారు. పవన్‌కల్యాణ్ ఇటీవల వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు మాజీ మంత్రి నారాయణ మరదలు ఘటనలపై ప్రజల దృష్టి మళ్లించేందుకు చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల పేరిట డ్రామాలాడుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రణాళిక బద్ధంగా చంద్రబాబు వ్యవహరించలేక రెచ్చగొట్టే ప్రసంగాలు వల్లే కార్యకర్తలు రెచ్చిపోయి దాడులకు పాల్పడడంతో ప్రజలు, పోలీసులకు గాయాలైనా వారిని పరామర్శించక పోవడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు జింకాచలపతి, బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, దస్తగిరిసాబ్, డిఆర్. ఉమా పతిరెడ్డి, సోమిరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్.అమ్మిరెడ్డి, ఎస్పీ రిశాంత్‌రెడ్డి

# పక్కా ప్రణాళికతోనే పోలీసులపై దాడులు

## ఇప్పటికే 40 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు

### అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్. అమ్మిరెడ్డి

**చిత్తూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా పుంగనూరులో పోలీసులపై టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన దాడులు పక్కా ప్రణాళికతో చేశారని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్.అమ్మిరెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో శనివారం అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్. అమ్మిరెడ్డి చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డితో కలిసి శుక్రవారం పుంగనూరులో పోలీసులపై దాడుల వివరాలు వెల్లడించారు. పోలీసులపై జరిగిన దాడుల్లో ఎవ్వరిని వదలిపెట్టమని, ఇప్పటికే 40 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మరిన్ని వీడియో ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారని పోలీసులపై దాడులు చేసిన వారందరినీ అరెస్టు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొంటామని డిఐజి ఆర్ఎన్.అమ్మిరెడ్డి తెలిపారు. ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పర్యటన రూట్ మ్యాప్‌లో పుంగనూరు పట్టణం లేదని, ఆయన నేరుగా జాతీయ రహదారి మీదుగా పలమనేరు చేరుకొని అక్కడి నుండి పూతలపట్టుకు వెళ్లాల్సి వుందన్నారు. అయితే దేశం నాయకులు, కార్యకర్తలు నిర్ణయించిన మార్గంలో వెళ్లకుండా అసస్మాత్తుగా దారి మార్చుకొని పుంగనూరు పట్టణంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించి అక్కడ విధి నిర్వహణలో వున్న పోలీసులతో ఘర్షణ పడ్డారన్నారు. పోలీసుల విధులకు ఆటంకం కల్పించి అక్కడ వున్న బ్యారికేడ్లను తొలగించడంతో పోలీసులు వారిపై స్వల్ప లాఠీ ఛార్జీ చేశారన్నారు. ఇంత జరిగినప్పటికీ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అక్కడి నుండి వెళ్లకుండా విధి నిర్వహణలో వున్న పోలీసులపై బీర్ బాటిళ్లు, కర్రలు, రాళ్లతో దాడి చేశారన్నారు. అలాగే అక్కడ వున్న రెండు పోలీసు వాహనాలను ధ్వంసం చేసి వాటికి నిప్పు పెట్టడం జరిగిందన్నారు. అలాగే కొంతమంది అల్లరి మూకలు పోలీసులను వెంబడించి కర్రలతో దాడి చేశారన్నారు.

ఎస్పీ రిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు షెడ్యూల్ మేరకు పుంగనూరు పట్టణంలోకి రావడానికి ఎలాంటి అనుమతి తీసుకోలేదన్నారు. పుంగనూరు పట్టణంలోకి ప్రతిపక్ష నేత వెళ్ళకపోవడంతో 400 మంది పోలీసులపై బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు చంద్రబాబునాయుడు షెడ్యూల్ మేరకు హైవే మీదుగా చిత్తూరుకు వెళ్ళాల్సి వుండటంతో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని తగిన పోలీసు బందోబస్తుతో అక్కడ బ్యారికేడ్లను వుంచడం జరిగిందన్నారు. అయితే కొంతమంది అల్లరి మూకలు దౌర్జన్యంగా పుంగనూరు పట్టణంలోకి ప్రవేశించాలని పోలీసులపై వాగ్వివాదం చేశారన్నారు. ఎవరైతే అల్లర్లకు పాల్పడ్డారో అందరిని గుర్తించి త్వరలో అరెస్టు చేస్తామమని ఎస్పీ తెలిపారు.

# బోధన, పరిశోధనల్లో ఎస్ఆర్ఎం అగ్రగామి



గాంబియా దేశ హైకమీషనర్‌తో ఏంఒయు చేసుకున్న ఎస్ఆర్ఎం

## దౌత్యవేత్తల చర్చాగోష్టిలో నిపుణుల వెల్లడి

**మంగళగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** అంతర్జాతీయ విద్యాప్రమాణాలకు అనుగుణంగా ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో కొనసాగుతున్న విద్యావిధానం ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి కొనియాడారు. బోధన, పరిశోదనల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కావడం అభినందనీయమని ఆయన అన్నారు. ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం ఉదయం వివిధ దేశాల రాయబారులు, దౌత్య, విద్యావేత్తల ప్రత్యేక సమావేశం జరిగింది. ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి విద్యార్థులు, విద్యావేత్తల నుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర సమాచార కమీషనర్ శామ్యూ్ జోనాథన్ మాట్లాడుతూ, డిజిటల్ టెక్నాలజీ రంగంలో భారత్ పురోగమిస్తుందని, దేశీయంగా ఉన్న ఎస్ఆర్ఎం వంటి విశ్వవిద్యాలయాలు ఇందుకోసం ఎంతో కృషిచేస్తున్నాయన్నారు. టెక్నాలజీ అభివృద్ధిని శామ్యూల్ పవర్ పాయింట్ ప్రజెండేషన్ ద్వారా వివరించారు. ప్రపంచంలో అత్యున్నత విద్యను భారతదేశం అందిసు_ందని గాంబియా హైకమీషనర్ ముస్తఫాజవర్ పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్య అవకాశాలపై చర్చా గోష్టి నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో గాంబియా హైకమీషనర్ ముస్తఫా జవర్ మాట్లాడుతూ, భారత్‌లో చదువుకున్న గాంబియా విద్యార్థులు ఉన్నతస్థాయి ఉద్యోగాలు పొందడమే కాకుండా తమ దేశంలో ఎంతోమందికి కొలువులు అందించే స్థాయికి ఎదిగారన్నారు. గాంబియా, భారత్‌ల మధ్య ధృడ బంధం ఉందన్నారు.

# లంచం తీసుకుంటూ.. ఎసిబికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ తహాసీల్దార్, ఆర్ఐ

**రాయచోటి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మౌళి కిరణ్ ప్రభంజన్ రెడ్డి నుండి 40వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా కడప జిల్లా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తిరుపతి అడిషనల్ ఎస్పీ దేవి ప్రసాద్ తెలిపారు. విచారణలో లంచం తీసుకోవడంలో తాహాసీల్దారు రవి ప్రమేయం ఉందని తెలిసి తహాసీల్దాను అదుపులోకి తీసుకున్నారు. సుండుపల్లి మండలం ఎర్రమనేని పాలెం బాగంపల్లె గ్రామ పంచాయతీలలో ఎకరా 42 సెంట్లు భూమి గత నెల 12వ తేదీన మోటేషన్‌కు ప్రభంజన్ రెడ్డి తండ్రి దరఖాస్తు చేశారు. మోటేషన్ చేయడానికి తహాసీల్దార్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సకాలంలో పనిచేయడానికి డబ్బులు డిమాండ్ చేశారు. రైతు కుమారుడు ప్రభంజన్ రెడ్డి ఈ నెల రెండవ తేదీ ప్రభుత్వ అవినీతి నిరోధక శాఖ ప్రవేశపెట్టిన 14400కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దారుడు శనివారం సుండుపల్లె తహాసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు రూ.40000 లంచం ఇస్తుండగా కడప జిల్లా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

**లంచాలు అడిగితే ఎసిబికి ఫిర్యాదు చేయండి**

ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులలు లంచాలు అడిగితే ప్రజలు ఎసిబి అధికారులకు 14400కు ఫోన్ చేసి ఆర్జీతో ఫిర్యాదు చేయాలని ఎసిబి అడిసనల్ ఎస్పీ దేవి ప్రసాద్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కార్యాలయం, విద్యుత్ కార్యాలయం, సబ్ రిజిస్టర్ ఆఫీసు, తహాసీల్దారు కార్యాలయాలు పోలీసు స్టేషన్, వాలెంటర్ సచివాలయ ఉద్యోగులు, హాస్పిటల్స్ 108, 104 సర్వీసులైన ఎవరైనా, ఎక్కడైనా లంచం అడిగితే ఫిర్యాదు చేయాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు కుటుంబ సభ్యులతో కూడిన సర్టిఫికెట్, జనన మరణ ధృవీకరణ పత్రం కులం ఆదాయం ఇలా అనేక సర్వీసులకు సంబంధించిన కార్యాలయాల్లో లంచం అడిగితే తమకు ఫిర్యాదు చేయాలన్నారు.

# రాహుల్‌గాంధీని తక్షణం పార్లమెంట్ సమావేశాలకు ఆహ్వానించాలి

### తిరుపతిలో కాంగ్రెస్‌నేతల డిమాండ్

**తిరుపతి,ఆగస్టు 5ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్‌గాంధీకి రెండు సంవత్సరాల జైలుశిక్షవిధిస్తూ హైకోర్టుఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు తాజాగా వెలువడించిన తీర్పునేపథ్యంలో తక్షణం ఆయనను పార్లమెంట్‌లోనికి ఆహ్వానించాలని తిరుపతి కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. దీనిపైలోక్‌సభ స్పీకర్‌కూడా సానుకూలంగా స్పందించాలని కోరారు. రాహుల్‌గాంధీ వ్యవహారంపై ఇటీవల సుప్రింకోర్టు స్టే ఇవ్వడంతో ఆనందం వ్యక్తంచేస్తూ శనివారం తిరుపతి నగరంలోని గాంధీ విగ్రహంముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి జిల్లా ఎస్‌సి సెల్ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాంగాటి గోపాల్‌రెడ్డి, ఎస్‌సిసెల్ విభాగం కోఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. రాహుల్‌గాంధీని వెంటనే పార్లమెంట్‌లోకి ఆహ్వానించాలని కోరారు. దేశభక్తి కలిగిన కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయడానికి బిజెపి, ప్రధాని మోడీచేసిన కుట్రలు ఎంతోకాలం సాగవని, రాహుల్‌గాంధీ విషయంలో మోడీ కుట్రలకు బ్రేక్ వేస్తూ సుప్రీంకోర్టు స్టే విధించడమే ఇందుకు నిదర్శనమన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండను పార్లమెంట్‌లో ప్రశ్నించే దమ్ము రాహుల్‌గాంధీకే ఉందని అన్నారు.

# 7న టిటిడి ధర్మకర్తలమండలి చివరి సమావేశం

### 10న నూతన బోర్డు ఏర్పాటుకు అవకాశం!

**తిరుమల,ఆగస్టు 5ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి పాలనా వ్యవహారాలు, తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయం పర్యవేక్షణ సాగించే నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. నూతన ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని నియమిస్తూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో దేవా దాయశాఖ ఉత్తర్వులు వెలువరించింది. ప్రస్తుతం టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, సభ్యుల పదవీకాలం ఈనెల 8వతేదీతో ముగియ నుంది. ఈ నేపథ్యంలో నూతన ధర్మకర్తలమండలి నియమాకంపై పలువురు ఆశలు పెట్టుకున్నారు. పలువురి నేతల పేర్లు గుప్పుమన్నాయి. అయితే విశ్వసనీయత, పరిపాలన దక్షత, అనుభవజ్ఞుడు, వివాదరహితుడు అయిన భూమన కరుణాకర్‌రెడ్డికే ఆఖరుకు అవకాశం కల్పించారు. గతంలో 2006-2008 మధ్య కాలంలో టిటిడి ఛైర్మన్‌గా పనిచేసిన అనుభవం ఇప్పుడు కలసివచ్చింది. గతనెలలో సభాహక్కుల కమిటీ ఛైర్మన్‌గా భూమన నియమితులయ్యారు. ప్రస్తుతం టిటిడి ఛైర్మన్‌గా నియమితులు కావడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 10వతేదీ నూతన ధర్మకర్తలమండలి కొలువుదీరే అవకాశం ఉంది. రెండేళ్లపాటు టిటిడి ఛైర్మన్‌గా బాధ్యతలునిర్వహించనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ధర్మకర్తలమండలి సోమవారం చివరి సమావేశం నిర్వహిస్తోంది. అదేరోజు సభ్యులు కూడా పదవీ కాలం ముగుస్తుంది.

# ఆడికృత్తిక మహోత్సవాలకు ముస్తాబౌతున్న దక్షిణ కైలాసం



కుమారస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## ముమ్మరంగా జరుగుతున్న ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 5 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంలో మరో పండగకు సిద్ధమౌతుంది. నెల నెలా ఓ ఉత్సవంను శ్రీకాళహస్తీశ్వరాలయం పర్యవేక్షణలో నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఇటీవలే ద్రౌపదీసమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా విజయవంతం చేసిన అధికారులు విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో మహోత్సవాలకు ముస్తాబు చేస్తున్నారు. గత ఏడాది సుబ్రమణ్యం స్వామి ఆలయంలో దాతల సహకారంతో కొత్త ధ్వజస్థంభంను అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాటు చేసారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. 23సంవత్సరాల తరువాత ఈ ఆలయానికి కుంభాభిషేకం నిర్వహించారు. ప్రస్తుతం ఆడికృత్తిక మహోత్సవాలకు ముస్తాబు చేస్తున్నారు. ధర్మకర్తలమండలి ఛైర్మెన్ అంజూరుశ్రీనివాసులు, స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో పలు అభివృద్ధి కార్యక్రమాల్ని రూపకల్పనచేసారు. వాటిని అమలు చేస్తున్నారు. ఈకొండ ఆధునీకరణకు రూ.8 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ నెల ఆడికృత్తిక మహో త్సవాలు కన్నుల పండువగానిర్వహించుటకు ముస్తాబులు చేస్తున్నారు.

**ఉత్సవాలకు ఏర్పాట్లు**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా బాబుఅగ్రహారంలోని విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లును అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఉత్సవాలైన ఈనెల 8వ తేదీ నుంచి 14 వరకు జరుగుతాయి. ఈనేపథ్యంలో ప్రధాన ఉత్సవాలైన ఈనెల 8 మంగళవారం భరణి, 9 బుధవారం ఆడికృత్తిక, 10 గురువారం తెప్పోత్సవం, 11 శుక్రవారం కళ్యాణోత్సవం కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు శనివారం తెలిపారు. ఇప్పటికే ఉత్సవాలకు సంబందించి ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఆడికృత్తిక పర్వదినంరోజున స్వామివారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లుచేస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆర్టీసి బస్టాండు వెళ్లేమార్గంలోని పూలదుకాణాల సమీపంలో ఉన్న మెట్లమార్గం ద్వారా వెళ్లాల్సి ఉండగా బాబుఅగ్రహారం వద్ద ఉన్న మెట్ల వద్ద నుంచి దర్శనం చేసుకున్న భక్తులు వచ్చేందుకు సిద్దం చేస్తున్నారు. ఇప్పటికే ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఇక ఆడికృత్తిక మహోత్సవం పక్కరోజున నారద పుష్కరిణిలో జరిగే స్వామివారి తెప్పోత్సవానికి కోనేరులో నీరు అడుగంటిపోవడంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినపైపులు, ట్యాంకర్ల ద్వారా నీటిని నింపుతున్నారు. ఇంజనీరింగ్ అధికారులు ఇఇ నూకారత్నం పర్యవేక్షణలో ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు. ఇక కోనేరులో తలనీలాలు సమర్పించేందుకు ప్రత్యేకంగా చలువపందిళ్ళు వేస్తున్నారు. ప్రత్యేక స్నానపు గదులుతో పాటు తలనీలాలు సమర్పించేందుకు వచ్చే భక్తులు స్నానమాచరించేందుకు స్నానపు గదులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. భరణి నుంచే భక్తులు కావళ్లతో మొక్కులు తీర్చుకోవడానికి వస్తారు కాబట్టి ఏర్పాట్లును ముమ్మరం చేయాలని ఆలయాధికారులు భావిస్తున్నారు. ప్రధాన ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అటు ఆలయాధికారులు, ఇటు పోలీసులపై ఉంది. ఓప్రణాళికతో ముందుకెళితేనే అది సాధ్యమవుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఎప్పటికప్పుడు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికెసాగర్‌బాబు ఇంజనీరింగ్ అధికారులు చర్చిస్తున్నారు.

# రాష్ట్రంలో గాడితప్పిన పోలీసు వ్యవస్థ



## అంగళ్లు ఘటనపై జాతీయ మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

### ప్రతిపక్షనేత పర్యటనకు భద్రత కల్పించాలని డిజిపికి లేఖరాసినా ఫలితం శూన్యం

### మీడియా సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, ఆగస్టు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లా అంగళ్లులో చంద్రబాబు నాయుడుపై వైఎస్సార్సీ గూండాలు దాడికి పాల్పడ్డారని ఈ సంఘటనపై జాతీయ మానవహక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేసినట్టు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు. శనివారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ముందుగానే డిజిపికి లేఖ రాసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అంగళ్లులో చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు ఎదురుచూస్తున్న టిడిపి కార్యకర్తలపై వెయ్యి మంది వైఎస్సార్సీ గూండాలు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు.. చంద్రబాబు కాన్వాయ్‌పై సైతం వైఎ స్సార్సీ గూండాలు రాళ్ల విసరటంతో ఎన్ఎస్‌జీ కమాండోలు చంద్రబాబుకు రక్షణగా నిలిచారని అన్నారు. పెద్దఎత్తున దాడి జరుగుతున్నా పోలీసులు విగ్రహాల్లా చూస్తూ ఉండిపోయారని అన్నారు. ప్రతిపక్షనేతపై జరుగుతున్నదాడిని అడ్డుకోకుండా నిస్తేజంగా చూస్తున్న పోలీసులను వీడియోలో చూడొచ్చని అన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ తన విధినిర్వహణలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. పుంగనూరులో ప్రతిపక్షనేత పర్యటనను అడ్డుకునేందుకు చిత్తూరు జిల్లా ఎస్పీ నాయకత్వం వహించారనిఅన్నారు. పుంగనూరులో టిడిపి సభకు అనుమతి నిరాకరించి, వైఎస్సార్సీ నేతల నిరసన కార్యక్రమానికి అనుమతించారని అన్నారు. చంద్రబాబు యాత్రను అడ్డుకునేందుకు మార్గంలో వందలాది వాహనాలను పార్క్ చేశారని తెలిపారు. వాహనాలను తొలగించి దారి ఇవ్వాలని వేడుకున్న టిడిపి కార్యకర్తలపై పోలీసులు విచక్షణారహితంగా దాడిచేశారని అన్నారు. స్థానిక మంత్రి, అధికార పార్టీ నేతల ఆదేశాలతో చిత్తూరు జిల్లా ఎస్పీ దాడికి ప్రణాళిక తయారుచేసి అమలు చేశారని దుయ్యబట్టారు. భాష్పవాయువు ప్రయోగం, గాలిలోకి కాల్పులు జరపటంతో ఆ ప్రాంతం భయానకంగా మారిపోయిందన్నారు. ఎన్ఎస్‌జీ కమాండోల భద్రతా వలయంలో ఉన్న ప్రతిపక్షనేత టూర్ మార్గంలో జిల్లా ఎస్పీ ఇటువంటి నిరసన ప్రదర్శనకు అనుమతివ్వటం ఆశ్చర్యం కల్గిస్తోందని పేర్కొన్నారు. వేకువ జామునుంచే సుమారు 60మంది టిడిపి సానుభూతిపరులను అదుపులోకి తీసుకున్నారని అన్నారు. వారు ఎక్కడ ఉన్నారో కుటుంబ సభ్యులకు కూడ చెప్పటం లేదన్నారు. కానీ చిత్తూరు ఎస్పీ ఎవరినీ అరెస్టు చేయలేదని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. ఈమేరకు అరెస్టులపై సుప్రీం కోర్టు ఆదేశాలను పోలీసులు యధేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని, పుంగనూరులో చట్టాన్ని అమలుచేసి శాంతి భద్రతల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమీషన్‌ను కోరారు.. అధికార పార్టీ ఆదేశాలకు తలొగ్గుతూ లాఅండ్ ఆర్డర్‌కు భంగం కలిగించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన మానవహక్కుల భద్రత కల్పించాలని కోరారు.

# ప్రజాస్వామ్యానికి పాతరేసిన జగన్

## పల్నాడుజిల్లా బోదలవీడులో టిడిపి సానుభూతిపరుల కుటుంబంపై వైఎస్సార్సీ గూండాల దాడి

### ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం

**అమరావతి, ఆగస్టు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రశాంతమైన రాష్ట్రాన్ని జగన్‌మోహన్‌రెడ్డి వల్లకాడుగా మారుస్తున్నారని ఎపి టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆరోపించారు.. వైఎస్సార్సీ ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. శనివారం పల్నాడు జిల్లా బోదవీడులో టిడిపి సానుభూతిపరుడు కోటయ్య తల పగలగొట్టారని, జగన్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం మంటగలిసిందనటానికి ఇంతకంటే ఉదాహరణలు ఏం కావాలి? అని ప్రశ్నించారు. కోటయ్య కుటుంబంపై వైఎస్సార్సీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పల్నాడును చంద్రబాబు అభివృద్ధి చేస్తే జగన్‌రెడ్డి మళ్లీ ఫ్యాక్షన్ రాజకీయాలను తీసుకొచ్చారన్నారు.. స్థానిక వైఎస్సార్సీ నేత కృష్ణమూర్తి కుటుంబం కోటయ్యపై రెండు రోజుల వ్యవధిలో దాడి చేయటం ఇది రెండోసారి అని అన్నారు. ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదచేశారని కక్షతో దాడి తెగబడ్డారన్నారు. అకారణంగా వైఎస్సార్సీ నేతలు దాడులకు దిగుతున్నా పోలీసులు కనీసం కేసు కూడ నమోదు చేయకపోవటం దేనికి సంకేతం? అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడమని, అరాచకాలను ఎదురొడ్డి పోరాడతామని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు.



# విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

## 18 యేళ్ల విద్యార్ధిని కడుపులో భారీగా చుట్టుకున్న వెంట్రుకల తీసివేత

**విజయవాడ,ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ జిజిహెచ్ ఆస్పత్రి వైద్యులు ఒక యువతి అరుదైన శస్త్రచికిత్స చేసారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పనిచేస్తున్న సుప్రసిద్ధ శస్త్ర చికిత్స వైద్యనిపుణడు డాక్టర్ కందుల అప్పారావు యువతి పొట్టలో చుట్టుకుపోయి గొంతు వరకు వ్యాప్తి చెందిన వెంట్రుకలను తొలిగించారు. కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం గడిపాడు గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని(18) తరచు వెంట్రుకలు మింగుతుండేది. కొంత కాలానికి అవి పొట్టలో చుట్టుకుపోయి క్రమేణా గొంతులోకి వ్యాప్తి చెందాయి. దీంతో ఏమీ తినలేని, తాగలేని పరిస్థితుల్లో తీవ్రమైన కడుపు నొప్పి, వాంతులతో బాధితురాలు విజయవాడ ప్రభుత్వాస్పత్రికి వచ్చింది. తొలుత గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యుల పరీక్ష ఎండోస్కోపీద్వారా తొలిగించాలని ప్రయత్నించగా సాధ్యం కాలేదు. ఈ పరిస్థితులో ఆస్పత్రిలో సీనియర్ సర్జన్ డాక్టర్ కందుల అప్పారావు ఆమెకు శస్త్ర చికిత్స చేయాలని నిర్ణయించుకున్నారు.

సహ సర్జన్‌లు దుర్గారాణి, చందనప్రియాంక, గాయత్రి, ప్రవీణ్‌కుమార్‌లతో పాటు ఎనస్టీషియన్‌లు ఏవీరావు, కిరణ్ బృందంతో కలిసి శస్త్ర చికిత్స చేసారు. పొట్టలో చుట్టుకు పోయిన వెంట్రుకల చుట్టను తొలిగించారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల అప్పారావు మీడియాతో మాట్లాడుతూ గొంతు వరకు వ్యాప్తి చెందడంతో శస్త్ర చికిత్స క్లిష్టతరంగా మారిందన్నారు. ఈ తరహా కేసులను ట్రైకెబెజారుగా పిలుస్తామని, ఇలాంటి వాటిని చూడటం చాలా అరుదని చెప్పారు. కార్పోరేట్ ఆస్పత్రిలో చేయలేని అత్యంత ఖరీదైన వైద్య చికిత్సలు, శస్త్రచికిత్స విజయవాడ జిజిహెచ్‌లో ఎటువంటి ఖర్చు లేకుండా చేస్తున్నారు. క్యాన్సర్ వంటి వ్యాధులకు ఈ ఆస్పత్రిలో ఖరీదైన వైద్యం ఉచితంగానే అందిస్తున్నారు.

# పెరుగుతున్న సీజనల్ వ్యాధులు

నాగమణీంద్ర పల్లాపు

తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు వరదలు తోడవడంతో సీజనల్ అంటు వ్యాధులు మరింత పెరుగుతున్నాయి. ప్రతి ఏడాది ఉండే డెంగ్యూ, మలేరియాతో పాటు ఈ సారి కొత్తగా కండ్లకలక కూడా రాష్ట్రంలో తోడైంది. కండ్ల కలక కూడా అంటు వ్యాధి కావడం.. సీజనల్ వ్యాధిగా ఉండటంతో ఇంట్లో ఒకరికి రాగానే.. త్వరగా అందరికీ అంటుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కళ్ల కలక కేసులు కలవర పెడుతున్నాయి. రోజు రోజుకు కళ్ల కలక కేసులు పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రితోపాటు ఎల్వీప్రసాద్ ఆసుపత్రిలోనూ కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఒక్క సరోజిని ఆసుపత్రిలోనే రోజుకు 70 నుంచి 100 కేసులు నమోదవుతున్నట్టు తెలుస్తోంది. కళ్ల కలక కేసులు తెలంగాణలోనే కాకుండా అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఒడిశాలోనూ పెరుగుతున్నట్టు తెలుస్తోంది. నెల రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లో 1300కి పైగా కేసులు నమోదైనట్టు తెలిసింది. వర్షాకాలంలో వైరస్‌తో వచ్చే వ్యాధుల సంఖ్య పెరుగుతుంటుంది. అందులో భాగంగా వర్షాకాలంలో వైరస్ ఇన్ఫెక్షన్స్‌లలో కళ్లకలక కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. వర్షాల వల్ల గాలిలో తేమ, చెమ్మ కారణంగా వైరస్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు వ్యాపిస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం కళ్ల కలకతో హాస్పిటల్‌కి వస్తున్న బాధితుల్లో ఎక్కువ మందికి అడెనో వైరస్ వంటి ప్రత్యేక వైరస్ కారణమని పరీక్షల్లో తేలినట్టు కంటివైద్యులు చెబుతున్నారు. వైరస్ వల్ల వచ్చే ఫోలిక్యులర్ కళ్లకలకతో కంటి చూపునకు ప్రమాదం లేదని వైద్యులు చెబుతున్నారు. అలాగని నిర్లక్ష్యం చేయకూడదని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో కళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు చెబుతున్నారు. బయట నుంచి వచ్చాక గోరువెచ్చని నీటితో కళ్లు, ముఖం కడుక్కోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తీవ్రమైన కళ్ల కలక విషయంలో అప్రమత్తత అవసరమని డాక్టర్లు చెబుతున్నారు. కళ్ల కలక ఎక్కువ ఇబ్బందికరంగా ఉంటే తప్పకుండా వైద్యులను సంప్రదించాలని నిపుణులు చూపిస్తున్నారు. కళ్ల కలకకు సంబంధించిన లక్షణాల్లో కళ్లు ఎరుపెక్కడం, దురద రావడం, కాంతిని చూడలేకపోవడం.. జ్వరం గొంతునొప్పి తదితర లక్షణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. కళ్ల కలక అంటువ్యాధని డాక్టర్లు చెబుతున్నారు. కళ్ల కలక ఇంట్లో ఒకరికి వస్తే వెంటనే మిగతా వారికి అంటుకుంటుందని హెచ్చరిస్తున్నారు. దురదగా ఉందని కళ్లను నలపడం సొంత




వైద్యం చేసుకోవడం చేయకుండా వైద్యులను సంప్రదించి అవసరమైన చికిత్సను తీసుకోవాలని కంటి వైద్య నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసులు గత కొద్ది రోజులుగా స్థిరంగా ఉండంతోపాటు.. రాష్ట్రంలోనూ ఒకటి, రెండు తప్ప నమోదు కావడం లేదు. కానీ కరోనా కేసులు పెరగకపోయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ, వైరల్ ఫీవర్, కండ్లకలక కేసులు పెరుగుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తోపాటు.. అన్ని జిల్లాల్లోనూ డెంగ్యూ కేసులు నమోదవడంతోపాటు.. విష జ్వరాలు పెరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న ఔట్ పేషంట్లలో ఎక్కువ కేసులు డెంగ్యూవే ఉంటున్నాయి. ఆ తరువాత వైరల్ ఫీవర్ కేసులు ఎక్కువగా ఉంటున్నాయి.

ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ చేరుతున్న వారిలో కూడా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో భారీవర్షాలు కురిసి ఆగిపోయినప్పటికీ రాష్ట్రంలోని ఎక్కువ జిల్లాల్లో ఇప్పటికీ వరద నీరునిలిచి ఉండటంతో వాటిలో పుట్టే దోమల కారణంగా డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయి. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే చెప్పాల్సిన అవసరమేలేదు. వీటితోపాటు హైదరాబాద్‌లోని బస్తీల్లోనూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజు డెంగ్యూ కేసులు 10వేల నుంచి 12వేలవరకు నమోదవుతున్నట్టు వైద్యశాఖ గణాంకాలద్వారా తెలుస్తోంది. నమోదైన కేసుల్లో డెంగ్యూ చికిత్స అందించాల్సిన కేసులు 40 శాతానికిపైగా ఉంటున్నాయి. రాష్ట్రంలో డెంగ్యూ కేసులు పెరగడానికి ప్రధాన కారణం గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో కురిసిన భారీవర్షాలే. రాష్ట్రంలో కురిసిన భారీవర్షాలు, వరదల కారణంగా చాలా చోట్ల నీరునిల్వ ఉంది. నీరు నిల్వ ఉండటంతో ఆ నీటిలో పుట్టేదోమల ద్వారా డెంగ్యూ వ్యాధి ప్రబలు తుంది. డెంగ్యూ వ్యాధిపగలుకుట్టే దోమల వల్లనే వస్తుందని వైద్యులు చెబుతున్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నిల్వఉన్న నీటిలో లార్వా పెరగకుండా చర్యలు తీసుకుంటే డెంగ్యూను నివారించడానికి అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఒకవేళ ఏదైనా పరిస్థితుల్లో డెంగ్యూ జ్వరం వస్తే వెంటనే చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చికిత్స తీసుకోవడంలో ఆలస్యం చేసినా చికిత్సలో అలసత్వం ప్రదర్శించినా డెంగ్యూ ఫీవర్ సీరియస్ అయ్యే ప్రమాదం ఉంటుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు నీరునిల్వ ఉండకుండా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. డెంగ్యూ లక్షణాల్లో ప్రధానంగా విపరీతమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, కనుగుడ్లలో నొప్పులు ఉంటాయని అలాగే చర్మంపై దద్దర్లు వస్తుంటాయని వైద్యులు చెబు తున్నారు. డెంగ్యూగా గుర్తించిన వెంటనేచికిత్సను తీసుకోవల్సి ఉంటుంది. డెంగ్యూ ఫీవర్‌కు సాధారణ జ్వరం చికిత్స తీసుకుంటే సరిపోదని వైద్యులంటున్నారు. సాధారణ జ్వరం ఒకటి, రెండు రోజుల్లో తగ్గిపోతుందని.. కానీ డెంగ్యూ ఫీవర్ మాత్రం 3,4 రోజుల తరువాత పెరిగేఅవకాశం ఉంటుందని.. ఇంకా సిరియస్ అయితే బ్లడ్ ప్లేట్‌లెట్స్‌ను ఇవ్వాల్సి వస్తుందని డాక్టర్లుచెబుతున్నారు. డెంగ్యూ ఫీవర్‌ను వెంటనే గుర్తిం చకపోతే శరీరంలోని ఊపిరితిత్తులు, మూత్రపిండాలపై ప్రభా వంపడే అవకాశం ఉంటుందని.. ఇంకా ఎక్కువైతే మెదడుపై కూడా ఎఫెక్ట్‌పడే ప్రమాదం ఉంది. ఇది మరీ ఎక్కువైతేమృత్యువాతపడే అవకాశం కూడా ఉంటుందని వైద్యులంటున్నారు. డెంగ్యూ లక్షణాలను గుర్తించడంలో ప్రజలు ఇబ్బందిపడుతున్నట్టు చెబుతున్నారు. జ్వరం వస్తే సాధారణ జ్వరంగానే ప్రజలు భావిస్తున్నారని డాక్టర్లు అంటున్నారు. జ్వరం లక్షణాలు ఉంటేవారికి రాపిడ్ టెస్ట్ చేస్తే అందులో పాజిటివ్‌వస్తే వారికి డెంగ్యూ చికిత్స అందిస్తున్నారు. ఈ రాపిడ్‌టెస్టు ఇటుప్రభుత్వ ఆసుపత్రులతోపాటు ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ అందుబాటులో ఉంది. ఇది కాకుండా సిరాలజీ టెస్టును చేస్తే కరెక్ట్‌గా ఉంటుందని.. కానీ సిరాలజీ టెస్ట్‌ఫలితాలు రావడానికి 24 గంటలు పడుతుందని ఈ సిరాలజీ టెస్ట్ కేవలం ప్రభుత్వఆసుపత్రుల్లోనే ఉంటుంది. సిరాలజీ టెస్ట్ చేయించుకోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ ఈపరీక్షను ఉచితంగా చేస్తారని వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూ జ్వరంరావడం ప్రధాన కారణం ఎడిస్ దోమ కాటు. పగటి పూట ఉండే ఏడిస్ దోమ కాటు మూలంగా డెంగ్యూఫీవర్ వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఈ ఎడిస్ దోమను టైగర్ మస్కీటో అంటారు. టైగర్ మస్కీటో కుట్టడంవలన డెంగ్యూ ఫీవర్‌వస్తుంది. సాధారణంగా ఈ ఎడిస్ దోమలునిల్వ ఉన్ననీటిలో లార్వా పెరగడంతోవృద్ధి చెందుతాయి. డెంగ్యూ ఫీవర్ అనేది ఎక్కువ మంది ఒకే ప్రాంతంలో ఉన్న వారిలో ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. ప్రధానంగా హాస్టల్స్‌లో ఉండే వారికి ఈ దోమలు కుట్టడంతో డెంగ్యూ ఫీవర్ వచ్చే అవకాశం ఉంటుంది. ●



డెంగ్యూ ఫీవర్‌పై ప్రజలు అవగాహన కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. డెంగ్యూ ఫీవర్ ప్రధానంగా దోమల వలన వస్తుండటంతో.. దోమలు లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు చెబుతున్నారు. అలాగే దోమలు నిల్వ ఉండే ప్రాంతాలు.. బస్తీల్లో ఫాగింగ్‌ను చేపడుతున్నారు. గ్రామాల్లోనూ ఫాగింగ్ చేయడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా పంచాయతీ రాజ్ శాఖ వారితో వైద్య, ఆరోగ్యశాఖ సమన్వయం తో పనిచేస్తుంది. అలాగేనీరు నిల్వ ఉండకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటించాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలని ప్రచారం చేయడంతోపాటు ఏజెన్సీ ప్రాంతాల్లో దోమ తెరల పంపిణీ కూడా చేపడుతున్నారు. అలాగే డెంగ్యూ ఫీవర్‌పై పరీక్షలను నిర్వహించడంతో పాటు.. ప్రతి గ్రామంలోనూ జ్వర పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. దగ్గు, జలుబు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య చికిత్సలను తీసుకోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కురిసిన వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని.. డెంగ్యూ కేసులు నమోదవుతున్న జిల్లాల్లో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హారీష్ రావు ఆదేశించారు. డెంగ్యూ కేసులు నమోదవుతున్న జిల్లాల్లో అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి.. వెంటనే చికిత్స అందించాలన్నారు. డెంగ్యూపై అవగాహన పెంచుతూ సత్వర చికిత్సను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా చికిత్సకు ఆలస్యం కాకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలు అవసరం ఉన్నచోట వైద్య సిబ్బందికి సెలవులను సైతం రద్దు చేశారు.

# ఆరని మంటలు!

హర్యానా

ఎ.వి.వి ప్రసాద్

మణిపూర్‌లో మంటలు ఇంకా చల్లారనే లేదు.. హర్యానాలో అంటుకున్నాయి. గత వారమంతా హర్యానాలోని పలు ప్రాంతాలు అట్టుడుకుతూనే ఉన్నాయి. తొలుత అతి సాధారణమైన సంఘటనగానే మొదలైనా చినికి చినికి గాలివానగా మారుతున్నాయి. ఖట్టర్ ప్రభుత్వానికి కంటిపై కునుకు రాకుండా చేస్తున్నాయి. ఎక్కడ మొదలైందో, ఎందుకు మొదలైందో తెలియకుండానే పలు ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. గత సోమవారం (31,జులై) నుహ్‌జిల్లాలోని నంద్ గ్రామంలో హఠాత్తుగా అల్లర్లు మొదలయ్యాయి. కొద్ది గంటల్లోనే అవి జిల్లా అంతటా వ్యాపించాయి. మర్నాడు గురుగావ్‌ను తాకాయి. ఆ తర్వాత ఢిల్లీ సరిహద్దుల దాకా వెళ్లాయి. ఈ లోగా ఆరుగురు మరణించారు, కొన్ని వందల మంది గాయపడ్డారు. అక్కడితో ఆగకుండా, దగ్ధకాండ కూడా పెద్ద ఎత్తునే చెలరేగింది. ఇళ్లు బూడిదయ్యాయి. ఆ సెగలు ఇంకా తగులుతూనే ఉన్నాయి. విశ్వహిందూపరిషత్ (విహెచ్‌పి) ఆధ్వర్యంలో చేపట్టిన బ్రిజ్‌మండల్ జలాభిషేక యాత్ర గురుగావ్ అల్వార్ జాతీయ రహదారి మీదుగా నుహ్‌జిల్లా నంద్ గ్రామానికి చేరుకోగానే ఓ వర్గానికి చెందిన యువకులు అడ్డుకొన్నారట. దానితో ఇరువర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. బజరంగ్‌దళ్‌కు చెందిన మోనూ మనేసర్ అనే కార్యకర్త ఆ సమయంలోనే ఓ విడియో విడుదల చేస్తూ, శోభయాత్రలో అందరూ పాల్గొనాలనీ, ఎవరు ఆపగలరో చూస్తాననీ అంటూ పిలుపునిచ్చాడట. అతడిని 'గో రక్షక్'గా కూడా అంటారు. అతడు మరో వర్గానికి చెందిన జంటహత్యల కేసులో నిందితుడుగా కూడా ఉన్నాడు. ఆ ఊరేగింపు సందర్భంగా అతడు విడుదల చేసిన ఆ విడియో వల్లనే అల్లర్లు చెలరేగాయని కూడా అందరూ భావిస్తున్నారు. అతడు యాత్రలో పాల్గొన్నాడో లేదో తెలియదుగాని అతడి విడియో మాత్రం పెద్ద ప్రభావాన్నే చూపింది. అల్లర్లు ఢిల్లీ సరిహద్దుల దాకా వ్యాపించే సరికి కేంద్రం వెంటనే 15 కంపెనీల పారామిలటరీ బలగాలను కూడా పంపించింది. అయినా ఫలితం స్వల్పమే. అల్లర్లు వ్యాపిస్తూనే ఉన్నాయి. ఘటనలు పెరుగుతూనే ఉన్నాయి. ఘటన చిన్నదిగానే కనిపించినా, దాని నేపథ్యం మాత్రం పెద్దదే. సాధారణంగా అంత చిన్నకారణానికే ఇంత భారీ ఘర్షణలు జరగాలా? అనే ప్రశ్నకూడా తలెత్తుతుంది. ఆ హింసాకాండ వెనుక పెద్దకుట్రే ఉన్నదని చాలా మంది అనుమానం. కొద్ది కాలం నుండి ఎటువంటి ప్రదర్శనలు, యాత్రలు జరగకుండా నిషేధం విధించినప్పుడు పోలీసు యంత్రాంగం ఈ ఊరేగింపునకు మాత్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో తెలియవలసి ఉంది. పైగా ఊరేగింపులోకత్తులు, కటారాలతో కనిపించారు. కొంత మంది వద్ద నాటుబాంబులు ఉన్నట్లు భోగట్టా. ఈ విషయం ముందుగా పోలీసు యంత్రాంగానికి తెలియదా? లేక కావాలనే అనుమతించిందా? ఇది మరో సందేహం. అధికారంలో ఉన్నదిబిజెపి ప్రభుత్వం గనుక విహెచ్‌పి తలపెట్టిన యాత్రకు తేలికగానే అనుమతి లభిస్తుందని అనుకోవచ్చు. కానీ ఊరేగింపులో పాల్గొన్నవారు 'సాయుధులు' కావలసిన అవ సరం ఏముంది? ఆవుల అక్రమ రవాణా నుహ్, గురుగావ్, తదితర ప్రాంతాల్లో ఎక్కువైనట్లుగా ఇటీవల వార్తలు వస్తున్నాయి. గోవులను అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యాపారులు హత్యకు గురైన సంఘటన నాలుగైదు నెలలక్రితమే జరిగింది. ఆ ఘటన తర్వాత రెండు వర్గాల మధ్య తరచుగా ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. అవి జోరందుకుంటుండగా, విహెచ్‌పి నిర్వ హించిన ఈఊరేగింపు సహజంగానే మరోవర్గాన్ని రెచ్చగొట్టినట్లయింది. మనేసర్ విడియో కూడా మరి కొంత రెచ్చగొట్టింది. అన్నీ కలిపి భారీ ఘర్షణలు వ్యాపించడానికి కారణమయ్యాయి. ఇక్కడ అనుమానించవలసిన విషయం మరొకటి కూడా ఉంది. సాధారణంగా ఎలాంటి ఉద్రిక్తతనైనా ముందే పసిగట్టగలిగిన నిఘా యంత్రాంగం కాని, పోలీసులు కాని నుహ్‌లో జరగబోయే ఘటనలను ఎందుకు తెలుసుకోలేకపోయారు? లేక కావాలనే వదిలేశారా? ఒక ప్రార్థనా మందిరంతో పాటు, పెద్ద సంఖ్యలో దుకాణాలు దగ్ధమయ్యాక ఏమీఎరుగనట్లు పోలీసులు రంగప్రవేశం చేశారు. భివానీలో ఇద్దరు యువకుల మృతికి కారణమైన మనేసర్ ఆయాత్రలో పాల్గొంటాడని ముందు ప్రచారమైంది. అయినా పోలీసులు ప్రత్యేక భద్రత ఏదీ కల్పించకలేకపోయారు. అంటే పోలీసు వర్గాల కనుసన్నల్లోనే ఈ యాత్ర జరిగి ఉండవచ్చని కూడా అనుకోవచ్చు. సాఫ్ట్‌వేర్, ఎన్నో బహుళజాతి సంస్థలు కొలువై ఉన్న హర్యానాలో ఇలాంటి అల్లర్లు చెలరేగితే నష్టం భారీగానే ఉంటుంది గనుక, కొన్ని విషయాలు పైకిరాకుండా పోలీసులు ప్రయత్నించారుగాని, ఒక ఇమామ్ కూడా హత్యకు గురయ్యారనే సమాచారం తెలియగానే సరిహద్దులు సైతం కంపించాయి. ఆ ప్రాంతాలలో 144 సెక్షన్ విధించినా ఫలితం లేకపోయింది. దుకాణాల దహనం, లూటీలు పోలీసుల కళ్లముందే జరిగిపోయాయి. నుహ్ సమీపంలోని ఒక ఆలయంలో అనేకమంది యాత్రికులను నిర్బంధించారని హర్యానా హోంమంత్రి అనిల్‌విజ్ చేసిన ఓ ప్రకటన కూడా ఒక వర్గం వారిలో ఉద్రిక్తతలను పెంచింది. ఈ ఉద్రిక్తతలు రకరకాలుగా ఉన్నా, ఒక వర్గం మరో వర్గాన్ని అణచివేయడమే లక్ష్యంగా సాగాయి. ఫరీదాబాద్ రేవారి ప్రాంతాలుకూడా గత రెండు రోజులుగా అట్టుడికిపోతున్నాయి. చివరికి నుహ్‌లో కర్ఫ్యూ కూడా పెట్టవలసి వచ్చింది. ఉద్రిక్తతలు పెరుగుతాయనే సమాచారం ముందుగానే పోలీసు యంత్రాంగానికి తప్పక తెలుస్తుంది. అటువంటప్పుడు ఆ యాత్రలను కొంతకాలం వాయిదావేసి ఉంటే పరిస్థితి ఇంతలా క్షీణించి ఉండేదికాదు. అంతా పోలీసుల చేతుల్లోనే ఉంది. సమస్య మూలాన్ని పక్కనపెడితే, ఏ సమాజమైనా కృశించిపోతుంది. అధికార యంత్రాంగం దానికి తగినట్లుగా వ్యవహరించడం చాలాఅవసరం. ●



దగ్ధకాండ

# ఐసిస్‌చీఫ్‌గా ఐదో అధినేత!

సిరియా

గన్ని మోహన్

ఉగ్రవాద సంస్థల్లో అత్యంతప్రమాదకరమైన సంస్థగాను, అత్యంత క్రూరత్వం నిండిన సంస్థగా ఐసిస్‌కు ప్రపంచదేశాల్లో పేరుంది. ఐక్యరాజ్య సమితి నిషేధిత జాబితాలో ఐసిస్ ఉగ్రవాదసంస్థపేరు ముందుంటుంది. ఇస్లామ్ రాజ్యస్థాపన కోసమే జీహాది పేరిట నిర్వహిస్తున్న మారణహోమంలో ప్రజలు శలభాల్లా నలిగిపోయారు. సిరియాను కేంద్రంగా చేసుకుని కొనసాగిన ఈ సంస్థకు దేశవిదేశాల్లోసైతం సానుభూతిపరులు, మద్దతుదారులు నిండి ఉండటంతో సంస్థ కార్యకలాపాలు యథేచ్ఛగాసాగాయి. సంస్థకు మొట్టమొదటి వ్యవస్థాపకుడుగా అబూబాకర్ బాగ్దాది వచ్చినప్పటినుంచి ఇస్లామ్ వ్యతిరేక సంస్థలు, దేశాలనే లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపారు. ప్రత్యేకించి శ్వేతజాతి ప్రభుత్వాలు పాలకులపైనే దృష్టిపెట్టి పాశ్చాత్య దేశాలవల్లనే తమ సామ్రాజ్యస్థాపనకు గండిపడుతున్నదని చెపుతూ బాగ్దాది ఆనాడు యుద్ధంచేసాడు. చివరకు అమెరికా సేనల చేతిలోనే హతుడయ్యాడు. విచిత్రం ఏమిటంటే 2014నుంచి ఉనికిలోనికి వచ్చిన ఇస్లామిక్‌స్టేట్‌ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐసిస్) స్వల్ప వ్యవధిలోనే అధిపతులను కోల్పోయింది. ఉగ్రవాద కార్యకలాపాలను ఏరూపంలో ఉన్నా నిర్మూలించాల్సిందేనన్న సంకీర్ణ సేనల శపథంతో ఐసిస్ నిర్మూలన లక్ష్యంగా కొనసాగింది. ఈ సంస్థకు నియమితుడయిన నాలుగో అధిపతి అబూ అల్‌హుసేన్ ఆల్‌హుస్సేని అల్‌ఖురాషి వాయవ్య సిరియాలో హతుడయినట్లు ఇటలీ అధ్యక్షుడు తయ్యిబ్ ఎర్డొగాన్ ప్రకటించారు. ఈ జీహాది నేత మరో జీహాదిగ్రూపు హయత్ తహ్రీర్ అల్ షామ్‌తో జరుగుతున్న యుద్ధంలో ఇడ్లిబ్‌ప్రావిన్స్‌లోనే హతుడయినట్లు తేలింది. ఇందుకు తగినట్లే ఐఎస్ ప్రతినిధికూడా ముందుగా రికార్డుచేసిన సందేశాన్ని టెలిగ్రామ్ మెసేజింగ్ యాప్‌లలో విడుదలచేసారు. అయితే ఎప్పుడు చనిపోయాడన్న అంశాన్ని మాత్రం స్పష్టం చేయలేకపోయారు. దానితో వెంటనే ఆ గ్రూప్‌నకు ఒక అధినేత అత్యవసరం అయింది. అందువల్లనే అప్పటికప్పుడు అబూ హాఫ్స్ అల్‌హాషిమి అల్‌ఖురాషిని ఐసిస్ అధినేతగా ప్రకటించారు. తుర్కియేకు చెందిన ఎంఐటి ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కొనసాగించిన ఆపరేషన్‌లోనే వాయవ్య సిరియాలో అంతమొందినట్లు వెల్లడించారు. అల్ ఖురాషిని తమ సేనలే సిరియాలో మట్టుబెట్టాయని చెప్పిన ఎర్డొగాన్ ఈసందర్భంగా ఐఎస్‌కు ఉన్న అరబిక్‌పేరు దాయెష్ పదం వినియోగించడంతో ఐసిస్ అధినేత హతుడయ్యాడని బాహ్యప్రపంచం విశ్వసించింది. నిర్ధారణకోసం ఒక కంచెవేసి ఉన్న భవనం దృశ్యాలు టర్కీ మీడియా విడుదలచేసింది. వ్యవసాయ క్షేత్రం మధ్యలో ఉన్న భవనంలోనే ఐసిస్ అధినేత తలదాచుకుంటూ ఆపరేషన్ కొనసాగించారని ప్రకటించింది. విచిత్రం ఏమిటంటే ఐసిస్ అధినేతలందరూ కూడా ఇంచుమించుగా ఇడ్లిబ్‌ప్రావిన్స్‌లోనే హతమయ్యారు. ఈప్రాంతం టర్కీ మద్దతున్న రెబెల్స్ పర్యవేక్షణలో ఉంటుంది. గ్రూప్‌ఛీఫ్ నుంచి ఇప్పటివరకూ కూడా ఇక్కడే ఈప్రాంతంలోనే హతులయ్యారు. ఐసిస్ తన ప్రత్యర్థి హెచ్‌డిఎస్‌నే ఈ ఆపరేషన్ నిర్వహించిందని ప్రకటించింది. అయితే ఆ సంస్థపరంగా ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు. అమెరికా, ఇతర పాశ్చాత్య ప్రభుత్వాలు హెచ్‌టిఎస్‌ను కూడా బ్లాక్‌లిస్ట్‌లోనే ఉంచాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ప్రస్తుత ఐసిస్ అధినేతను మట్టుబెట్టేందుకు టర్కీ ఎంఐటి ఏజెన్సీ నాలుగు గంటలపాటు ఆపరేషన్ నిర్వహించిందని వెల్లడించింది. టర్కీ దళాలు తనను మట్టుబెడతాయని గ్రహించినవెంటనే ఐసిస్ అధినేత తాను ధరించిన స్యూసైడ్‌కోట్‌ను కూడా తొలగించేసాడని ఈఆపరేషన్‌లో టర్కీ దళాలకు ఎలాంటి నష్టం జరగలేదని కూడా ఎర్డొగాన్ ప్రభుత్వం ప్రకటించింది. 2014నుంచి ఉనికిలోకి వచ్చిన ఇరాక్ అండ్ సిరియాల్లో ఐసిస్ అనేక లోయప్రాంతాలను స్వాధీనంచేసుకుంది. తనకు తానుగా ఒక మతసామ్రాజ్యాన్ని ప్రకటించుకుంది. అప్పటినుంచి వరుసగా ఐసిస్ కార్యకలాపాలు నిర్విఘ్నంగా కొనసాగించింది. 2017లో ఇరాక్‌లో ఈ సంస్థకు గడ్డుకాలం ఏర్పడింది. ఈ రెండేళ్ల తర్వాత సిరియాలోకూడా సంస్థ మనుగడ కష్టంగా మారింది. అయితే ఇప్పటికీ స్లీపర్‌సెల్స్ ఈరెండు దేశాల్లోను దాడులు నిర్వహిస్తున్నాయి. గత ఏడాది నవంబరులోనే ఐఎస్ తమ నేత అబుహసన్ అల్‌హాషిమి అల్‌ఖురేషిని పాశ్చాత్య మద్దతున్న దళాలు హతమార్చాయని ప్రకటించింది. ఒకప్పుడు అబూబాకర్ బాగ్దాదిని అంతంచేయడంలో అతడు తలదాచుకున్న స్థావరంలోనికి అమెరికా జాగిలాలను ముందు పంపించి ఆపై దాడులు నిర్వహించి మట్టుబెట్టిన సంగతి తెలిసిందే. ఇపుడు అల్‌ఖురాషికి ముందున్న అధినేత అబు ఇబ్రహీమ్ ఆల్‌ఖురాషిని కూడా ఇడ్లిబ్‌ప్రాంతంలోనే అమెరికా దళాల దాడుల్లో హతుడయ్యాడు. అలాగే ఈ సంస్థ వ్యవస్థాపక చీఫ్ అబూబాకర్ ఆల్ బాగ్దాదిని కూడా 2019లో టర్కీ మద్దతున్న ఇడ్లిబ్‌ప్రాంతంలోనే అంతమొందించారు. ఇపుడు కొత్తగా వచ్చిన ఐదో అధినేత అబూ హాఫ్స్ అల్‌హాష్మి, అల్‌ఖురాషి సంస్థ విస్తరణలో పాలుపంచుకుంటారని కూడా ఐసిస్ ప్రకటించుకుంది. ఈక్రమంలో ఐసిస్‌ను మట్టుబెట్టాలన్న పాశ్చాత్యదేశాల వ్యూహం ఎంతమేర సత్ఫలితాలిస్తుందనేది చెప్పడం కష్టమే. ఇప్పటికీ స్లీపర్ సెల్స్ ఎక్కడో ఒకచోట దాడులు నిర్వహిస్తూనే ఉన్నాయి. అత్యంత ఉగ్రవాద సంస్థలుగా ప్రపంచంలో ఇపుడు అల్‌ఖైదా, ఐసిస్‌లనే ప్రపంచదేశాలు పేర్కొంటున్నాయి. వీటిలో అల్‌ఖైదా నుంచి కూడా అధిపతులను అమెరికా సేనలు ఇదే విధంగా మట్టుబెట్టాయి. ఇపుడు ఐసిస్‌ను కూడా కట్టడిచేసేందుకుపోరుగుననే ఉన్న దేశాల మద్దతును తీసుకుంటున్న అగ్రరాజ్యాలు కొత్తఅధినేతపైనా ఫోకస్ పెంచుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●




ఐసిస్

# కొత్త ఓటు బ్యాంకుతో గెలిచే వ్యూహం!



డాక్టర్ తిరుణహరి శేషు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మూడోసారి జరగబోతున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలవడానికి అధికార భారత రాష్ట్ర సమితి ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ బిజెపిలు గెలుపు వ్యూహాలను సిద్ధం చేసుకున్నట్లుగా కనిపిస్తుంది. గతరెండు శాసనసభ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించాలనే వ్యూహాలను సిద్ధం చేసుకుంటుంటే గత రెండు పర్యాయాలు ఎదురైన పరాభవానికి బదులు తీర్చుకునే విధంగా మూడోసారి అయినా గెలవాలనే పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ ముందుకెళుతుంది. పెరిగిన బలంతో ఎలాగైనా గెలిచి తన సత్తా చాటి దక్షిణాదిలో కూడా బలమైన పార్టీగా ఎదగాలని బిజెపి తన వ్యూహాలకు పదును పెడుతున్నట్లుగా కనిపిస్తుంది. గత రెండు శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ముఖాముఖిపోరు జరిగింది. కానీ రాబోయే శాసనసభ ఎన్నికలలో తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై మొదటిసారిగా టిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్యత్రిముఖ పోటీ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత శాసనసభ ఎన్నికలలో 6.9 శాతం ఓట్లు సాధించి ఒకే ఒక శాసనసభ స్థానంలో గెలిచిన బిజెపి లోక్‌సభ ఎన్నికల నాటికి బలపడి నాలుగు లోక్‌సభ స్థానాలు గెలవడంతో బలం పెంచుకున్న బిజెపి ఈసారి జరిగే శాసనసభ ఎన్నికలలో బలమైన పోటీదారుగా రాజకీయ క్షేత్రంలో నిలబడటంతో మూడు పార్టీల మధ్య త్రిముఖ పోటీ అనివార్యంగా కనిపిస్తుంది. మూడోసారి అధికారం నిలబెట్టుకుని దేశవ్యాప్తంగా జాతీయ పార్టీగా విస్తరించి లోక్‌సభ ఎన్నికల నాటికి జాతీయ రాజకీయాలలో కీలకం కావాలని బిఆర్ఎస్ తెలంగాణలో గెలవటం ద్వారా బలం పెంచుకొని రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలతోపాటు లోక్‌సభ ఎన్నికలలో కూడా సానుకూలమైన ఫలితాలు సాధించాలని కాంగ్రెస్‌పార్టీ కర్ణాటక ఎన్నికలలో ఓటమి తర్వాత వస్తున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో తన అదృష్టాన్ని పరీక్షించుకుని దక్షిణాదిలో తమబలం పెంచుకోవడం ద్వారా మరొకసారి కేంద్రంలో అధికారంలోకి రావాలని బిజెపి ప్రయత్నిస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపు మూడు పార్టీలకు కీలకంగా మారింది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలిచిన పార్టీకి జాతీయ రాజకీయాలలో పట్టు చిక్కటమే కాదు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం కూడా ఉంది. కాబట్టి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపుమూడు పార్టీలకు కీలకంగా మారింది. కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రరాజకీయాలలో చాలా స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు ఒక విధంగా కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోశాయనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సద్దుమనగటం బలమైన వ్యక్తిగత చరిష్మా కలిగిన నేతలు కాంగ్రెస్‌పార్టీలో చేరటం కాంగ్రెస్ పార్టీ పట్ల వివిధ వర్గాల ప్రజలలో సానుకూలమైన దృక్పథం ఏర్పడటంతో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్‌ని ఎదుర్కొనే బలమైన పార్టీగా కనపడుతుంది. కర్ణాటక ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌పార్టీ బలాన్ని తక్కువగా అంచనా వేసిన కెసిఆర్ గెలుపుపై ధీమాగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఒక్కసారిగా రాష్ట్రంలో బలపడుతున్న కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవడానికి వరుసగా రెండుసార్లు అధికారంలో ఉండటం వలన సహజంగా ఏర్పడే ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత నుండి బయటపడి హ్యాట్రిక్ విజయం సాధించడానికి టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ వేస్తున్న కొత్త ఎత్తుగడ కొత్త ఓటు బ్యాంకుని తయారు చేసుకోవడం. తమ పార్టీకి ఉన్న నాయకులు కార్యకర్తల బలంతోపాటు పాత ఓటు బ్యాంకుని సానుభూతి పరులను కాపాడుకోవడంతోపాటు కొత్త పథకాల ద్వారా కొత్త ఓటు బ్యాంకుని తయారు చేసుకుని ఎన్నికలలో గెలవాలనేది కెసిఆర్ కొత్త ఎత్తుగడగా కనిపిస్తుంది. గత కొన్నిరోజులుగా కెసిఆర్ ప్రకటిస్తున్న కొత్త పథకాలు కొత్త ఓటు బ్యాంకుని తయారుచేసుకోవడంలో భాగమే అని విశ్లేషకులు భావిస్తున్నారు.



**వరుసగా రెండుసార్లు అధికారంలో ఉండటం వలన ఏర్పడే సహజ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు అటుకాంగ్రెస్, ఇటు బిజెపి పార్టీల మధ్య చీలిపోవడం ద్వారా వచ్చే అనుకూల తతో గతంలో పార్టీకి ఉన్న ఓటు బ్యాంకుని సుస్థిరం చేసుకుని కొత్త ఓటు బ్యాంకుని సృష్టించి ఎన్నికలలో గట్టెక్కాలనేది కెసిఆర్ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. కొత్త పథకాల ద్వారా ఏర్పాటయ్యే కొత్త ఓటు బ్యాంకుతో ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటుని అధిగమించి గెలుపు తీరాలకు చేరాలని కెసిఆర్ వేస్తున్న ఎన్నికల ఎత్తుగడగా చూడాలి. బిఆర్ఎస్ పార్టీ సంస్థగతంగా బలంగా ఉండటం అధికారంలో ఉండటం కలిసి వచ్చే అంశంతోపాటు మహాభారత యుద్ధంలో పాండవులు బలహీనంగా ఉన్నా శ్రీ కృష్ణుడి ఎత్తుగడలతో విజయం సాధించిన విధంగానే రాజకీయ ఎత్తుగడలతో కెసిఆర్ ఎలాగైనా విజయం సాధించి పెడతారని బిఆర్ఎస్ పార్టీ నేతలు బలంగా విశ్వసిస్తున్నారు.**

పోడు పట్టాల పంపిణీ, గృహలక్ష్మీ బిసి వృత్తిదారులకు మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం, విఆర్ఏలను ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా అవకాశం కల్పించడం, బిడి టేకెదారులకు పెన్షన్ అవకాశంకల్పించడం, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం లాంటి కార్యక్రమాల ద్వారా 20 నుండి 25 లక్షల కొత్త ఓటు బ్యాంకుని తయారుచేసుకోవడం, రైతు రుణమాఫీ వికలాంగులకి పెన్షన్‌పెంపు, సామాజిక పెన్షన్ల పెంపు దళిత బంధు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి రెండో విడత, గొర్రెల పంపిణీ లాంటి పథకాల లబ్ధిదారుల ద్వారా తన ఓటు బ్యాంకుని సుస్థిరం చేసుకోవడం, ఉద్యోగులకు రెండవ పిఆర్‌సికి కమిటీ మధ్యంతర భృతి బదలీలు చేపట్టడం, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపు ద్వారా ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తగ్గించుకొని మరికొన్ని కొత్త పథకాల ద్వారా హామీల ద్వారా మూడోసారి గెలుపు గుర్రం ఎక్కాలనేది కెసిఆర్ వ్యూహంగా కనిపిస్తుంది. రైతు రుణమాఫీ, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించడం, పోడు భూములకు పట్టాలివ్వడం ద్వారా ప్రతిపక్షాలకు నోట మాట రావడం లేదని హారీష్‌రావు వ్యాఖ్యానించారు. మరో మంత్రి ఎన్నికల కోసమే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తున్నామన్నారు. దీనిబట్టి కొత్త ఓటు బ్యాంకు ద్వారా మరొకసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నారనేది తేటతెల్లమవుతుంది. వరుసగా రెండుసార్లు అధికారంలో ఉండటం వలన ఏర్పడే సహజ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు అటుకాంగ్రెస్, ఇటు బిజెపి పార్టీల మధ్య చీలిపోవడం ద్వారా వచ్చే అనుకూలతతో గతంలో పార్టీకి ఉన్న ఓటు బ్యాంకుని సుస్థిరం చేసుకుని కొత్త ఓటు బ్యాంకుని సృష్టించి ఎన్నికలలో గట్టెక్కాలనేది కెసిఆర్ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. కొత్త పథకాల ద్వారా ఏర్పాటయ్యే కొత్త ఓటు బ్యాంకుతో ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటుని అధిగమించి గెలుపు తీరాలకు చేరాలని కెసిఆర్ వేస్తున్న ఎన్నికల ఎత్తుగడగా చూడాలి. బిఆర్ఎస్ పార్టీ సంస్థగతంగా బలంగా ఉండటం అధికారంలో ఉండటం కలిసి వచ్చే అంశంతోపాటు మహాభారత యుద్ధంలో పాండవులు బలహీనంగా ఉన్నా శ్రీ కృష్ణుడి ఎత్తుగడలతో విజయం సాధించిన విధంగానే రాజకీయ ఎత్తుగడలతో కెసిఆర్ ఎలాగైనా విజయం సాధించి పెడతారని బిఆర్ఎస్ పార్టీ నేతలు బలంగా విశ్వసిస్తున్నారు. ఏదిఏమైనా ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను తట్టుకొని పెరిగిన ప్రతిపక్షాల బలాన్ని ఎదుర్కొని గత రెండు ఎన్నికలలో విజయం సాధించినంత సులువుగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించలేదనే అభిప్రాయం క్షేత్రస్థాయిలో వ్యక్తమవుతుంది. త్రిముఖ పోటీలో భాగంగా రాబోయే శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మెజార్టీకి కావలసిన 60 శాసనసభ స్థానాలు గెలవలేని పక్షంలో ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని కూడగట్టడానికి కెసిఆర్ ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందిస్తున్నారనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. మొదటి శాసనసభ ఎన్నికలలో తెలంగాణ అంశం రెండవ శాసనసభ ఎన్నికలలో ఆంధ్రపార్టీలు తెలంగాణలో దొడ్డిదారిన అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నాయనే అంశం ఓటర్లను ప్రభావితం చేసింది. మూడోసారి జరగబోయే ఎన్నికలలో ఆ విధమైన భావోద్వేగమైన ప్రభావిత అంశాలు లేకపోవడం వల్ల అన్ని రాజకీయపార్టీలు గెలుపుపై అపనమ్మకంతో కనిపించడం కొసమెరుపు. ●

# నుహ్ అల్లర్లలో 202 మంది అరెస్టు, 102 ఎఫ్ఐఆర్‌ల నమోదు: హోంమంత్రి అనిల్‌విజ్



**ఛండీగఢ్, ఆగస్టు 5:** హర్యానాలోని నుహ్‌లో జరిగిన అల్లర్లకు సంబంధించి ఇప్పటివరకూ 202 మందిని అరెస్టు చేసామని, మరో 80 మందిని ముందస్తు జాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నట్లు హోంమంత్రి అనిల్‌విజ్ తెలిపారు. ఇళ్లపైనుంచి బుల్లెట్ కాల్పులు కూడా జర్పారని, భవనాల పైకప్పులనుంచి రాళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి వివరించారు. మొత్తంగా నుహ్ అల్లర్లకు సంబంధించి 102 ఎఫ్ఐఆర్‌లు వెల్లడించారు. ఈ సంఘటనలో బాధ్యులైన ఏ ఒక్కరినీ ఉపేక్షించబోమని అంబాలాలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. ఇదొక పెద్ద కుట్ర అని ప్రతి ఒక్కరికీ తెలిసిందే ఉన్నారని, వాటిని ఎవరు ఉసిగొల్పారనే ఎవరో ఒకరు ఇచ్చి ఉండాలని ఆయన హోంమంత్రి పేర్కొన్నారు. కొన్ని చోట్ల తుపాకీ బుల్లెట్లు కాల్చారని, ఈ ఆయుధాలు ఎక్కడివని, మరింత లోతుగా విచారణ చేస్తామని ఆయన అన్నారు. నుహ్ ఎస్పీ మాట్లాడుతూ ఈ సఘటనల్లో ఆధారాలతోనూ అన్వేషిస్తున్నామని, మాస్టర్‌మైండ్‌ను పట్టుకుంటామని అన్నారు. ఎక్కువ అవసరం అయినా ఎప్పుడు అవసరం అయినా బుల్‌డోజర్లు వినియోగిస్తామని అన్నారు. వీటికి చికిత్సల్లో బుల్‌డోజర్లు కూడా ఒక భాగమేనని అన్నారు.

గడచిన రెండురోజులుగా ఈఅల్లర్ల నిందితుల ఇళ్లను కూల్చివేసేందుకు హర్యానా ప్రభుత్వం బుల్‌డోజర్లను వినియోగిస్తున్న సంగతి తెలిసిందే. పోలీస్ స్టేషన్‌పై దాడిచేసినవారిని ఉపేక్షించేది లేదని అనిల్‌విజ్ పేర్కొన్నారు. ఇపుడు నుహ్ ప్రాంతం కొత్త జంతారాగా మారుతోందని, జార్ఖండ్ జిల్లాగా ఉన్న జంతారా భారత్‌లో సైబర్ నేరాలకు హబ్‌గా నిలిచిందని మంత్రి వ్యాఖ్యానించారు. ఏప్రిల్‌లో నిర్వహించిన ఇంటింటా సర్వేలో 5వేల మందిని ప్రశ్నించారు. ల్యాప్‌టాప్‌లు, కొన్ని వేల సిమ్‌కార్డులు, ఎటిఎం కార్డులను గుర్తించామని అన్నారు. అందుకే ఇపుడు సైబర్‌క్రైమ్ స్టేషన్‌పై దాడిచేసారని, ఫైళ్లను తారుమారు చేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయని, అయినా మొత్తం అణిచివేసినట్లు మంత్రి వివరించారు. అందువల్లనే ఇపుడు కంప్యూటర్ సిస్టమ్స్, పోలీస్‌స్టేషన్‌ను దగ్ధం ఏసారన్నారు. ఆరుగురు వ్యక్తులు, ఇద్దరు హోంగార్డులు, ఒక మతపెద్ద చనిపోవారు ఈ ఘర్షణల్లో చనిపోయారన్నారు. ముస్లిం ప్రాబల్యంఅధికంగా ఉన్న ఈప్రాంతంలో విశ్వహిందూపరిషత్ ర్యాలీ వెళుతుండటంతో అల్లర్లు చెలరేగాయి. రాజస్థాన్ సీఎం అశోక్‌గెహ్లాట్ చేసిన వ్యాఖ్యలపైనా అనిల్‌విజ్ ప్రతిస్పందించారు. మనుషు నేరస్థులు అరెస్టుచేసేందుకు హర్యానా సర్కారు సహకరించడంలేదన్న విమర్శలపై విజ్ తీవ్రంగా స్పందించారు. దేశంలోని కాంగ్రెస్‌నేతలందరూ ఇదే విధమైన వ్యాఖ్యలు చేయడం పరిపాటి అని బాధ్యతారాహిత్యంగా ఉంటారని అన్నారు. మనుసేర్‌ను అరెస్టుకు ఎప్పుడు అడ్డంకులేదని, వారు వచ్చిఅరెస్టుచేయ వచ్చని, ఎప్పుడూ తాము నిలువరించలేదన్నారు. హర్యానాపోలీసులు కూడా ఇతర ప్రాంతాలకువెళ్లి అరెస్టులు చేయడంలేదా అని ఎదురు ప్రశ్నలు వేసారు.

# ఇమ్రాన్ ఖాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష



**ఇస్లామాబాద్, ఆగస్టు 5:** పాకిస్తాన్ మాజీ ప్రధాని, పాక్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ చైర్మన్ ఇమ్రాన్ ఖాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తోషాఖానా అవినీతి కేసులో ఆయనను దోషిగా తేలుస్తూ ఇస్లామాబాద్‌లోని జిల్లా, సెషన్స్ కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఆయనకు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. అంతేకాకుండా ఐదేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై అనర్హత వేటు వేసింది. శిక్షతో పాటు లక్ష పాకిస్తాన్ రూపాయల జరిమానా కూడా విధించింది. ఈ జరిమానా కట్టకపోతే ఇమ్రాన్ మరోఆరు నెలల పాటు జైల్లో ఉండాల్సివస్తుందని హెచ్చరించింది. మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించిన కోర్టు అరెస్టు వారెంట్ కూడా జారీచేసింది. దీంతో క్షణాల వ్యవధిలోనే ఇమ్రాన్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. లాహోర్‌లోని ఆన నివాసం నుంచి ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇమ్రాన్‌ఖాన్‌పై అనర్హత వేటువేయడంతో ఈ యేడాది జరగబోయే ఎన్నికల్లో ఆయన పోటీ చేసేందుకు వీల్లేకుండా పోయింది. ఈ నెల 9న జాతీయ అసెంబ్లీని రద్దు చేయనున్నట్లు దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. ఆ తర్వాత 90 రోజుల్లో ఎన్నికలు జరగాల్సి ఉంటుంది. ఈ సమయంలో ఇమ్రాన్‌పై అనర్హత వేటుపడడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు వచ్చే ఎన్నికల్లో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ పోటీ చేస్తారని సిఎం షెహబాజ్ ఇప్పటికే ప్రకటించారు. గతేడాది ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం కారణంగా ఇమ్రాన్ ఖాన్ పదవీచ్యుతుడైన విషయం తెలిసిందే. ఆ తర్వాత నుంచి ఆయన్ను కేసులు చుట్టుముట్టాయి. ఇమ్రాన్ ఖాన్ ప్రధాన మంత్రి పదవిలో ఉండగా, విదేశీ పర్యటనల్లో ఆయనకు వచ్చిన బహుమతులను విక్రయించారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై కేసు నమోదైంది. ఇమ్రాన్ తన హయాంలో దాదాపు 58 ఖరీదైన బహుమతులు అందుకున్నారు. వాస్తవానికి వీటిని తోషాఖానాలో జమచేయాలి. అయితే వాటిని సొంతం చేసుకోవాలనుకుంటే నిబంధనల ప్రకారం సగం ధర చెల్లించి తీసుకోవాలి. కానీ ఇందులో రూ.38 లక్షల రొలెక్స్ గడియారాన్ని కేవలం రూ.7,54,000 చెల్లించి సొంతం చేసుకున్నారు. రూ.15 లక్షల విలువ చేసే మరో రొలెక్స్ గడియారానికి రూ.2,94,000 మాత్రమే చెల్లించారు. ఇలా మూడోవంతు కంటే తక్కువగా కట్టి, పలుకానుకలను ఇంటికి చేర్చుకొన్న ఇమ్రాన్, రూ.8లక్షల కానుకలను రూపాయి కూడా ఖజానాకు జమ చేయకుండానే తీసుకొన్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఆ తర్వాత వాటిని దుబాయిలో అమ్ముకొన్నారని మాజీ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆరోపించారు.

# 'ఆర్టికల్ 370' రద్దుకు నాలుగేళ్లు

## అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత!

**శ్రీనగర్, ఆగస్టు 5:** జమ్మూ-కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తోన్న ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన విషయం విదితమే. అనంతరం



జమ్మూ-కశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించింది. 2019 ఆగస్టు 5న ఈ అధికరణను రద్దుచేయగా, ఇప్పటికి నాలుగేళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో జమ్మూ-కశ్మీర్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలోనే తనతో పాటు పలువురు నేతలను గృహనిర్బంధం చేశారని మాజీముఖ్యమంత్రి, పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని కేంద్రం చేస్తోన్న తప్పుడు వాదనలు మరోసారి నిరూపితమయ్యాయని విమర్శించారు. ఆర్టికల్ 370పై విచారణ చేపడుతోన్న వేళ, సుప్రీంకోర్టు ఈ పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటుం దని ఆశిస్తున్నట్లు చెప్పారు. తమ ప్రధాన కార్యా లయానికీ తాళం వేశారని, ఎవరినీ అనుమ తించడం లేదని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ తెలి పింది. ఆర్టికల్ 370 రద్దుకు 4 యేళ్లు పూర్తయిన వేళ, స్థానికంగా భారీ బందోబస్తు చేపట్టారు. ఈ క్రమంలోనే శనివారానికి జమ్మూ బేస్ క్యాంప్ నుంచి అమర్‌నాథ్ యాత్రను నిలిపివేశారు. ఇక్కడి నుంచి ఎవరినీ యాత్రకు అనుమతిం చలేదు. దీంతో వందలాది యాత్రికులు క్యాంపులకే పరిమితమయ్యారు. మరోవైపు ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానంలో ఇటీవలే వాదనలు మొదలయ్యాయి. సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. ఒడిశా పర్యటనలో ఉన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌తో కలిసి పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా ప్రసంగిస్తూ, ఒడిశా మాదిరే గుజరాత్ ప్రజలు కూడా జగన్నాథుడిని పూజిస్తారు. నాలుగేల్ల క్రితం ఇదే రోజు ఆర్టికల్ 370'ను రద్దు చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు.

# బిజెపి గుజరాత్ ప్రధాన కార్యదర్శి వాఘేలా రాజీనామా



**అహ్మదాబాద్, ఆగస్టు 5:** ఎన్నికలకు ముందు గుజరాత్ బిజెపిలో రాజీనామాలు ప్రకంపనలు సృష్టించాయి. గుజరాత్ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి పదవికి బిజెపినేత ప్రదీప్‌సింగ్ వాఘేలా రాజీనామాచేసారు. శనివారం పార్టీ ఈ విషయాన్ని వెల్లడించింది. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలోప్రదీప్‌సింగ్ పదవిని వదులుకోవడం గమనార్హం. రాజీనామా అనంతరం ఆయన కొన్ని రోజుల్లో అంతా సర్దుకుంటుందన్నారు. దక్షిణగుజరాత్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సిఆర్‌పాటిల్‌పై తిరుగు బాటుచేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్న తరుణంలో ఈపరిణామం చోటుచేసుకుంది. కొన్ని రోజులక్రితమే ఆయన తన రాజీనామాను అందించారు. అయితే రాజీనామాచేయడానికి గల కారణాలను ఆయన వెల్లడించలేదు. 2016 ఆగస్టు 10న ప్రదీప్‌సింగ్ రాష్ట్రప్రధాన కార్య దర్శిగా నియమితులయ్యారు. గతంలోనూ భారతీయ జనతా యువమోర్చాకు కూడా అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వర్తించారు. 2024 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి ఈ ఏడాది కేంద్ర నిర్వహణలో అనేకమార్పులు చేసింది.

# గుజరాత్ అల్లర్లకేసులో మాజీ డిజిపికి రెగ్యులర్ బెయిల్



**అహ్మదాబాద్, ఆగస్టు 5:** గుజరాత్ హైకోర్టు మాజీ డిజిపి ఆర్‌బి శ్రీకుమార్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూరుచేసింది. 2002 దాడులకు సంబంధించి అవాస్తవ సాక్ష్యాలతో ప్రజలను ఇరికించేందుకు యత్నించారన్న అభియోగాలు ఆయనపై నమోదయ్యాయి. మాజీ డిజిపికి బెయిల్‌ను సామాజిక హక్కులకార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరుచేసిన రెండు వారాలకు గుజరాత్ హైకోర్టు శ్రీకుమార్‌కు బెయిల్ ఇవ్వడం ఇపుడు గమనార్హం. ఇదే అల్లర్లకేసులో తీస్తా సెతల్వాద్ సుదీర్ఘకాలంగా న్యాయపోరాటంచేసిన సంగతి తెలిసిందే. జస్టిస్ ఐలేష్ వోరా పిటిషన్‌ను విచారణచేస్తూ మాజీ డిజిపి శ్రీకుమార్ ప్రస్తుతం తాత్కాలిక బెయిల్‌పై ఉన్నారని, 25 వేల పూచీకత్తుపై రెగ్యులర్ బెయిల్ మంజూరుచేస్తూ ఆయన పాస్‌పోర్టును అప్పగించాలని ఆదేశించారు. అహ్మదాబాద్ సిటీక్రైమ్‌బ్రాంచ్ నమోదుచేసిన కేసులో సెతల్వాద్‌తోపాటు మరో ముగ్గురు నిందితులుగా ఉన్నారు. ఇదేకేసులో శ్రీకుమార్ బెయిల్ దరఖాస్తును పరిశీలించిన కోర్టు మొత్తం కేసు డాక్యుమెంట్ల ఆధారంగా మాత్రమే నమోదయిందని, దర్యాప్తు ఏజెన్సీ కేస్‌స్టడీమొత్తం డాక్యుమెంట్లేనని తేల్చింది. దరఖాస్తుదారుకి 75 ఏళ్ల వయసు ఉన్నందున వయోరీత్యా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, తనకు లభించిన స్వేచ్ఛను కూడా దుర్వినియోగంచేసినట్లు ఆధారాలు లేవన్నారు. అయితే రాష్ట్రప్రభుత్వం మాత్రం ఆయన బెయిల్‌ను తిరస్కరించింది. ఈనేరం ఎంతో హేయకరమైనదని వాదించింది. శ్రీకుమార్‌తోపాటు సెతల్వాద్, మాజీ ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్‌లు ఈకేసులో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. మాజీ కాంగ్రెస్ ఎంపి ఎహసాన్ జాఫ్రి భార్య జకియా జాఫ్రి గత ఏడాది జూన్‌లో నమోదు చేసిన కేసును అభ్యర్థనను కొట్టివేసింది. 2002 అల్లర్లలో తన భర్త ఎంపి ఎహసాన్ జాఫ్రిని చంపివేసారని ఆమె ఆరోపించిన సంగతి తెలిసిందే.

# అల్లరిమూకలను టైట్లర్ రెచ్చగొట్టారు!

## ఛార్జిషీట్‌లో సిబిఐ ఆరోపణలు




**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** దేశరాజధాని న్యూఢిల్లీలో 1984లో జరిగిన సిక్కు అల్లర్లకేసులో కాంగ్రెస్ నేత జగదీశ్‌టైట్లర్‌పై సిబిఐ తీవ్ర ఆరోపణలు చేసింది. పల్ బంగశ్ గురుద్వారా సిక్కులను హత్యచేసేలా అల్లరిమూకలను ఆయన రెచ్చగొట్టారని సిబిఐ తమ ఛార్జిషీటులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు టైట్లర్‌పై హత్య అభియోగాలు నమోదు చేసామని ప్రకటించింది. సిక్కు వ్యతిరేక అల్లర్లకేసులో కాంగ్రెస్‌నేతపై సిబిఐ దాఖలుచేసిన ఛార్జిసీట్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. 1984 నవంబరు ఒకటవతేదీ టైట్లర్ తన కారునుంచి దిగి అల్లరిమూకలను రెచ్చగొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిని చంపేసి తర్వాత వారి దుకాణాలను లూటీ చేయండి అని ఆయన ప్రేరేపించినట్లు చెప్పారని సిబిఐ వెల్లడించింది. ఫలితంగా అల్లరిమూకలు పుల్‌బంగశ్ గురుద్వారాకు నిప్పుపెట్టారు. ఆ తర్వాత ముగ్గురు సిక్కులను చంపేశారని సిబిఐ ఛార్జిషీట్‌లో వివరించింది. అయితే ఈకేసులో టైట్లర్‌కు ఢిల్లీకోర్టు బెయిల్‌మంజూరు చేసింది. లక్ష విలుగల వ్యక్తిగత పూచీకత్తు అంతే విలతువకు సరిపడే హామీతో ఈ బెయిల్‌మంజూరుచేసారు. సాక్ష్యాధారాలను మార్చేందుకు ప్రయత్నించ కూడదని, అనుమతిలేకుండా దేశం విడిచి వెళ్లరాదని టైట్లర్‌పై కొన్నిఆంక్షలు విదించారు. ఈక్రమంలోనే భారీ భద్రత నడుమ టైట్లర్ శనివారం కోర్టుకు వచ్చారు. బెయిల్‌పూచీకత్తును అందించారు. టైట్లర్ సతీమణి జెన్నిఫర్ ఆయనకు ష్యూరిటీగా ఉన్నారు. ఈ పూచీకత్తును హామీని అంగీకరించిన న్యాయస్థానం ఛార్జ్‌షీట్‌కాపీని టైట్లర్‌కు ఇవ్వాలని సిబిఐనిఆదేశించింది. తర్వాత విచారణను ఈనెల 11వ తేదీకి వాయిదా వేసింది.

# మీరు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోండి: సౌదీ అరేబియా



**బీరుట్, ఆగస్టు 5:** లెబనాన్‌లోని శరణార్థుల శిబిరంలో అల్లర్లు చెలరేగుతున్న నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న కువైటీలు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది సౌదీ ఎంబసీ. సౌదీ అరేబియా తన పౌరులను త్వరగా లెబనాన్ విడిచిపెట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరింది. ఘర్షణలు జరుగుతున్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు లెబనాన్‌లోని సౌదీ రాయబార కార్యాలయం ట్విట్టర్‌లో పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సౌదీకి లెబనాన్‌కు మధ్య రాకపోకలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. సౌదీ ఎంబసీ తమ దేశస్తులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది కానీ ఎక్కడ సురక్షితమో చెప్పలేదు. ఇదిలా ఉండగా, ఇదే నెల మొదట్లో ఇంగ్లాండ్ మాత్రం లెబనాన్ రాకపోకలపై ఆంక్షలు విధించింది. జులై 29న లెబనాన్ రక్షణ బలగాలకు కరుడుగట్టిన ఇస్లామిస్టులకు మధ్య జరిగిన ఘర్షణలో 13 మంది మృతి చెందగా వారంతా మిలిటెంట్లేనని ధృవీకరించా శిబిరం లోని భద్రతా వర్గాలు. ఈ శిబిరం అన్నింటిలోకి పెద్దదని ఇక్కడ సుమారు 80వేలనుంచి 2,50,000 మంది పాలస్తీనా శరణార్థులు ఆశ్ర యంపొందుతున్నట్లు ఐక్యరాజ్యసమితి తెలిపింది.

# నుహ్‌లో కొనసాగుతున్న బుల్డోజర్ యాక్షన్..

## మెడికల్ స్టోర్లు, దుకాణాలు కూల్చివేత



**గురుగావ్, ఆగస్టు 5:** హరియాణాలోని నూహ్ జిల్లాలో వరుసగా మూడో రోజు బుల్డోజర్లతో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. తావ్‌డూ పట్టణంలో శుక్రవారం అక్రమంగా ఏర్పాటు చేసుకున్న 250 గుడిసెలను అధికారులు తొలగించిన విషయం విదితమే. తాజాగా శనివారం ఉదయం నల్హార్ ప్రాంతంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద ఉన్న అక్రమ నిర్మాణాలపైకి బుల్డోజర్లను పంపించారు. ఆసుపత్రి వద్ద ఉన్న మెడికల్ షాపులు, ఇతర దుకాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు. దీంతో పాటు ఇతరప్రాంతాల్లోనూ అక్రమ కట్టడాలను బుల్డోజర్ల సాయంతో తొలగిస్తున్నారు. ఈ ఒక్కరోజు 50 నుంచి 60 నిర్మాణాలను పడగొట్టినట్లు అధికారులు తెలిపారు. అరెస్టులకు భయపడి ఈ దుకాణాదారులు పారిపోయినట్లు చెప్పారు. నూహ్‌లో ఇటీవల చోటు చేసుకున్న అల్లర్లు తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. ఈ క్రమంలోనే తాజాగా అక్రమ కట్టడాల తొలగింపు ప్రక్రియను అధికారులు చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల అల్లర్లకు పాల్పడిన నిందితులను సిసిటివి దృశ్యాల ఆధారంగా పోలీసులు గుర్తించారని, వారు అక్రమంగా నిర్మించుకున్న ఇళ్లనే ఇప్పుడు నేలమట్టం చేశారని వార్తలొచ్చాయి. అయితే ఈ వార్తలను పోలీసులు తోసిపుచ్చారు. ఇవన్నీ అక్రమంగా నిర్మించుకున్న కట్టడాలనేనని, వీటిని తొలగించాలని ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్లు చెబుతున్నారు. అల్లర్లకు ఈ కూల్చివేతలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఆదేశాలతో ఈ కూల్చివేతలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అల్లర్లలో పాల్గొన్న వారిని గుర్తించామని, వారి అక్రమ కట్టడాలనే తొలగిస్తున్నామని అధికారులు ధ్రువీకరించినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి.

సిఎం ఆదేశాలతోనే అధి కారులు ఈ కూల్చివేతలు చేపట్టినట్లు తెలిపాయి. నూహ్ అల్లర్లు ముందస్తు కుట్రేనని హర్యానా హోం మంత్రి అనిల్ విజ్ ఆరోపించారు. ఈ విధ్వంసంలో పాల్గొన్న నిందితులు కొండలపై నుంచి కాల్పులు జరిపారని తెలిపారు.


# మణిపూర్‌లో ఆగని హింస..

## అర్ధరాత్రి గ్రామంలోకి చొరబడి దుండగుల కాల్పులు, ముగ్గురు మృతి



**ఇంఫాల్, ఆగస్టు 5:** జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతోన్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో హింసాత్మక ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా బిష్ణుపూర్ జిల్లాలో దుండగులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో శుక్రవారం అర్ధరాత్రి నుంచి మళ్లీ హింస చెలరేగింది. మృతి చెందిన వారు క్వాక్టా ప్రాంతంలోని మైతేయి వర్గానికి చెందిన వారిని తెలుస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి వీరు తమ ఇళ్లకు కాపాలా కాస్తుండగా గుర్తుతెలియని దుండగులు వీరిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తండ్రీకుమారుడితో పాటు మరో వ్యక్తి మరణించారు. నిందితులను మిలిటెంట్లుగా అనుమానిస్తున్నారరు. కేంద్ర భద్రతా దళాల బఫర్‌జోన్‌ను దాటుకుని దుండగులు గ్రామంలోకి చొరబడి కాల్పులు జరపడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో క్వాక్టాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. ఈ ఘటన జరిగిన కాసేపటికే ఈ ప్రాంతంలో కుకీ వర్గానికి చెందిన ఇళ్లకు ఆందోళనకారులు నిప్పంటించారు. వెంటనే రంగంలోకి దిగిన భద్రతా సిబ్బంది వారిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో భీకర కాల్పులు చోటు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. క్వాక్టా ప్రాంతంలో భద్రతా బలగాలు, ఆందోళనకారుల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయని అధికారిక వర్గాల సమాచారం. ఈ కాల్పుల్లో మణిపూర్ కమాండో ఒకరు గాయపడినట్లు తెలుస్తోంది. దీంతో ఆయనను ఆసుపత్రికి తరలించారు. అటు పారామిలిటరీ బలగాలు భారీగా మోహరించాయి. ప్రస్తుతం బిష్ణుపూర్‌లో పరిస్థితులు క్లిష్టంగానే ఉన్నాయని అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి.

# మళ్లీ మహమ్మారి కొత్త వేరియంట్ కలకలం..




**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఇంతవరకు కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ గురించి, దాని తాలుకా కేసులు చూశాం. ఇప్పుడు అది ఒమిక్రాన్ నుంచి మరో కొత్త వేరియంటో ఈజీ.5.1'గా రూపాంతరం చెంది యూకేలో వేగంగా విజృంభించడం ప్రారంభించింది. యూకేలో కరోనా కొత్త వేరియంటో ఎరిస్' అనే పేరుతో రూపాంతరం చెంది వేగంగా వ్యాపిస్తోందని ఇంగ్లాండ్‌లోని హెల్త్ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించి దేశంలో దాదాపు 14.6శాతం కేసులు ఉన్నాయని వెల్లడించింది. ఈ మహమ్మారికి సంబంధించి, ఇప్పటి వరకు గుర్తించిన ఏడు కొత్త వేరియంట్‌లలో ఇది ఒకటని యూకే ఆరోగ్య అధికారులు పేర్కొన్నారు. ఈ వారంలో ఆ కొత్త వేరియంట్‌కి సంబంధించి సుమారు నాలుగు వేల కేసులొచ్చాయని చెప్పారు. ఈ కేసులు పెరుగుతున్న నేపథ్యంలోనే ఈ కొత్త వేరియంట్‌కి జులై 31 ఎరిస్ అనే పేరుతో వేరియంట్‌గా వర్గీకరించారు. తొలిసారిగా జులై 3, 2023న దీని తాలుకా కేసులను గుర్తించారు. అది కాస్త నెమ్మదిగా పెరగడంతో ఆరోగ్య అధికారులు తీవ్ర భయాందోళనలు వ్యక్తంచేశారు. ముఖ్యంగా వృద్ధులు ఆసుపత్రిలో చేరే రేటు పెరుగుతున్నట్లు తెలిపారు. మొత్తంగా చూస్తే ఆసుపత్రిలో చేరే పరిస్థితులు తక్కువగానే ఉన్నాయని, అలాగే ఐసియూలో అడ్మిట్ అవుతున్న కేసులు పెద్దగా పెరగలేదని యూకే హెల్త్ సెక్యూరిటీ ఏజెన్సీ (యుకేహెచ్ఎస్ఎ) పేర్కొంది. ఏదిఏమైనా ఈ మహమ్మారి కేసులు పెరగక ముందే జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. ఇయూకే హెల్త్ సెక్యూరిటీ ఏజెన్సీ హెడ్ డాక్టర్ మేరీ రామ్‌సే ప్రజలంతా ఈ వైరస్‌ల బారినపడకుండా ఉండేందుకు క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవాలని, అలానే శ్వాసకోశ సం బంధ సమస్యలు ఉన్నవారికి దూరంగా ఉండాలని సూచించారు. ఇదిలా ఉండగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కూడా ఈ కొత్త వేరియంట్ కేసులను ట్రాక్ చేయడం ప్రారంభించింది. ఈ మేరకు డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ మాట్లాడుతూ, ప్రజలంతా ముందస్తు జాగ్రత్తగా వ్యాక్సినేలు, సంరక్షణ పద్ధతులను అవలంబించాలని సూచించారు. అలాగే అన్ని దేశాలు అప్రమత్తంగా ఉండడమే కాకుండా తమ రక్షణను వదులుకోవద్దని చెప్పారు.

# ఇథియోపియాలో ఎమర్జెన్సీ ప్రకటించిన ప్రభుత్వం..

**అడిస్ అబాబా, ఆగస్టు 5:** ఇథియోపియాలో ఆ దేశ ప్రభుత్వం ఎమర్జెన్సీని ప్రకటించింది. గత కొంతకాలంగా ఉత్తర అమ్హారా ప్రాంతంలో ఫెడరల్ భద్రతా దళాలకు స్థానిక మిలీషియాలకు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. ఇదే వారంలో ఇథియోపియన్ నేషనల్ డిఫెన్స్ ఫోర్స్, ఫానో మిలీషియా గ్రూప్ మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగినట్లు తెలిపింది. పొరుగున ఉన్న టైగ్రేప్రాంతంలో రెండుసంవత్సరాల పాటు జరిగిన అంతర్యుద్ధం కారణంగానే ఈ ఘర్షణలు చెలరేగినట్లు చెబుతోంది ఇథియోపియా ప్రభుత్వం. సాధారణ న్యాయ వ్యవస్థ ఆధారంగా ఈ దారుణాలను నియంత్రించడం కష్టతరంగా మారినందుకే అత్యవసర పరిస్థితిని ప్రకటించాల్సిన అవసరం ఏర్పడిందని ప్రధాన మంత్రి అబీ అహ్మద్ కార్యాలయం ఒకప్రకటనలో తెలిపింది. మొదటగా ప్రభుత్వం తరపున ఆర్డర్‌ను తిరిగి అమలుచేయాల్సిందిగా ఫెడరల్ అధికారుల సాయంకోరామని అయినా ఘర్షణలను నియంత్రించడం కష్టతరం కావడంతో ప్రత్యామ్నాయంలేని పరిస్థితుల్లో ఎవర్జెన్సీని ప్రకటించాల్సి వచ్చిందని పిఎం అబీఅహ్మద్ కార్యాలయం ప్రకటించింది.

# 12న పాకిస్థాన్ నేషనల్ అసెంబ్లీ రద్దు

## ఎన్నికలప్రక్రియ వేగవంతం: ప్రధాని షెహబాజ్ షరీఫ్



**ఇస్లామాబాద్, ఆగస్టు 5:** పాకిస్థాన్‌నేషనల్ అసెంబ్లీని ఈనెల 9వ తేదీ రద్దుచేస్తున్నట్లు ఆదేశ ప్రధానమంత్రి షెహబాజ్‌షరీఫ్ ప్రకటించారు. పార్లమెంటరీ నాయకులతో జరిగిన విందు సమావేశంలోనే ఈనిర్ణయం తీసుకున్నారు. దేశంలోని రాజకీయ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నందున పరిస్థితులను చక్కబరిచే ప్రణాళికలు మరింత కట్టుదిట్టంగా అమలుచేయాలని నిర్ణయించారు. ఈవిందు సమావేశంలోనే ప్రధాని షెహబాజ్ వివిధ నాయకులు, తన మిత్ర పార్టీలనుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులనుంచి అభిప్రాయలను కూడా సేకరించారు. అంతేకాకుండా రద్దు అయిన పక్షంలో కేర్‌టేకర్‌ప్రధానిగా చేసుకోవాల్సిన ఏర్పాట్లు, చేపట్టాల్సిన కార్యాచరణపైనా అందరితోనూ చర్చలు జరిపారు. 9వ తేదీ షరీఫ్ రాష్ట్రపతికి నేషనల్ అసెంబ్లీని రద్దుచేయాలని సిఫారసులు పంపిస్తారు. రాజ్యాంగంలో ఉన్న అంశాల ఆధారంగా ఈ సిఫారసులకు 48 గంటల్లోపు సంతకం చేయాల్సి ఉంటుంది. రాష్ట్రపతి సంతకం అయిన వెంటనే జాతీయ అసెంబ్లీ రద్దవుతుంది. ఏకారణంచేతనయినా అధ్యక్షుడు సంతకం చేయకపోతే అసెంబ్లీ కూడా ఆటోమేటిక్‌గా రద్దవుతుందని రాజ్యాంగ నిపుణులు వెల్లడించారు. తమ హయాంలో ఐఎంఎఫ్‌తో బెయిలౌట్ ప్యాకేజికోసం జరిగిన చర్చలు విజయవంతం అయ్యాయని, ఆర్థిక సుస్థిరతకు బాటలువేసి దేశప్రగతికి చర్యలుచేపట్టినట్లు షెహబాజ్ ఈ సమావేశంలో పేర్కొన్నారు. కొత్తజనాభా లెక్కల్లో కరాచి జనాభాను తక్కువ లెక్కించారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. కరాచిలో ఇందుకు సంబంధించి నాయకులతో సమావేశం నిర్వహించామని, అందరి సలహాలు సూచనలు తీసుకున్నాకే జనాభా నివేదిక వెల్లడి అవుతుందన్నారు. ప్రస్తుత జాతీయ అసెంబ్లీ కాలపరిమితి ఈనెల 12తో ముగుస్తుందని, అందువల్లనే 9వతేదీనే రద్దుచేయాలని సిఫారసు చేస్తున్నట్లువివరించారు. ప్రతిపక్షనేతతో సంప్రదించిన తర్వాత ఆపద్ధర్మ ప్రధాని పేరును సిఫారసు చేస్తామని చెప్పారు.


# పదేళ్ల బాలికపై స్కూలు ప్రిన్సిపల్ అత్యాచారం

**బెంగళూరు, ఆగస్టు 5:** రాయడం, చదవడం అంతగా రాని ఒక పదేళ్ల బాలికపై ప్రైవేటు స్కూలు ప్రిన్సిపాల్ అత్యాచారం చేసినట్లు బెంగళూరు పోలీసులు తెలిపారు. ఈమేరకు ప్రిన్సిపాల్‌ను పోక్సో చట్టం కింద అరెస్టుచేసినట్లు వెల్లడించారు. స్కూలు ప్రాంగణంలోనే ఈ పదేళ్ల బాలికకు చదువుపేరుతో మాయమాటలు చెప్పి పక్కనే ఉన్న ఇంటికి తీసుకెళ్లి లైంగింకగా లోబరుచుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. వాస్తవానికి ఆబాలిక డిస్లెక్సియా అంటే రాయ డం, చదవడంలో అంత నేర్పరితనంలేని రుగ్మతతో బాధపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఉదయం 11నుంచి ఒంటిగంట మధ్యలో ఈ సంఘటన జరిగిందని, ఇంటికి వచ్చిన వెంటనే సాయంత్రం నాలుగుగంటలకు ఆమె తల్లి బాలిక ప్రైవేటు భాగాలనుంచి రక్తం వస్తుండటం గుర్తించి బెలినస్ ఛాంపియన్ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సలుచేయించింది. ఆసుపత్రి వైద్యులు అత్యాచారం జరిగినట్లు గుర్తించి వర్తూరుపోలీసులకు రాత్రి ఏడుగంటలకు సమాచారం ఇచ్చారని వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. స్కూలు పక్కనే ఉన్న తన ఇంటికి బాలికను తీసుకవెళ్లి లైంగిక దాడిచేసాడని, సంఘటన ప్రాంతంలోనే బాలిక నిందితుడిని గుర్తించిందని పోలీసులు తెలిపారు. గడచిన పదేళ్లుగా నిందితుడు ఇదేప్రాంతంలో స్కూలు నడుపుతున్నాడని, తన భార్యతో కలిసి 23 ఏళ్లుగా అక్కడే ఉంటున్నట్లు తెలిపారు. ఆతనికి ముగ్గురు కుమార్తెలు కాగా అందరూ అమెరికాలో స్థిరపడ్డారని పోలీసులు తెలుసుకున్నారు.

## సకాలంలో ఆక్సిజన్ అందక ముగ్గురు నవజాత శిశువులు మృతి

### నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో సంఘటన

### ఆక్సిజన్ పెట్టకపోవడం వల్లనే మృతి: తల్లి అవేదన



మృతిచెందిన శిశువు తల్లి అవేదన దృశ్యం

**నంద్యాల, ఆగష్టు 5, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా సర్వజన ప్రభుత్వాసుపత్రలో శనివారం కొంత సమయం రోజులోనే ముగ్గురు నవజాత శిశువులు మృతిచెందడం కలకలం రేగింది. అయితే అక్సిజన్ పెట్టకపోవడం వల్లే తమ పాప మృతిచెందిందని తల్లి లక్ష్మీదేవి అవేదన వ్యక్తం చేసింది.అయితే సీరియస్ కండిషన్‌లో ఉన్న శిశువులను అసుపత్రికి తీసుకువచ్చారని తాము ఎన్ని ప్రయత్నాలుచేసినా నవజాత శిశువులను కాపాడలేకపోయామనే ఇందులో తమ తప్పేమీలేదని సూపరింటెండెంట్ ప్రసాదరావు తెలిపారు. దీంతో ఈసంఘటనపై ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే బనగానపల్లె గోరుమానుకొండ గ్రామానికి చెందిన శ్రావణి, గోపి దంపతులకు రెండు రోజుల క్రితం ఇద్దరు కవల పిల్లలను అక్కడే ప్రభుత్వాసుపత్రిలో జన్మించారు. కాగ ఈ కవల పిల్లలకు సీరియస్‌గా ఉండడంతో బనగానపల్లె ప్రభుత్వాసుపత్రి సిబ్బంది మెరుగైన వైద్యం కోసం జిల్లా అసుపత్రి అయిన నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఈక్రమంలో ఇక్కడి వైద్యులు వైద్యసేవలు చేసినప్పటికి ఒకపాప మృతిచెందగా మరోక పాప కండిషన్ సీరియస్‌గాఉంది. రెండు రోజుల క్రితం నంద్యాల పట్టణానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ రెండు రోజుల క్రితం మాత శిశు కేంద్రంలో ఒకపాపకు జన్మనిచ్చారు. అయితే పుట్టిన చిన్నారి ఆరోగ్యపరిస్థితి సీరియస్‌గా ఉంది. ఈక్రమంలో పాప కోలుకోలేక మృతిచెందింది. వైద్యసిబ్బంది తమ పాపకు అవసరమైన అక్సిజన్ పెట్టకపోవడంతోనే ఈపరిస్థితి ఏర్పడిందని తల్లి లక్ష్మీదేవి మీడియా ముందు అవేదన వ్యక్తం చేసింది. అంతేకాక విజయబాను అనే మహిళ కూడ నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో అడబిడ్డను ప్రసవించారు. అయితే పుట్టిన ఈశిశువు కూడ మృతిచెందింది. ఈవిధంగా ఒకేరోజు ముగ్గురు తల్లులకు గర్భశోకం మిగలడంతో పలువురు అందోళన చెందుతున్నారు. ఈవిషయంపై నంద్యాల సూపరింటెండెంట్ ప్రసాద్‌రావు మాట్లాడుతూ తక్కువ బరువుతో, గుండె సక్రమంగా లేకపోవడంతో పాటు వివిధ కారణాలతో ఈ శిశువులు మృతిచెందారని తెలిపారు.

## ఏసిబి వలలో విఆర్ఒ



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** పూర్వీకుల నుండి వారసత్వంగా సంక్రమించిన భూమిని ఆన్‌లైన్ చేయ డానికి లంచం తీసుకుంటూ ఏసిబి అధికారుల వలలో చిక్కుకున్న ఓ విఆర్‌వో ఉదంతం ఇది. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం డి.గురువాయపల్లె రెవెన్యూ పరిధికి విఆర్‌వో వ్యవహరిస్తున్న పిక్కిలి వెంకటేశ్వర్లు గడచిన కొన్ని నెలలుగా సత్యవోలు గ్రామానికి చెందిన గజ్జా శంకరయ్య అనే వ్యక్తిని విసిగించడం ద్వారా అతని ఆగ్రహానికి గురై ఏసిబి వలలో చిక్కుకున్నాడు. గజ్జా శంకరయ్యకు పూర్వీకుల నుండి 68 సెంట్లు భూమి తన తాతయ్య రామయ్యకు సంబంధించి 2.01 ఎకరాలు మొత్తం 2.69 ఎకరాల భూమిని ఆన్‌లైన్ చేయమని కోరుతూ వచ్చాడు. తనకు రూ.25 వేలు ఇస్తే ఆన్‌లైన్ చేయగలనని చెప్పడంతో స్థానికంగా లేనటువంటి శంకరయ్య తన నిస్సాహాయతను వ్యక్తం చేస్తూ అంత పెద్ద మొత్తంలో ఇచ్చుకోలేనని రూ.15 వేలు ఇవ్వగలనని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆ మేరకు మూడు దఫాలుగా రూ.10 వేలు విఆర్‌వో పిక్కిలి వెంకటేశ్వర్లుకు సమర్పించాడు. అయినప్పటికీ తన పని కాకపోవడంతో పదేపదే విఆర్‌వో చుట్టూ తిరిగాడు. మిగిలిన రూ.5 వేలు ఇస్తేనే పని పూర్తి అవుతుందని ఒక నెల క్రితం బాధితునికి చెప్పాడు. దీంతో ఈ నెల 3వ తేదీన ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. 5వ తేదీన మిగిలిన సొమ్మును ఇస్తానని పిక్కిలి వెంకటేశ్వర్లుకు సమాచారం ఇచ్చాడు. ఆ మేరకు 5వ తేదీ శనివారం రూ.5 వేలు పిక్కిలి వెంకటేశ్వర్లుకు స్థానిక తహాశిల్దార్ కార్యాలయంలో ఇస్తుండగా అప్పటి దాగా లుంగీలు ధరించి కాపు కాసిన ఏసిబి అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా విఆర్‌వో పట్టుకున్నారు. ఏసిబి డిఎస్‌పి డి.శ్రీనివాసరావు, సి.ఐలు పి.వి శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ అపర్ణ, సిహెచ్ శేషు, ఎస్సైలు జిబిఎన్ ప్రసాద్, షేక్ షరీఫ్ సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం దాకా ఎం.ఆర్.వో కార్యాలయంలోనే ఉన్న ఏసిబి అధికారులు తహాశిల్దార్, సిబ్బందిని విచారించారు. దాంతో పాటు కార్యాలయంలోని ఆన్‌లైన్ రికార్డులను పరిశీలించారు. బాధితుడు గజ్జా శంకరయ్య తాలుకూ దస్త్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు విఆర్‌వో వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం నాడు నెల్లూరు ఏసిబి కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపారు.





## గంజాయి స్మగ్లర్ల తెలివితేటలకు హేట్సాఫ్

**శృంగవరపుకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** గంజాయి స్మగ్లర్లు గంజాయని ఎన్ని విధాలుగైనా తరలించక మానరు. ఒకపక్క పోలీసులకు పట్టుబడుతున్నా గంజాయి అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. శనివారం సాయంత్రం బొడ్డవర ప్రాంతంలో పోలీసులు చెక్‌పోస్టు వద్ద ఓ బోలోరా వాహనంలో సుమారు 290 కేజీలు గంజాయి పట్టుబడింది. అయితే పట్టుబడిన గంజాయి అరుకు ప్రాంతం నుంచి బొలోరో వాహనంలోకి ఎస్.కోట వైపు తరలిస్తుండగా అనంతగిరి మండలం పోలీసులు టాస్కుఫోర్సుకు సమాచారం అందడంతో బలోరో వాహనాన్ని చేజింగ్ చేసి బొడ్డవర పోలీసు చెక్‌పోస్టు వద్ద గంజాయి వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. అయితే బోలోరో వాహనంలో ప్లవుడ్ ప్లేటుటులలో గంజాయి ప్యాకెట్లను అమర్చి దర్జగా అక్రమ రవానా సాగుతుండగా వచ్చిన సమాచారం మేరకు పట్టుకున్నారు. గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను అనంతగిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మొత్తం మీద కనీవినీ రీతిలో గంజాయి అక్రమంగా తరలిస్తుండటం విశేషం.



వెనిజుల ఉపాధ్యక్షురాలు, విదేశాంగ శాఖ మంత్రుల బృందానికి స్వాగతం పలుకుతున్న ఆర్.జె.రత్నాకర్

# రాష్ట్రానికి వరం..పోలవరం: ప్రతిపక్ష నేత చంద్రబాబు



మీడియా ప్రజంటేషన్‌లో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు, మల్లె మడుగు రిజర్వాయర్ వద్ద చంద్రబాబు

**రేణిగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త:** పోలవరం రాష్ట్రానికి వరమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు అన్నారు. రేణిగుంట పాత చెక్‌పోస్టు సమీపంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో శనివారం చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధబేరి ప్రజంటేషన్ విలేకరులతో నిర్వహించారు. అందులో భాగంగా సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిని వివరించారు. గత తెలుగుదేశం పాలనలో జరిగిన అభివృద్ధితో పాటు ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని తెలియజేశారు. ప్రతి అంశాన్ని బిగ్ స్క్రీన్ డిస్‌ప్లే,ద్వారా వివరించారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి వరమన్నారు. పోలవరాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నదులు అనుసంధానం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలో ఐదు పెద్ద నదులు,దాదాపు 69 చిన్న నదులు, ఉప నదులు, వాగులు, వంకలు ఉన్నాయ న్నారు. వీటిని అనుసంధానం చేస్తే నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. గోదావరి నది నీరు ప్రతి సంవత్సరం 2000 టీఎంసీల సముద్రంలో కలుస్తుందన్నారు. ఆ నీటిని సక్రమంగా వాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గోదావరి నీటిని రాయలసీమకు తీసుకురావడమే తన జీవితాశయమని ఈసందర్భంగా గుర్తుచేశారు. రాయలసీమకు తెలుగుగంగ కాలువ ద్వారా తొలిసారి నీరు ఇచ్చిన ఘనత ఎన్‌టీఆర్‌కు దక్కుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. రాయలసీమకు నీటిసమస్యను తీర్చడానికి సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధబేరి కార్యక్రమాన్ని చేస్తుంటే వైసీపీ నేతలు రణభేరి ప్రకటించి తమ రక్తాన్ని పారించే పరిస్థితికి వచ్చారన్నారు. వైసీపీదౌర్జన్యం పరాకాష్టకు చేరడంవల్లే ప్రజా చైతన్యం వచ్చిందన్నారు. దౌర్జన్య కాండలో పోలీసులు సమిధలు కావద్దని హితవు పలికారు. ఐదు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. అందు కోసం ప్రజా చైతన్య తీసుకురాడం ప్రతిపక్ష నేతగా తన బాధ్యత అన్నారు. 90 శాతం నీటి ప్రాజెక్టు పనులను టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. మిగిలిన 10 శాతం పనులను వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిం దన్నారు. తమ ప్రభుత్వంలో మొత్తం బడ్జెట్‌లో సాగునీటి కోసం 9.63 శాతం కేటాయించామని, ప్రస్తుత ప్రభుత్వం 2.35 శాతం కేటాయించడాన్ని తప్పు పట్టారు. ఆ తరువాత చంద్రబాబు పార్టీ నేతలతో కలిసి కరకంబాడి మండలంబాలాజీ రిజర్వాయర్‌ను పరిశీలించారు. నిర్వాసి తులు, రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఆపై రేణిగుంట పాత చెక్‌పోస్టు సమీపంలోని హోటల్‌కు చేరుకుని భోజనాధి కార్యక్రమాలు పూర్తి చేసుకుని శ్రీకాళహస్తి బయలుదేరి వెళ్లారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో రేణిగుంట మండలంలో చంద్రబాబు పర్యటన ప్రశాంతంగా జరిగింది. కార్యక్రమాల్లో మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, ఎస్.వి.నాయుడు, పులివర్తినాని, జిల్లానాయకులు నరసింహాయాదవ్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి, శ్రీధర్‌వర్మ, నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, స్థానిక నేతలు ముని చంద్రారెడ్డి, చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి,చిన్నారెడ్డి, మహబూబ్ బాషా, వెంకటేష్ చౌదరి, కొరియర్ రవి, నెల్లూరు సుబ్రహ్మణ్యం, అడ్వకేట్ ఉదయభాస్కర్, గజేంద్రరెడ్డి పాల్గొన్నారు.

## 175వ రోజుకు చేరిన లోకేష్ 'యువగళం' పాదయాత్ర

### సమస్యలపై వినతిపత్రం అందించిన ప్రజానీకం



లోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజానీకం

**వినుకొండ,ఆగస్టు5,ప్రభాతవార్త:** నాలుగేళ్ళ జగన్ పాలనలో దగా పడ్డాం, ఎన్నికల ముందు చెప్పింది ఒకటి అధికారంలోకి వచ్చాక చేసేది మరొకటి జగన్‌ను నమ్మి మోసపోయాం మీరైనా మమ్మల్ని ఆదుకోండయ్యా అంటూ వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు వారి బాధను లోకేష్ ముందు వ్యక్తం చేస్తున్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజలు నీరాజనం పడుతున్నారు. 175వ రోజు వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలంలో పాదయాత్ర కొనసాగింది. ప్రతి గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి లోకేష్‌ను కలిసి వారి సమస్యలు తెలియజేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని చెప్పారు. అర్హత ఉన్నా సంక్షేమ పథకాలు అందడం లేదని మొరపెట్టుకున్నారు. అలాగే బొమ్మరాజుపల్లి గ్రామంవద్ద సుగాలీలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగాలీ నాయకులు, ప్రజలు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. పిల్లలు చదువుకునేందుకు స్కూళ్ళు లేవు, తాగేందుకు తాగునీరు లేవు, రోడ్లు సరిగా లేవు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేవు అని చెప్పొకొచ్చారు. నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. గిరిజనుల భూములను ధౌర్జన్యంగా అధికార పార్టీ నాయకులు లాక్కుంటున్నారు. వారిపై చర్యలు తీసుకోవడం లేదు. తండాల్లో తీవ్రంగా అనారోగ్య సమస్యలు ఉన్నాయి దగ్గర్లో హెల్త్ క్లినిక్ కూడా లేవు. ఉండటానికి ఇళ్ళు లేవు, మరుగుదొడ్లు లేవు, తాగు, సాగు నీరు అందడం లేదంటూ చెప్పారు. లోకేష్ మాట్లాడుతూ జగన్ దుర్మార్గ పాలనలో సుగాలీలకు తీవ్రంగా అన్యాయం జరిగిందన్నారు. తాగేందుకు గుక్కెడు నీళ్ళు కూడా దొరకడం లేదన్నారు. పంచాయితీ నిధులు అన్ని బొక్కెస్తున్నారన్నారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన పార్టీ తెలుగుదేశం అన్నారు. చంద్రబాబు హయాంలో తండాల రూపురేఖలు మార్చామన్నారు. వాటర్‌గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీరు అందించాం. గిరిజన విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్ అమలు చేశాం. ఉద్యోగాలు భర్తీ చేశాం ఉపాధి కల్పించాం జగన్ వచ్చి అన్ని నాశనం చేశాడు మళ్ళీ తెదేపా అధికారంలోకి వస్తుంది గిరిజన సమస్యలన్నింటిని పరిష్కరిస్తాం అని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ తెదేపా హయాంలో గిరిజన తండాలు సర్వతోముఖాభివృద్ధి చెందాం. పంచాయితీరాజ్ మంత్రిగా లోకేష్ తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారని జగన్ గిరిజనులను మోసం చేశారన్నారు.

## నీచరాజకీయాలు చంద్రబాబుకు అలవాటే

### మంత్రి పెద్దిరెడ్డి ఘాటు విమర్శలు



**అనంతపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త బ్యూరో:** ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడుకు నీచ రాజకీయాలు తొలి నుంచి అలవాటేనని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఘాటుగా విమర్శించారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో జరిగిన ఘటనకు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ప్రధాన కారణమని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. అనంతపురంజిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కళ్యాణదుర్గం, గుంతకల్లు నియోజకవర్గాల సమీక్ష సమావేశాన్ని శనివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఉషాశ్రీ చరణ్, జిల్లా కలెక్టర్ గౌతమి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యేలు, ఎంపి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గ సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే మూడు నియోజకవర్గాల సమీక్షలు పూర్త అయ్యాయని, రానున్న రోజుల్లో మిగిలిన నియోజకవర్గాలు సమీక్షలు పూర్తి చేస్తామన్నారు. ప్రధానంగా పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయడమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసా గిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా మన్ననలు చూరగొంటున్నారన్నారు. రాష్ట్రంలో రాజకీయంగా ఇక పోటీ పడలేమని భావించిన చంద్రబాబు నాయుడు పుంగనూరు ఘటనకు తెరలేపారన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు చంద్రబాబుకు అలవాటేనని విమర్శించారు. కాలేజీ రోజుల నుంచి చంద్రబాబు నాయుడుకు నేనే టార్గెట్ అని ఆరోపించారు. మా ప్రాంతంలో 3 ప్రాజెక్టుల నిర్మాణాలు చేపడుతుంటే తనకు మంచి పేరు వస్తుందన్న బాధతో కేసులు వేయిస్తూ ఆ నిర్మాణాలు ఆపివేయించారని విమర్శించారు. హంద్రీనీవా పనులు చేసేది ఎన్‌సిపి కంపెనీ అని అది కూడా నాపైనే వేసి నింద మోపాలని చూస్తున్నారన్నారు. రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన టీడీపీ నేతలు ఏ మని ఫిర్యాదు చేశారని, టీడీపీ వారు పోలీసులను కొట్టామని ఫిర్యాదు చేశారని ఎద్దేవా చేశారు. పుంగనూరులో బైపాస్‌లో వెళ్తామని పోలీసులకు రోడ్‌మ్యాప్ ఇచ్చిన టీడీపీ నేతలు ఉన్నఫలంగా పుంగనూరు టౌన్‌లోకి వెళ్లాలని చూశారన్నారు. ఉన్నట్టుండి రూటు మారితే చంద్రబాబునాయుడుకి ఏమైనా జరుగుతుందన్న భయంతో పోలీసులు అనుమతించ లేదన్నారు. అయితే టీడీపీ కార్యకర్తలను చంద్రబాబు రెచ్చగొట్టి పోలీసులపై దాడికి ప్రేరేపించారని ఆరోపించారు. కాన్వాయ్‌లో వచ్చే టప్పుడు తుపాకులు, రాళ్లు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు వైఖరిని దిగజారుడు రాజకీయాన్ని రాష్ట్ర ప్రజ లంతా చూస్తున్నారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం, గుంతకల్లు నియోజకవర్గంలోని రైతులకు డ్రిప్ పరికరాలను పంపిణీ చేశారు. సమావేశంలో పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ భవనం ప్రారంభం



జగ్గయ్యపేటలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ భవన ప్రారంభోత్సవంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా,ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను.

**జగ్గయ్యపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల విభజనలో విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి వచ్చిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ భవనాన్ని శనివారం విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, ప్రభుత్వవిప్-ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ప్రారంభించారు. జిల్లాల విభజనలో జగ్గయ్యపేట, మైలవరం, తిరువూరు, నందిగామ సర్కిల్ ప్రాంతాలు విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మిళితమయ్యాయి. జగ్గయ్యపేట పట్టణ జనాభా దాదాపు 60 వేలకు చేరుకోగా, చుట్టుప్రక్కలగల గ్రామాల నుండి నిత్యం వేలాదిమంది జగ్గయ్యపేట పట్టణానికి జీవనోపాధులు, వ్యాపారాల నిమిత్తం విచ్చేస్తుండగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోంది. ఈనేపథ్యంలో ఇటీవల పట్టణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి విచ్చేసిన హోం మంత్రి తానేటి వనితకు ప్రభుత్వవిప్-ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పట్టణంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుచేయాలని వినతిపత్రం అందజేశారు. తదనంతరం ప్రభుత్వవిప్ ఉదయభాను ఉన్నతాధికారులను కోరగా వెంటనే ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు అనుమతి ఇవ్వటంతోపాటు పది మంది పోలీస్‌సిబ్బందిని ఏర్పాటుచేశారు. ఈక్రమంలో శనివారం పాత ఎన్‌ఎస్‌పి కాలనీలో ఖాళీగావున్న భవనంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ నిర్వహణకు విప్ ఉదయభాను సూచించిన వెంటనే పోలీస్‌శాఖ అధికారులు తగిన ఏర్పాట్లుచేశారు. ఈప్రాంతంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటతో రాష్ట్ర డిజిపికి, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభానుతో నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా చర్చించి తక్కువ వ్యవధిలోనే ఈపోలీస్‌స్టేషన్‌ను మంజూరు చేయించారు. ప్రజలకు మెరుగైన పోలీస్‌సేవలు అందించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నామని, ఎంఎల్‌ఏ ఉదయభాను సహాకారంతో ఇక్కడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటుచేసుకున్నామని కమిషనర్ కాంతి రాణా టాటా అన్నారు. ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ తాను అభ్యర్థించిన వెంటనే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ఈ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటుచేయటం తనకు సంతోషం కలిగిస్తుందన్నారు. తమకు సిబ్బంది లోటు లేకుండా ఖాళీగావున్న పోస్టులను భర్తీచేయటంతోపాటు, సిబ్బంది సంఖ్య కూడా పెంచటం వలన శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుశాఖకు వెసుబాటుగా ఉంటుందని సూచించారు. కాగా ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసరావును తమ సమక్షంలోనే ఎస్‌హెచ్‌ఓ కుర్చీలో కమిషనర్ కాంతి రాణా టాటా కూర్చొబెట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, డిసిపి వేజెండ్ల అజిత, ట్రాఫిక్ ఏడిసిపిడి ప్రసాదు, నందిగామ ఏసిపి కె జనార్ధననాయుడు, స్థానిక సిఐ ఎం జానకిరామ్, సిఐలు జెఆర్‌కె హనీఫ్, ఐ నాగేంద్రకుమార్, ఎస్ఐలు బివి రామారావు, అభిమన్యు, చిల్లకల్లు ఎస్ఐ కృష్ణబాబు, ట్రాఫిక్ ఏఎస్ఐ శంకర్, మున్సిపల్ వైసిపి కౌన్సిలర్లు వట్టెం మనోహర్, గింజుపల్లి వెంకట్రామయ్య, పందుల రోశయ్య, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలు లేకపోతే రాష్ట్రం బాగుపడదు: టీడీపీ ఎంపీ కేశినేని నాని

### చంద్రబాబుపై జరిగిన దాడిని ప్రధాని దృష్టికి తీసుకుని వెళ్తాం



**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో శాంతి భద్రతలు లేకపోతే రాష్ట్రం బాగుపడదని విజయవాడ టీడీపీ పార్లమెంటు సభ్యుడు కేశినేని శ్రీనివాస్(నాని) వ్యాఖ్యానించారు.రైతులకు రాయితీపై మూడో విడుత ట్రాక్టర్లను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ సంక్షేమం ఏమీ జరిగిందనేది తరువాత విషయం అన్నారు.శాంతి భద్రతల విషయంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం విఫలమైందన్నారు.14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుపై దాడి ఏమిటన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతలపై తమ పార్టీ ఇతర పార్లమెంటు సభ్యులతో కలిసి ప్రధాని నరేంద్రమోడీకి వివరిస్తామన్నారు.ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యేనాటికి రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉండేదన్నారు.ఆయన వెంటనే నియంత్రణలోకి వచ్చాయన్నారు.ఉగ్రవాదులను ప్రోత్సహించిన పాకిస్తాన్ దేశం కుడా చివరకు శాంతి భద్రతలు లేకపోవడంతపై దేశం బిచ్చమెత్తుకునే పరిస్థితి వచ్చిందన్నారు.ఐపీఎస్ అధికారులు సైతం ట్రాన్స్‌పర్ల భయంతో వైకాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు వింటున్నారు.చంద్రబాబు నాయుడని ఆయనపై దాడిని సహించమన్నారు.నచ్చని విధానాలను ఖండించామే తప్ప చంద్రబాబు తమకు నాయకుడన్నారు.ఆయనపై దాడులు చేస్తే ఏలా ప్రేక్షక పాత్ర వహిస్తామనాన్నరు.ఆయన తమ్ముడి విజయ వాడ పార్లమెంటు టీడీపీ అభ్యర్థిత్వం ఖరారైనట్లు చెబుతున్నారని ప్రశ్నిస్తే అధి జరిగినప్పుటి మాట కాదా ? అన్నారు. నాని చంద్రబాబు ఢిల్లీ పర్యటన సందర్భంలో ఆయన బాధ్యతాయుతంగా చంద్రబాబుతో వ్యవహారిస్తున్నారు.,ఓ మాజీ మంత్రి,ఎంఎల్‌సీలపై ఉన్న అంతర్గత గొడవలు కారణంగానే వారిపై దురుసుగా వ్యవహారిస్తున్నారని ఇప్పుడు టీడీపీ కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది

### ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్.



చంద్రబాబుపై దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తంచేస్తున్న మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), టిడిపి నాయకులు.

**జగ్గయ్యపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ హింస రోజురోజుకు పెరిగిపోతోందని, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆందోళన వ్యక్తంచేశారు. పుంగనూరులో చంద్రబాబుపై జరిగిన దాడి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దాష్టికాన్ని రుజువుచేస్తోందని, దాడులకు తెగబడుతున్న వారికి తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత వడ్డీతో సహా చెల్లింపు తప్పదని హెచ్చరించారు. శనివారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో వైఎస్‌ఆర్‌సిపి గూండాల రాళ్ళదాడిని ఖండిస్తూ నలుపురంగు బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన నిరసన సభలో రఘురామ్, రాజగోపాల్ మాట్లాడుతూ చంద్రబాబు పుంగనూరు పర్యటనలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ గూండాలు బరితెగించి దాడులు చేయటం, జెడ్ ప్లస్ కేటగిరిలోవున్న నాయకునిపై ప్రతి పర్యటనలోనూ వైఎస్‌ఆర్‌సిపి అల్లరిమూకలు దాడులు చేయటం రివాజుగా మారిపోయిందని ఆరోపించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా అధికార పక్షానికి కొమ్ముకాస్తుండటం దారుణమన్నారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు నెట్టెం శివరామ్, శ్రీరాం ధనుంజయ, నూకల కుమారరాజు, గట్టిడి దుర్గాప్రసాదు, మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, ధూళిపాళ్ళ లక్ష్మణరావు, కానూరి కిషోర్, అట్లూరి వెంకటేశ్వరరావు, కర్రి శేషగిరిరావు (చిన్నా), కళాయణం సోదరులు, సయ్యద్ అన్వర్, కన్నెబోయిన రామలక్ష్మి, గద్దె రాజ్యలక్ష్మి, నకిరికంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, సామినేని మనోహర్, వేదులాపురి అలేఖ్యా సైదా, కర్ల శాంతకుమారి,జోజి, గెల్లా సంధ్యారాణి, వైకుంఠేశ్వరరావు, కసుకుర్తి శ్రీనివాసరావు, పున్నా ఉపేంద్ర, తదితరులుపాల్గొన్నారు.

## బాబా మహాసమాధిని దర్శించుకున్న వెనిజులా ఉపాధ్యక్షురాలు



**పుట్టపర్తి, ఆగస్టు 5, ప్రభాతవార్త:** వెనిజుల దేశం ఉపాధ్యక్షురాలు డెల్సి ఎలోయిన రోడ్రిజ్, ఆ దేశ విదేశాంగ మంత్రి కాపయా రోడ్రిజ్‌లు భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. భారత్ వెనుజుల దేశాల మధ్య జి20 సదస్సులో పాల్గొనేందుకు వారు విచ్చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసేందుకు జి20 సదస్సు వేదికగా ముఖ్యభూమిక పోషించనుంది. ఆ పర్యటనలో భాగంగా శనివారం ప్రత్యేక విమానం ద్వారా సత్యసాయి విమానాశ్రయంలో దిగారు. అక్కడ ఆ దేశ ఉపాధ్యక్షురాలు, మంత్రుల బృందానికి శ్రీ సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ ఘనస్వాగతంపలికారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన కారులో ప్రశాంతి నిలయం చేరుకున్నారు. స్థానిక శాంతి భవన్‌లో కాసేపు విడి చేసిన అనంతరం సాయికుల్వంత్ సభా మందిరం చేరుకున్నారు. అక్కడ బాబా మహాసమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ప్రణవిల్లిచేతులు జోడించి ప్రార్థించారు. అక్కడే కాసేపు ఆశీనులై ప్రార్థనలు చేసుకున్నారు. రోడ్రిజ్ మాట్లాడుతూ, బాబా వారి దయ వల్ల ప్రశాంతత పొందుతున్నానన్నారు. 2019 అక్టోబర్ 29న చివరిగా ప్రశాంతి నిలయంను సందర్శించామని, జ్ఞాపకాన్ని నెమరువేసుకున్నారు. ఆర్.జె.రత్నాకర్‌తో వారు కాసేపుచర్చించారు. వారికి ఆయన బాబా చిత్రపటాలను బహూకరించారు.

## జగ్గయ్యపేటలో విచ్చలవిడిగా అనధికార లేఅవుట్లు

### ఆగ్రహం వ్యక్తంచేసిన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త :** అనధికార లేఅవుట్లతో మున్సిపాల్టీకి లక్షలాది రూపాయల ఆదాయం సమకూరకుండా అవినీతికి పాల్పడుతున్న వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటంలేదు, తక్షణమే నోటీసులు జారీచేసి అక్రమార్కుల ఆటకట్టించాలని, అక్రమ లేఅవుట్లపై సమగ్ర నివేదికను రూపొందించాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో అనధికార లేఅవుట్ల నిగ్గుతేల్చేందుకు మున్సిపల్ సిబ్బంది, పలువురు కౌన్సిలర్లతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలనచేశారు. ఈసందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర విలేకరులతో మాట్లాడుతూ విష్ణుప్రియనగర్‌లో ఏర్పాటుచేసివున్న అనధికార లేఅవుట్స్‌ను తనిఖీచేశారు. మున్సిపల్ అనుమతి లేకుండా అనధికారంగా జరిగే ప్లాట్ల వ్యాపారాల్లో కొనుగోళ్ళు చేసే వారు నష్టపోతారని, లేఅవుట్ కాని వెంచర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. అక్రమలేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు గింజుపల్లి వెంకట్రామయ్య, పందుల రోశయ్య కూడా కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మనోహర్,రోశ్య, డిఇ శివకోటేశ్వరరావుపాల్గొన్నారు.



అక్రమ లేఅవుట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

# నలుగురి ప్రాణాలు తీసిన మద్యం మత్తు

## తాడిపత్రిలో ఘోర ప్రమాదం, చెట్టును ఢీకొన్న వాహనం



ప్రమాదంలో నుజ్జునుజ్జైన కారు

**తాడిపత్రి,ఆగస్టు5, ప్రభాతవార్త:** సెకండ్ హ్యాండ్ కారు కొన్న సందర్భంలో ఓ స్నేహితుడిస్తున్న విందుకు హాజరై తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు స్నేహితులు విగతజీవులైన సంఘటన అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం రావివెంకటాంపల్లి వద్ద శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. తాడిపత్రిలో వివిధ కాలనీలకు చెందిన నలుగురు స్నేహితులు మోహన్‌రెడ్డి, మధుసాగర్‌రెడ్డి,నరేష్,విష్ణు కలిసి అనంతపురం



ప్రమాదంలో మృతులు మోహన్‌రెడ్డి, మధుసాగర్‌రెడ్డి, విష్ణుచౌదరి, నరేష్‌రెడ్డి(ఫైల్)

వైపునున్న ఓ హోటల్‌లో విందు చేసుకునేందుకు వెళ్లారు. సెకండ్‌హ్యాండ్ కారు కొన్న సందర్భంగా ఓ స్నేహితుడు ఇచ్చిన పార్టీకి వీరందరూ హాజరై మద్యం సేవించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ పార్టీ నుంచి తాడిపత్రిలోని తమ ఇళ్లకు తిరిగి వస్తుండగా రావివెంకటాంపల్లి వద్దకు రాగానే వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీ కొట్టింది. దీంతో మోహన్‌రెడ్డి,నరేష్,విష్ణులు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. మధుసూదన్‌రెడ్డిని సవేరా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న డీఎస్పీ గంగయ్య, సీఐ నరేంద్రనాథ్‌రెడ్డి, ఎస్సై గౌస్ మహమ్మద్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయిన ముగ్గురి మృతదేహాలను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో వారి బంధువులు, పట్టణవాసులు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాగా వీరిలో మధుసూదన్‌రెడ్డికి మినహా తక్కిన వారికి వివాహం కాలేదు. టీచర్స్ కాలనీలో ఉంటున్న మోహన్‌రెడ్డి, శ్రీనివాసపురంలో ఉంటున్న మధుసూదన్‌రెడ్డిలు వడ్డీల వ్యాపారం నిర్వహిస్తూ జీవనం సాగించేవారు. వీరిద్దరూ కోటీశ్వరుల స్థాయికి ఎదిగినట్లు తెలుస్తోంది. ఇక కడపరోడ్డులోని విల్లాలో నివసిస్తున్న విష్ణు బీటెక్ పూర్తి చేసుకొని ఉద్యోగవేటలో ఉన్నట్లు సమాచారం. మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు, కౌన్సిలర్ కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిలు ఆసుపత్రికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒకే సంఘటనలో నలుగురు తాడిపత్రి వాసులు ప్రాణాలు కోల్పోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కష్టపడి పనిచేద్దాం, భావితరాలకు బంగారు బాట వేద్దాం

## జగన్ గెలిస్తే రాష్ట్రం అధోగతిపాలే

## వైఎస్సార్సీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్న పోలీసులు

## నెల్లూరు పర్యటనలో చంద్రబాబు

**నెల్లూరు వైద్యం, ఆగష్టు 5 ప్రభాతవార్త:** జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల భవిష్యత్తు అయోమయ పరిస్థితిలలోకి వెళ్లిందని భావితరాలకు బంగారు బాట వేయాలంటే అందరం కలిసి కట్టుగా పనిచేస్తు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొని రావాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పేర్కొన్నారు.శనివారం ఆయన నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా రూరల్ నియోజకవర్గంలోని కసూర్తి దేవి గార్డన్స్‌లో ఏర్పాటు చేసిన చర్చా వేదిక కార్యక్రమానికి 5 గంటలు ఆలస్యంగా చేరుకున్నారు.దీంతో జరగాల్సిన చర్చావేదికను ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు నేతలు పేర్కొన్నారు.వాయిదా వేసుకున్న తరుణంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు కోరిక మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులతో గ్రీట్ అండ్ మీట్ కార్యక్రమంలో చంద్రబాబునాయుడు మాట్లాడుతు మరోసారి జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలతోపాటు రాష్ట్ర భవిష్యత్తు కూడా అందకారంలోకి వెళ్లిపోతుందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. అనేక మంది ప్రజలనే కాక టిడిపి నాయకులను,కార్యకర్తలను తప్పుడు కేసులలో వైకాపానేతలు ఇరికిస్తున్నారని తిరిగి వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటున్నట్లు నటిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలోని యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా చేస్తు వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు.వైసిపి నాయకులు ప్రజలపై చూపే ప్రేమ ప్రేమకాదని కేవలం వారి రాజకీయ అవసరాలకోసమే వాడుకుంటున్నారని అన్నారు.వైసిపి ప్రభుత్వానికి కొంతమంది స్వార్ధపరులైన పోలీస్ ఉన్నతాధికారుల చేతులలో అమాయకపు పోలీసులు బలౌతున్నారని అన్నారు.కొంతమంది పోలీసు అధికారులు తమ స్వలాభం కోసం వైసిపి నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆపోలీసులను వైసిపి నేతలు పావులుగా వాడుకుంటు టిడిపి నాయకులు,కార్యకర్తలపై ఉసిగొలుపుతు వారిపై కేసులు పెట్టిస్తు బలిపశువులు చేస్తున్నారని అన్నారు. అవినీతి పోలీసు ఉన్నతాధికారుల అసల స్వరూపాన్ని కిందిస్థాయి పోలీసులు అర్థం చేసుకొని వారి విధులను నిబద్దత, నిజాయితీగా నిర్వహించాలని అన్నారు. అలా కాకుండా తప్పుడు విధానాలకు అలవాటు పడితే తమ నాయకులు,కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తే రానన్న రోజులలో ప్రతి అధికారి శిక్ష అనుభవించిక తప్పదని అన్నారు. నెల్లూరు జిల్లాలో 10కి 10 ఎమ్మెల్యే సీట్లను టిడిపిఅభ్యర్థులు గెలిచేలా ప్రతి కార్యకర్త నాయకుడు నేటి నుండే కష్టపడి ప్రజలలోకి వెళ్లి వైకాపా అసమర్ధ పాలనను టిడిపి ఇటీవల ప్రకటించిన మిని మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించాలని అదేశించారు.ఈ గ్రీన్ అండ్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్నందుకు కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,పొంగూరు నారాయణ, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ నాయకులు,కార్యకర్తలున్నారు.



యుక్తా సత్యప్రసాద్‌కు సంస్కృతి పురస్కారమందిస్తున్న సుప్రీంకోర్టు మాజీ సిజె ఎన్వీరమణ, కిషన్‌రావు, బుద్ధప్రసాద్ తదితరులు

# నిధులు ఇవ్వకపోవడంతో సర్పంచ్‌లు ఆత్మహత్య

## శాసనసభా పక్ష నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఆగస్టు 5 , ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పంచాయితీలో చేసిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని కాంగ్రెస్ పక్ష నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. పల్లె, పట్టణ ప్రగతిపై శాసనసభలో శనివారం జరిగిన చర్చలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిధులను మళ్లిస్తోందని, అదే సమయంలో పంచాయితీల్లో చేసిన పనులకు బిల్లులు విడుదల చేయడం లేదన్నారు. పంచాయతీల్లో చేపట్టిన పనులకు అప్పులు చేసి సర్పంచ్‌లు వాటిని పూర్తి చేస్తున్నారని చెప్పారు. అయితే వాటికి నిధులు విడుదల చేయకపోవడంతో అప్పుల పాలై ఆర్థిక సమస్యలతో మానశిక వ్యధతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పలు సంఘటనలను గుర్చి సభ



దృష్టికి తీసుకువచ్చారు. మరికొందరు ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిన వాటిని ఉదహరించారు. అలాగే వివిధ పనులకు ప్రభుత్వ, భూస్వాముల భూములను తీసుకోకుండా బలహీనవర్గాల వారి భూములను లాక్కోవడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అదేవిధంగా పంచాయితీలకు కేంద్రం ఇస్తున్న నిధులను కరెంటు బిల్లులు తదితర వాటికి మళ్లిస్తున్నారని ఇది కరెక్ట్ కాదన్నారు. పంచాయితీలను ఇబ్బంది పెట్టకుండా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణ ప్రగతి అంటున్నారని, ట్రాక్టర్ల డ్రైవర్లకు కూడా జీతాలు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. కేంద్ర నిధుల విడుదల విషయమై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేయాలని సూచించారు. పట్టణాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. ప్రధానంగా హైదరాబాద్ నగరానికి ఇతర ప్రాంతాల నుండి ఉపాధికై వస్తుంటారని తెలిపారు. హైదరాబాద్‌ను డల్లాస్‌లా మార్చుతామని ప్రభుత్వం అంటోందని, ఉపాధి అవకాశాలపై దృష్టిసారించడం లేదని చెప్పారు. ఏం చేసినా కాంగ్రెస్ హాయంలోనే చేశారని తెలిపారు. తమ హాయంలో ప్రధానంగా హైదరాబాద్‌లో వివిధ సంస్థలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించామని, అలాగే నగరానిన అభివృద్ధి చేశామని వివరించారు. కానీ హైదరాబాద్‌ను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిందని చెప్పుకోవడం సరికాదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధి మీ వల్ల కాదని, మా వల్ల అని తెలిపారు. అవుటర్ రింగ్ రోడ్‌ను 30 ఏళ్లకు ఒక ప్రైవేటు కంపెనీకి దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్‌కు ఉపయోపడే పనులు చేయకుండా వచ్చే 30 ఏళ్ల ఆదాయాన్ని ఇప్పుడే వసూలు చేస్తే వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే కాంగ్రెస్‌కు ఆదాయం ఎలా వస్తుందని నిలదీశారు. అంతేకాకుండా హైదరాబాద్ లో ఆదాయం పెరుగుతోందని, దాన్ని ప్రభుత్వానికి దక్కనీయకుండా ప్రైవేటు సంస్థకు అప్పగించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పల్లె, పట్టణ ప్రగతిపై వాడివేడి చర్చ

**హైదరాబాద్, ఆగస్టు 5 , ప్రభాతవార్త:** పల్లె, పట్టణ ప్రగతిపై శాసనసభలో వాడీ వేడీగా చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య మాటల తూటాలు పేలాయి. పల్లె, పట్టణ ప్రగతిపై శాసనసభలో శనివారం స్వల్పకాలిక చర్చ జరిగింది. ఇందులో కాంగ్రెస్ పక్ష నేత భట్టి విక్రమార్క మాట్లాడుతుండగా పలుమార్లు మంత్రులు, అధికారపక్ష సభ్యులు అడ్డు తగలడంతో వారి మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. భట్టి మాట్లాడుతూ పంచాయితీలకు నిధులు ఇవ్వకపోవడంతో అప్పులు చేసి పెట్టిన సొమ్ము రాక పలువురు సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రస్తావించారు. ఇందుకు రాష్ట్రంలో పలువురు సర్పంచ్‌లు మృతి చెందిన సంఘటనలను ఉదహరించారు. దీనిపై సభలో అధికార పార్టీ సభ్యులు నినాదాలు చేశారు. శాసనసభా వ్యవహార మంత్రి ప్రశాంతరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ సభ్యులపై వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ తమ ప్రభుత్వంపై అబద్దపు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కొన్ని పేపర్లు రాసినవాటని తెచ్చి వాటిపై మాట్లాడటం బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకునికి సరికాదన్నారు. ప్రతిపక్ష నాయకుని పాత్రా అది అని నిలదీశారు. భట్టి మాట్లాడుతూ నిధులు విడుదల చేయకపోవడంతో సర్పంచ్‌ల మానసిక వ్యధను సభ దృష్టికి తీసుకువస్తుండగా అడ్డు తగలడంన సరికాదన్నారు. దీనికి మరో మంత్రి దయాకర్‌రావు స్పందిస్తూ తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇతర రాష్ట్రాల్లో పంచాయితీలు అస్తవ్యస్థంగా ఉన్నాయని, తెలంగాణలో నెంబవర్ వన్‌గా అభివృద్ధి జరిగిందని చెప్పారు. తాము ఇచ్చిన ట్రాక్టర్ల ద్వారా ఒక్కో సర్పంచ్ 25 లక్షల రూపాయల వరకూ సంపాదించి వాటితో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. పంచాయితీలను నాశనం చేసింది కాంగ్రెస్ కదా అని నిలదీశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేల బాలకృష్ణ మాట్లాడుతూ శవాలను రాజకీయం చేస్తూ నీచ చరిత్ర కాంగ్రెస్‌దన్నారు. తమ పరిధిలోని సర్పంచ్ అనారోగ్య పరంగా మృతి చెందారని, వైద్యానికి తాను లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం చేశానని చెప్పారు. దాన్ని పంచాయితీలకు నిధులు విడుదల చేయకపోవడంతోనే ఆత్మహత్య చేసుకున్నారని చెప్పడం శవాలను కూడా రాజకీయం చేయడమేనని, ఇది సంస్కారం అనిపించుకోదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హాయంలో పల్లె కన్నీరు పెట్టిందని చెప్పారు. మరోసారి మంత్రి ప్రశాంతరెడ్డి మాట్లాడుతూ సభను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. భట్టి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శావాల మీద రాజకీయం చేయడం కాంగ్రెస్‌కు ఎంత మాత్రం మంచిదికాని తెలిపారు. నిధులు లేక సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, సభకు క్షమాపణ చెప్పాల్సిందేనని పట్టుపట్టారు. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ లేని వాటిని, సత్యదూరమైన అంశాలను ప్రస్తావించడం సరికాదని మందలించారు. సర్పంచ్లపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సూచించారు. భట్టి మళ్లీ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా మృతి చెందారని అంగీకరించడాన్ని తాను స్వాగతిస్తున్నానని, తాను కూడా అదే విషయాన్ని చెప్పానని అన్నారు. పత్రికల్లో వచ్చిన సమాచారం ఆధారంగా తాను సభ దృష్టికి తీసుకువచ్చానని, అవి తప్పయితే వాటిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారనో చెప్పితే తన వ్యాఖ్యలను వెనుక్కి తీసుకుంటానని సవాల్ చేశారు. మరో మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జోక్యం చేసుకుని పాదయాత్ర చేసి అలసిపోయిన భట్టి ఏదో ఏదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య క్లారిటీ లేదని, నిధులు ఇవ్వడం లేదంటారు, మళ్లీ పనుల కోసం భూములు తీసుకుంటున్నారని మీరే అంటున్నారని నిలదీశారు. గాంధీ భవన్‌లో మీమీద గోతులు తవ్వుతున్నారు చూసుకోండని అన్నారు.

**పత్రికా కథనాలను ప్రస్తావించిన భట్టి**

**క్షమాపణ చెప్పాలన్న మంత్రులు**

# హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించనున్న కెసిఆర్

## అబద్ధపు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలి

## అసెంబ్లీలో ఎమ్మెల్యే వివేకానంద్



**హైదరాబాద్ (దుండిగల్), ఆగస్టు 5, ప్రభాతవార్త :** ప్రజాశీర్వాదంతో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కెసిఆర్ చరిత్ర సృష్టించబోతున్నారని ఎమ్మెల్యే వివేకానంద్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మౌళిక సదుపాయాల కల్పన, పల్లెప్రగతి, పట్టణప్రగతి ఫలితా లపైన చర్చలో భాగంగా ఆయన అసెంబ్లీలో ప్రసంగించారు. ఉద్యమ నాయ కుడు, ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రంలో నిరంతరంగా విద్యుత్ సరఫరా, ఇంటింటికి మంచినీరు, గ్లోబల్‌సిటీ అయిన హైదరాబాద్ నగరంలో 10 లక్షల సిసి కెమెరాలు, రూ,3866 కోట్లతో సివరేజ్‌ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకొని హైదరాబాద్ నగరం దేశం లోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. మంత్రి కెటిఆర్ నాయకత్వంలో పెట్టుబడుల విషయంలో హైదరాబాద్ గ్లోబల్‌సిటీగా రూపాంతరం చెంది ప్రపం చంతో పోటీపడే స్థాయికి చేరిందన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ నుండి జెఎన్‌టియు వరకు ఫ్లైఓవర్ నిర్మాణాం చేసి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని ప్రతిపక్షపార్టీలు రాజకీయ మనుగడ కోసం చేసే అబద్ధపు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# 'గిరిజన బంధు' అమలు చేస్తాం

## పోడు వ్యవసాయ భూములకు

## రూ. 714 కోట్లు 'రైతుబంధు' మంజూరు

## ఎమ్మెల్సీ కవిత లఘుచర్చపై మంత్రి సత్యవతిరాథోడ్

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** గిరిజన సామాజిక ఆర్థిక అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కట్టుబడి వున్నారనీ గిరిజనబంధు' పథకంను అమలు చేస్తామని గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రకటించారు. శనివారం శాసనసమండలిలో గిరిజన సంక్షేమం, పోడుభూములపై అధికారపార్టీకి చెందిన సభ్యురాలు కల్వకుంట్ల కవిత లఘు చర్చను లేవనెత్తగా గిరిజన శాఖ మంత్రి సమాధానం చెబుతూ రాష్ట్రంలో గిరిజనులు పోడు సాగు చేసుకుం టున్న నాలుగు లక్షల ఎకరాలకు పైగా భూమికి యాజ మాన్యం హక్కులు కలిపించామని, అంతే కాదు 714 కోట్ల రైతు బంధు కూడా విడుదల చేశామని సత్యవతి రాథోడ్ తెలిపారు.ఆయా భూములకు త్రీఫేజ్ కరెంటు ఇవ్వడానికి వీలుగా 123 కోట్ల రూపాయలు కూడా మంజూరు చేశామని మంత్రి చెప్పారు గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కలిపిస్తూ జివో 33 ను ముఖ్యమంత్రి జారీ చేశారని ఆమె తెలిపారు. పోడుభూముల ఉద్యమంలో 11902 కేసులు నమోదైనాయని డిఎఫ్ఓ పరిధిలో వున్నవి ఎతత్తివేశామని 5399 గిరిజనులపై ఉన్న కేసులు కోర్టులో ఉన్నందున ఇపుడే వాటిని ఎత్తివేయడం సాధ్యంకాదని కేసులు దశలవారిగా విరమించుకుంటామని ఆమె తెలిపారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ 2017లో తెలంగాణ ప్రభుత్వం



గిరిజనులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలనేచట్టంచేసి ఆచరణలో పెట్టిందని, ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో గిరిజనులు ఆర్థికంగా సామాజికంగా న్యాయం పొందుతున్నారని పోడుభూములపై యాజమాన్య హక్కు కలిపించడమే దీనికి ప్రబల ఉదాహరణగా పేర్కొన్నారు.రూ. 22 కోట్లతో సేవాలాల్ భవనం హైదరాబాద్‌లో కట్టారని, కొమురంభీం పేరుతో జోడోఘాట్ అభివృద్ధి చేశారని స్తోత్కర్షలు చెప్పుకున్నారు. గిరిజన యువతులకు కళ్యాణలక్ష్మీ పథకం కింద 1336 కోట్ల రూపాయలు పంపిణీ చేసింది కెసిఆర్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరాకు 341 కోట్లు ఖర్చు చేసినట్లు ఆమె తెలిపారు. మీర్జా రియాజుల్‌హసన్ ఎఫెండీ మాట్లాడుతూ 3146 గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా వ్యవస్థీకరణచేసి వారి గ్రామాల్లో వారే పాలన చేసుకొనే అవకాశం కల్పించారని తెలిపారు.

# హరితహారానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు

## ● మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నార. హరితవనాల పెంపుపై శాసనసభలో ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, కోరుకంటి చందర్, సైదిరెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రిస సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం విజవంతంగా కొనసాగుతుందన్నారు. ఎనిమిది సంవత్సరాలలో రాష్ట్రంలో అటవీ విస్తీర్ణంలో గణనీయంగా పెరిగిందన్నారు. 2015 నుంచి 2021 వరకు తెలంగాణ రాష్ట్రంలో 7.7శాతం పచ్చదనం పెరిగినట్లు ఫారెస్టు సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించిందన్నారు. 1721 చదరపు కిలోమీటర్ల



4,25,259 ఎకరాలు, పచ్చదనంలో సంచిత పెరుగుదల ఉందన్నారు. హరితహారం కార్యక్రమం ద్వారా 284 కోట్ల మొక్కలను నాటామని 13.44 లక్షల ఎకరాలలో అంతరించిపోయిన అడవులను పునరుజ్జీవింప చేశామన్నారు.

పచ్చదనం పెంపులో భాగంగా హరిత బడ్జెట్, హరిత నిధిలాంటి అనేక వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 283.82కోట్లు ఖర్చు చేయగా, హరితహారం నిర్వహణ కోసం ఇప్పటి వరకు రూ.11,095కోట్లు, బ్లాంక్ ప్లాంటేషన్ 2.03లక్షల ఎకరాలు పూర్తిచేసామన్నారు. క్షిణించిన అటవీ ప్రాంతాల చుట్టు కందకాలను 10,980 కిలో మీటర్లు తవ్వకాలు చేసినట్లు, రహదారి వనాలు 8206 కిలోమీటర్లు, పట్టణ ప్రాంత అటవీ ఉద్యానవనాలు అర్బన్ ఫారెస్టు పార్కులు 109, ప్రజలకు 73 పార్కులు అందుబాటులో వచ్చాయన్నారు. రాష్ట్రంలో 164 హరితవనాలు ఉండగా, 1.71లక్షల ఎకరాలు పురోగతి సాధించాయని, 1.16కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 14,864 నర్సరీలు ఏర్పాటు చేయగా, వాటిలో 30.29కోట్ల మొక్కలను పెంచగా, 2023 సీజన్‌లో 11.29కోట్ల మొక్కలను నాటే లక్ష్యంగా ఉండే 9.02కోట్లు నాటినట్లు, 2024లో 20.02 మొక్కలను నాటే లక్ష్యాన్ని విధించుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

# 12న సిపిఎస్ చలో హైదరాబాద్

## ఒపిఎస్ అమలు కోసం కొనసాగుతున్న ఉద్యమం

**హైదరాబాద్, ఆగస్టు 5 , ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంట్రీబ్యూటరీ పెన్షనన స్కీమ్(సీపీఎస్)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ చేపట్టిన చలో హైదరాబాద్‌కు హైకోర్టు ఉద్యోగులు తమ సంపూర్ణ మద్ధతును ప్రకటించారని సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్ తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్(ఓపీఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు. ఇటీవల 16 రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల గుండా పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రతో రాష్ట్రంలోని సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగులు ఏకమై ఒకే అంశం సీపీఎస్‌ను రద్దు పాత పెన్షన్ పునరుద్ధరణ కల్పించాలని, అభీ నహితో కభీ నహి నినాదంతో ఏకమయ్యారని తెలిపారు.



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

# తెలుగు భాష, సంస్కృతి విస్తృతికి జాతీయస్థాయి విశ్వవిద్యాలయం అవసరం

**● సుప్రీంకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి ఎన్‌వి రమణ ● లండన్ యుక్తా వ్యవస్థాపక ఛైర్మన్ కిల్లి సత్యప్రసాద్‌కు తెలుగు విశ్వవిద్యాలయ సంస్కృతి పురస్కార ప్రదానం**

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 5, ప్రభాతవార్త :** దేశంలో సంస్కృతం, హిందీ, పాశ్చాత్య భాషలకు కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పడినట్లుగా తెలుగుభాష, సంస్కృతిని విస్తృతస్థాయిలో భవిష్యత్ తరాలకు అందించడానికి జాతీయస్థాయిలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారతదేశ సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డా. ఎన్వీ రమణ అన్నారు. ప్రస్తుత పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆశించిన స్థాయిలో లేదని, త్వరలో బాచుపల్లిలో వందెకరాల విస్తీర్ణంలో ఏర్పాటు కాబోతున్న తెలుగు విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా మార్చాల్సి ఉందని, తెలుగుభాషపై మక్కువ కలిగి భాషకు ఎనలేని కృషిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తగిన చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం హైదరాబాద్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన మండలి వెంకట కృష్ణారావు పేరున మండలి బుద్ధప్రసాద్ విశ్వవిద్యాలయంలో నెలకొల్పిన సంస్కృతి పురస్కార ప్రదానోత్సవం 2023 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ డా. నూతనపాటి వెంకటరమణ విశిష్ట అతిథులు బి.వినోద్‌కుమార్, డా. మండలి బుద్ధప్రసాద్, డా. గుజ్జుల రవీంద్ర తదితరులతో కలిసి యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు అసోసియేషన్ (యుక్తా) లండన్ వ్యవస్థాపూక ఛైర్మన్ కిల్లి సత్యప్రసాద్‌ను ఘనంగా సత్కరించి తెలుగు విశ్వవిద్యాలయ సంస్కృతి పురస్కారం ప్రదానం చేసి ప్రసంగించారు. మనిషికి భాష, సంస్కృతి మూలమని, అవిలేనిదే మనుగడలేదని, భాష, చరిత్ర, సంస్కృతి కోసం కృషిచేసిన పాలకులను జాతి ఎన్నడూ మరువరాదని, వృత్తిధర్మంలో తనకురాని గుర్తింపు వివిధ వేదికలపై తెలుగుభాష పరిరక్షణకు మాట్లాడిన సందర్భంలో విశేషంగా వచ్చిందంటూ విదేశాలలోని తెలుగువారికి వివిధ సాంకేతిక మాధ్యమాల ద్వారా తెలుగుభాషను నేర్పించాల్సిన అవసరం ఉందని జస్టిస్ రమణ స్పష్టం చేశారు.

# అన్ని గురుకులాల్లో ఏకరూప పాలన అమలు చేయాలి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**హైదరాబాద్(ధర్నాచౌక్), ఆగస్టు 5, ప్రభాతవార్త:** అన్ని గురుకులాల్లో ఏకరూప పాలన అమలుచేయాలని, గురుకులాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. నర్సిరెడ్డి మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో అత్యున్నత ఫలితాలు సాధిస్తున్న గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులపై మానసిక వత్తిడి తగ్గించాలన్నారు. మూడు రోజులుగా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, కానీ సమావేశాల్లో విద్యారంగంపై ఇంత వరకు చర్చ జరగలేదని తెలిపారు. కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, తాత్కాలిక ఉపాధ్యాయులకు బేసిక్‌పే చెల్లించాలని, బిసి గురుకుల పాఠశాలల సమయాలను ఇతర సొసైటీలతో సమానంగా మార్చాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ధర్నాకు హాజరై సంఘీభావం తెలిపారు. గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ అన్ని గురుకులాలకు కామన్ డైరెక్టరేట్ ఏర్పాటుచేయాలన్నారు. ఈ మహాధర్నాలో సీఐటియూ నాయకులు డి.జి.నరసింహారావు, టీఎస్ యూటీఎఫ్ నాయకులు టి.లక్ష్మారెడ్డి, సింహాచలం, పి.మాణిక్‌రెడ్డి, గురుకులాల ప్రతినిధులు ఎస్.శ్రీజన, ఎన్.రజశ్రీ వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన గురుకుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




తూర్పుగోదావరి, కాకినాడ

డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం ఆగస్టు 6 2023


# చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదు : సోమసుందర్

**అమలాపురం, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** చరిత్ర తెలుసుకోకుండా మణిపూర్ గురించి ప్రచారాలు చేయడం సరికాదని ప్రముఖ వామపక్షవాది ఐజేయు జనరల్ సెక్రెటరీ డి సోమ సుందర్ పేర్కొన్నారు.సిపిఐ సైదాంతిక రాజకీయ శిక్షణ తరగతులు స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగాయి.శనివారం జరిగిన శిక్షణ తరగతుల్లో పాల్గొన్న సోమసుందర్ భారతదేశ చరిత్ర సాంస్కృతిపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతమంది ఉంటేనే భారతదేశం ఏర్పడిందని, కోట్లాది మంది సమూహమే భారతదేశం అని, 560 సంవస్థాలు కలిస్తేనే ఈ దేశం ఏర్పడిందన్నారు. మణిపూర్, జమ్మూ కాశ్మీర్ స్వదేశీ సంస్థానంలో ఉండేవని, ఒక ప్రత్యేక దేశం కావాలని తుపాకులు పట్టి నాగాలు కూడా పోరాటం చేశారని ఆయన వివరించారు. మనిషి పుట్టుక పరిస్థితులు, నైసర్గిక పరిస్థితులు, వాతావరణంలో బట్టి వృత్తులు నిర్ధారించుకుంటారని దేశంలో 1700 బాషలు ఉన్నాయని తెలియజేశారు. మధ్యయుగాల్లో జరిగిన యుద్ధాలకి మతాలకి సంబంధం లేదని రాజ్యం కోసమే యుద్ధాలు జరిగాయని ఆయన వెల్లడించారు. హిదూ సామ్రాజ్యాన్ని విస్తరించారని చెప్పుకునే శివాజీ మంత్రివర్గంలో కూడా 8 మంది ముఖ్య పోర్టు పోలియో ముస్లిం వర్గానికి చెందిన వారు ఉన్నారని చివరకు శివాజీని హత్య చేసేందుకు వచ్చిన వాడు హిందువని రక్షించడానికి అడ్డుపడిన వాడు ముస్లిమని సోమసుందరం వివరించారు. ఆలయాల ధ్వంసానికి ఆస్తులు దోచుకోవడానికి కొంత కారణంగా ఆయన వివరించారు. ఆదిమయ మతం కూడా ఉందని 10 కోట్ల మంది ఆచరించే వారు ఉన్నారన్నారు. ఆదిమానవుడు నుంచి సంస్కృతి సాంప్రదాయం అనాదిగా వస్తుందని విశదీకరించారు. రెండు రోజుల శిక్షణా తరగతులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సత్తిబాబు ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జే.ఏసురాజు, చెలికాని స్టాలిన్, దేవా రాజేంద్రప్రసాద్, గోసంగి బోస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుంది : మంత్రులు సిహెచ్ శ్రీనివాసవేణుగోపాలకృష్ణ, తానేటి వనిత



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** నియోజక వర్గ అభివృద్ధి, సమీక్ష సమావేశం సానుకూల దృక్పథంతో అందరి అభిప్రాయాలు తీసుకుని సమగ్ర కార్యాచరణకు వేదిక కావాలని జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర వెనుకబడిన సంక్షేమం, సమాచార పౌర సంబంధాల & సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో రాజమహేంద్రవరం గ్రామీణ నియోజక వర్గ అభివృద్ధి మరియు సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 11 అంశాల అజెండా అంశాలుగా ఉపాధిహామీ, ప్రాధాన్యత భవనాలు, విద్య, హౌసింగ్, ఇండ్ల స్థలాలు, ఏపి టిడ్కో, వ్యవసాయ అనుబంధ రంగాలు, జలవనరులు, వైద్య ఆరోగ్యం, ఆర్డబ్ల్యూఎస్, పౌర సరఫరాల శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో అర్భికెలు, గ్రామ సచివాలయాలు, వైయస్సార్ ఆరోగ్య కేంద్రాలు పూర్తి అయిన భవనాలు, హ్యాండెడ్ ఓవర్ చేసిన వాటి వివరాలు మేరకు సమీక్ష చేస్తూ, పూర్తి కానీ భవనాల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించామన్నారు. సిఎం ఒక మంచి ఆలోచనతో సచివాలయ వ్యవస్థ తీసుకుని రావడం ద్వారా గత 4 సంవత్సరాలుగా అందించిన సేవలు, పూర్తి చేయవలసిన పనులపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశనం చేశామన్నారు. ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, అందులో భాగంగా తహశీల్దార్లు, ఎంపీడీఓ లు సమన్వ యం చేస్తూ, హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించాలని అన్నారు. ఇంకా అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు కేటాయించి నిర్మాణ వేగవంతం చేశామన్నారు. ఇదే సమయంలో ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టే దిశలో సచివాలయం ఇంజనీరింగ్ సహాయకులతో సమీక్ష నిర్వహించాలన్నారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టడానికి నగదు తీసు కుని పనులు పూర్తి చెయ్యని వారిపై కేసులు నమోదు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్కూల్‌లో చేపడుతున్న నాడు నేడు పనులపై (మిగతా 8వ పేజీలో)

# మహిళల అభివృద్ధి టీడీపీ లక్ష్యం - ఇబ్బందులు పెట్టడం వైసీపీ ప్రభుత్వ విధానం : టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు



**కొత్తపేట, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుంటే, మహిళలను ఈ వైసీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తోందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు విమర్శించారు. కొత్తపేట మండలం పలివెల గ్రామంలో శనివారం భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆధ్వర్యంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. మహిళలతో కలసి ఇంటింటికీ వెళ్లి మహాశక్తి పథకాలను వివరించారు. ఈసందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ డ్వాక్రా, స్వశక్తి, ఇప్పుడు మహాశక్తి వంటి పథకాలతో మహిళాభివృద్ధికి చంద్రబాబు కృషి చేస్తుంటే ఇదే పలివెల గ్రామంలో వైసీపీ ప్రభుత్వం పల్నాటి రామలక్ష్మి అనే మహిళ ఇంటిని కూల్చి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న దళిత సర్పంచ్‌ని ఇబ్బంది పెడుతున్నారని, ప్రజా అవసరాలకు రోడ్డు వేస్తుంటే అధికార మధంతో అడ్డంకులు సృష్టించారని, అక్రమ కేసులు పెట్టి చిత్రహింసలకు గురి చేసారని ధ్వజమెత్తారు. గ్రామానికి చెందిన పిల్లల చదువులకు, పెళ్ళిళ్ళకు అవసరమై భూములు అమ్ముకోవడానికి గాని, రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి గాని వీలు లేకుండా గ్రామ కంఠంలో ఉండటం వల్ల ఒక్క రిజిస్ట్రేషన్ కూడా అవ్వక పలివెల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, పాలకులకు దోచుకోవడం తప్ప ప్రజల కష్టాలు పట్టవని బండారు ఎద్దేవా చేశారు. గ్రామ ప్రజలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని సత్యానందరావు హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టే మహాశక్తి పథకాలతో మహిళల దశ మారనుందని భరోసా ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం, ఇంటింటికి కుళాయి, తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి వంటి పథకాలతో రాబోయే రోజుల్లో పలివెల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదిత్య ప్రొఫెసర్ వీరాంజనేయులుకు డాక్టరేట్



**గండేపల్లి, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ (అటానమస్) కళాశాలనందు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఐత వీరాంజనేయులుకి "ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు" నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (డాక్టరేట్) పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు. డా.వి. చిత్తరంజన్ దాస్ నేతృత్వంలో ఐత వీరాంజనేయులు సమర్పించిన శీర్షిక "ఎ జెడ్ 31/ ఎస్.ఐ.సి/ గ్రాఫిటీ రీన్‌ఫోర్స్ మెటల్ మ్యాట్రిక్స్ హైబ్రిడ్ మిశ్రమాలపై ఫాబ్రికేషన్, క్యారెక్టరైజేషన్, ట్రైబోలాజికల్ అధ్యయనాలు" అనే అంశం పై థీసిస్ సమర్పించినందుకు గాను ఈ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డా.ఐత వీరాంజనేయులు తన జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా.ఎన్.శేషారెడ్డి, వైస్ చైర్మన్ డా.ఎన్.సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ & ప్రిన్సిపాల్ డా.ఎమ్. శ్రీనివాస రెడ్డి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.ప్రీతమ్ కుమార్ దాస్, వివిధ విభాగాధిపతులు, మరియు మెకానికల్ స్టాఫ్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ తదితరులు అభినందనలు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట

## - మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి



**కాకినాడ రూరల్, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేశారని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, తెలుగు దేశం పార్టీ శ్రేణులు, మహిళ కార్యకర్తలతో కలిసి శనివారం భవిష్యత్తుకు గ్యారెంటీ – మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా వస్తున్నా మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి 22వ రోజు కార్యక్రమం వలసపాకల గ్రామం గొల్లపేట యాదవ కమ్యూనిటీ హాల్ నుంచి ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి, టీడీపీ అధికారంలోకి వస్తే, మహిళలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవరత్నాలు పేరుతో రాష్ట్ర ప్రజలను జగన్ మోసగిస్తున్నారని, రాష్ట్రంలో మహిళలపై అరాచకాలు ఎక్కువయ్యాయని, టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు అన్ని విధాలా మేలు జరుగుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చేసి వారిని చైతన్యపరచిన ఘనత టీడీపీదే నన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో ద్వారా సమాజంలో పురుషులతోపాటు సమాన అవకాశాలు కల్పించి మహిళా సాధికారతకు పెద్దపీట వేశారన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటింటికి తాగునీరు సరఫరా, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా చదివే పిల్లలు ఎందరున్నా ఒకొక్కరికి రూ.15 వేలు నగదును తల్లి ఖాతాకు జమ చేస్తారని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మహిళలు తెలుగుదేశం పార్టీ పక్షాన నిలిచి చంద్రబాబును అధికారంలోకి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కర్రి వెంకట్రాజు, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మట్టా ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు బుంగా సింహాద్రి, తాతపూడి రామకృష్ణ, కొల్లుబోయిన సూరిబాబు, కొల్లుబోయిన అచ్యుత్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కేశబోయిన ఏడుకొండలు, పాలిక ఉషారాణి, పలివెల త్రిమూర్తులు గాయత్రి, పిల్లి అప్పారావు, పిల్లి రామకృష్ణ, బాదం వరలక్ష్మీ, లోవరాజు, బొజ్జ భవాని సాంబశివరావు, గుత్తుల లక్ష్మీ, గొర్రెపూడి ఎంపిటిసి యనమదల వెంకటలక్ష్మి దొరబాబు, పెంకే వీరబాబు, యాళ్ల రాజా అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసి చూపిస్తున్న ప్రభుత్వం

## - జల్ జీవన్ మిషన్ త్రాగునీటి ట్యాంకు ప్రారంభం : ఎమ్మెల్యే దొరబాబు



**యు.కొత్తపల్లి, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** అభివృద్ధిని ప్రభుత్వం చేసి చూపిస్తున్నదని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మండల కేంద్రం కొత్తపల్లిలో శనివారం రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ద్వారా గత నాలుగేళ్ల నుంచి పొందిన లబ్ధిని వారికి వివరించారు. అనంతరం రూ.59.80 లక్షలతో నిర్మించిన మంచి నీటి ట్యాంకు, పైపులైను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం మానుకోవాలి అన్నారు. కార్యక్రమంలో సర్పంచి గవర భవాని, సచివాలయ కన్వీనర్ సానా నాగు, మండల సచివాలయాల కన్వీనర్ ఉమ్మడి జాన్, మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, ఎస్సీ ఎస్టీ డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బండి దావీదు, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ స్వామివారి ప్రాకార సేవ

## 108 స్వర్ణ పుష్పాలతో స్వామివారికి పూజలు

**శంఖవరం, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం శనివారం శ్రీ స్వామివారి వ్రతం దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. శనివారం తెల్లవారుజామున మూడు గంటలకు శ్రీ స్వామి అమ్మవార్లను మేల్కొల్పి పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం ఎనిమిది గంటలకు 108 బంగారు పుష్పములతో శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 10 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తిరుచి వాహనంపై ఆసీనులు గావించి వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల నామస్మరణ మధ్య, వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య, మంగళ వాయిద్యాలు నడుమ, ఆలయ



ప్రాంగణం చుట్టూ ముమ్మారు ప్రదక్షణ గావించారు. ఈ ప్రాకార సేవ కార్యక్రమంలో వేద పండితులు, భక్తులు, ఆలయ అర్చకుడు కంచి బొట్ల సాయిరాం, ఆలయ సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సీతారామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లు అందజేత





**కాకినాడ రూరల్, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** కరప మండలం గొర్రెపూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక గ్రామ పెద్దలు వైసిపి సీనియర్ నాయకులు చీకాల అప్పలరాజు చీకాల సుబ్బారావు ముందుగా రూరల్ శాసనసభ్యులు కన్నబాబును పూలమాలలతో దుశ్శాలువాలతో సన్మానించి గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందజేసిన పౌష్టికాహార కిట్లను అందించి తదుపరి గడపగడపకు తీసుకు వెళ్లి అక్క చెల్లెలు అన్నదమ్ములు పెద్ద ఎత్తున తరలి వచ్చి నీరాజనాలు పలుకుతూ మహిళలు మంగళహారతులు ఇస్తూ మళ్లీ మీరే రావాలి మీరే కావాలి అంటూ ఆశీస్సులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కానూరి, రమాదేవి హరిబాబు, పంచాయతీ సెక్రెటరీ, పబ్బినిడి, శ్రీనివాస్ వైసీపీ సీనియర్ నాయకులు ఊబ, కిషోర్ మండల స్థాయి అధికారులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్చకుల క్వార్టర్స్ నిర్మాణానికి విరాళం



**అమలాపురం, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** అమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న అర్చకులు వసతి గృహాల సముదాయానికి అమలాపురానికి చెందిన శ్రీసూర్యకుమారి ఏజెన్సీస్ అధినేత లక్కింశెట్టి సత్యనారాయణ మూర్తి, సూర్యకుమారి దంపతులు లక్ష ఐదువేల రూపాయల విరాళాన్ని ఆలయ చైర్ పర్సన్ దూడల విరీతదేవికి అందజేశారు. ఈసందర్భంగా చైర్పెర్సన్ విరీతదేవి మాట్లాడుతూ క్వార్టర్స్ నిర్మాణంలో దాతలు అందరూ భాగస్వామ్యం కావడం చాలా గొప్ప విషయమని ఆమె పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధికి లక్షలాది రూపాయలు విరాళాలు ఇస్తున్నారని అదే విధంగా ప్రత్యేకంగా లెక్కింశెట్టి సత్యనారాయణమూర్తి, సూర్యకుమారి దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు యెండూరి రాఘవ నాగేశ్వరరావు, దునబోయిన బుజ్జి, ముంగర ప్రసాద్,పట్టణ వైస్సార్సీపీ యువత అధ్యక్షులు దూడల ఫణి, ఈఓ దూనబోయిన సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యా సంస్థల్లో నమోదుకు చర్యలు

### మండల అభివృద్ధి అధికారి కృష్ణమోహన్

**అల్లవరం, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** అల్లవరం మండల పరిషత్ కార్యాలయంలో 5-18 సంవత్సరాలు పిల్లలందరూ ప్రభుత్వ లేదా ప్రైవేట్ విద్యా సంస్థల్లో నమోదు అయ్యుండాలి అని అల్లవరం మండల అభివృద్ధి అధికారి కృష్ణమోహన్ అన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో వాలంటీర్స్ 5 నుండి 18 సంవత్సరాల వారిని గుర్తించి వారు ప్రభుత్వ లేదా ప్రైవేట్ విద్యా సంస్థల్లో నమోదు అయి ఉన్నారా లేదా అని అడిగి యాప్‌లో నమోదు చేయాలి. ప్రభుత్వ లేదా ప్రైవేట్ విద్యా సంస్థల్లో నమోదు కానివారిని గ్రామ సర్పంచ్ ఇతర పెద్దలతో కలిసి సంప్రదించి వారు ప్రభుత్వ లేదా ప్రైవేట్ విద్యా సంస్థల్లో చేరే విధంగా చర్యలు చేపట్టాలి. ఈ అంశాలపై మండలంలోని అందరు వెల్ఫేర్ అసిస్టెంట్స్‌కు శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణమోహన్, విద్యా శాఖ అధికారులు కిరణ్ బాబు, ఏడుకొండలు, ఏ ఎల్ ఎస్ కో ఆర్డినేటర్ రమేష్, వెల్ఫేర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు నియమ నిబంధనలు పాటించాలి



**సఖినేటిపల్లి, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** ప్రైవేట్ పాఠశాలలు విధిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఎంపిపి వీరా మల్లిఖార్జున రావు అన్నారు. ఆగస్ట్ 10న జరగనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంపిపి అధ్యక్షతన డాక్టర్ యూనిస్, ఎమ్ఈఓలు కిషోర్ కుమార్, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం మండల మానవ వనరుల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ప్రైవేటు పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి పిల్లవాడు చైల్డ్ ఇన్ఫోలో నమోదు అయ్యేటట్లు ప్రైవేటు పాఠశాలలు చర్యలు తీసుకోవాలని, ఆన్లైన్ అటెండెన్స్, మార్కుల నమోదును నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పిఎల్ఎన్ స్వామి, సిబ్బంది కరుణ, కిషోర్, రాజబాబు, ప్రశాంత్, మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవనం నిర్మాణం నిమిత్తం రూ. 6 లక్షలు నిధులు మంజూరు చేయాలని వినతి



**గోపాలపురం, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** దేవరపల్లిలో పాత ఈ సేవ కేంద్రం సమీపంలో గల క్షత్రియ సంఘం స్థలంలో కమ్యూనిటీ భవనం నిర్మాణం నిమిత్తం ఆరు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని శనివారం దేవరపల్లి ఎంపీపీ కె వి కె. దుర్గారావుకు క్షత్రియ సంఘ నాయకులు వినతి పత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చ రామ్ గోపాల్, దుగ్గిన గంగాధర్, దుగ్గిన ప్రసాద్, క్షత్రియ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి అమానుషం

**అయినవిల్లి, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై రాళ్ళ దాడి అమానుషమని అయినవిల్లి మండల తెలుగుదేశం పార్టీ తెలిపింది. చిత్తూరు జిల్లా, పుంగనూరులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు పర్యటిస్తుంటే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన అనుచరులుతో చంద్రబాబు కాన్వాయ్ పై రాళ్ళదాడి చేయించడం అత్యంత హేయమైన చర్యని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాసరావు అన్నారు.చంద్రబాబు కాన్వాయ్‌పై కొంతమంది రాళ్ళు దాడికి దిగడంతో మండల కేంద్రమైన ముక్తేశ్వరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆపార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడుకి వస్తున్న ప్రజాధరణను వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని అన్నారు. నందిగామలో కరెంటు తీసేసి రాళ్లు వేయించడాన్ని బట్టి చూస్తే జగన్ ఎంతగా భయపడుతున్నాడో



ఇట్టే అర్థమవుతుందని తెలిపారు. సైకో పోవాలి - సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యశ్వరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుడుపూడి దుర్గారావు, బిక్కిన బాబీ, పెనుమాత్స సూరిబాబు రాజు, మేడిశెట్టి సత్తిబాబు, నాయకులు సరెళ్ల సత్యనారాయణ, వార సత్యనారాయణ, కాకర అశోక్, పోతుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# దారి మళ్లించిన ఆర్థిక సంఘం నిధులను పంచాయతీల ఖాతాలలో జమ చేయాలి



**అంబాజీపేట, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు మంజూరు చేసిన నిధులను వెంటనే పంచాయతీ ఖాతాల్లో జమ చేయాలనీ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాకు చెందిన సర్పంచిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించి సొంత అవసరాలకు వాడేసుకుంటుందని గ్రామీణ ప్రజలకు ముఖ్యమంతి జగన్ తీవ్ర అన్యాయం చేస్తున్నారని పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై వి బి రాజేంద్ర ప్రసాద్ ధ్వజమెత్తారు. గత ఐదురోజులుగా రాష్ట్రానికి చెందిన సర్పంచిలు ఢిల్లీలో మకాం వేసి కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర ప్రభుత్వం పై ఫిర్యాదు చెయ్యడంతో పాటు వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన నిధులను వెంటనే పంచాయతీ ఖాతాల్లో జమ చెయ్యడంతో పాటు 16 డిమాండ్లు సాధించే వరకు గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడతామని సర్పంచులు తెలిపారు. సర్పంచిల సంఘ రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచిల సమైక్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు, చెల్లిబోయిన ఎలీనా, జల్లి బాలరాజు వారా జయసావిత్రి మేడిద దుర్గా ప్రసాద్, కాకర శ్రీనివాస్ బొబ్బా ప్రభాత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం : నియోజకవర్గ కన్వీనర్ హరీష్ మాధుర్



**అంబాజీపేట, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అమలాపురం పార్లమెంటు ఇంచార్జ్, పి.గన్నవరం నియోజవర్గ కన్వీనర్ గంటి హరీష్ మాధుర్ అన్నారు. అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్లో టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో హరీష్ మాధుర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజవర్గంలోకి ప్రవేశిస్తున్న చంద్రబాబుపై వైసిపి రౌడీ మూకలు రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. 2019 ఎన్నికలకు ముందు వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పాదయాత్రను అప్పటి అధికార టీడీపీ ప్రభుత్వం అడ్డుకొని ఉంటే జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసేవారా అని ప్రశ్నించారు. గత నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో కక్షపూరిత, అరాచక ప్రభుత్వం రాజ్యమేలుతుందని, మరో ఆరు నెలల్లో వైసీపీ ప్రభుత్వాన్ని కాల గర్భంలో కలిపేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు అసభ్య పదజాలాల్ని ఉపయోగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కాలని ప్రయత్నిస్తున్న వైసిపికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు వేసి చూస్తున్నారన్నారు. బాబాయిని ఎవరు హత్య చేశారని ప్రశ్నిస్తున్న చంద్రబాబుకి సమాధానం చెప్పలేని స్థితిలో జగన్మోహన్ రెడ్డి ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారం చేపట్టి, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా శాసనసభలో అడుగుపెడతారన్నారు. టిడిపి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు దంతులూరు శీనురాజు, గూడాల ఫణిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పబ్బినీడి రాంబాబు, నాయకులు గణపతి వీర రాఘవులు, బొంతు పెదబాబు, చిన్నం బాల విజయరావు, మందపాటి కిరణ్ కుమార్, అరిగెల బలరామ మూర్తి, రవణం రాము, మట్టపర్తి భారతి, మందపాటి అనిత, గుమ్మడి నాగమణి, చిన్నం లక్ష్మి, వక్కలంక బుల్లియ్య, పళ్ళ శ్రీను, క్రాప నాగభూషణం, యనమదల రాజబాబు, కేతా అర్జునరావు, నేదునూరి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు, ఆదాయం 28 లక్షల 28 వేల 714 రూపాయలు

### ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడి





**ఆత్రేయపురం, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. కాగా ఈ ఒక్కరోజే స్వామివారికి 28 లక్షల 28 వేల 714 ఆదాయం లభించినట్లు ఆలై ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. అలాగే స్వామివారికి పెనుమంత్ర మండలం ఆలమూరుకు చెందిన ఇందుకూరి బాల బంగారు రాజు, స్వాతి దంపతులు 10 లక్షల 116 రూపాయలు విరాళం సమర్పించినట్లు, దాతలకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామిని దర్శించిన అనంతరం ఆశీస్సులు తీర్థప్రసాదాలు స్వామివారి ఫోటో అందించినట్లు తెలిపారు. కాగా తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకుని గౌతమి గోదావరి నదిలో స్నానాలు ఆచరించి క్యూలైన్లలో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్ ఆలయ కమిటీ సభ్యులు పేర్చర్ల సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొని భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించారు. అలాగే ఆత్రేయ పురం ఎస్సై బి వై కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు వాడపల్లిలో ట్రాఫిక్‌ను నియంత్రించి ఆలయం ఆవరణలో శాంతిభద్రతలు అదుపు చేశారు. కాగా ఇక్కడ ఏడు శనివారాల దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆలయంతో పాటు గ్రామం యావత్తు జనంతో నిండిపోయింది. గోవింద నామస్మనులతో మార్మోగింది. పెనుమంత్ర మండలం ఆలమూరు వాస్తవ్వులు ఇందుకూరి బాల బంగార్రాజు, స్వాతి దంపతులు 10,00,116/- రూపాయలు విరాళంగా సమర్పించినారు.

## శ్రీ విద్య వికాస్ స్కూల్ విద్యార్థులకు భగవద్గీతపై బోధనా తరగతులు



**శంఖవరం, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** తొండంగి మండలం రావికంపాడు గ్రామంలో స్కూల్లో పిల్లలకు విద్యార్థులకు భగవద్గీతపై బోధనా తరగతులు నిర్వహిస్తున్నారు. భగవద్గీత మంచి అవగాహన రావడానికి శ్రీ విద్య వికాస్ స్కూల్ మానేజ్మెంట్ వెల్నాటి గంగాధర్, నాగబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. దాంతో పిల్లలకు పురాణాల మీద, వేదాల మీద, భక్తి మీద మంచి అవగాహన వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాదు దీనివల్ల నైతిక విలువలు ఏర్పడతాయని పాఠశాల విద్యలో భారతీయ సంస్కృతి మరియు విజ్ఞాన వ్యవస్థను చేర్చడానికి ఈ నిర్ణయం తీసుకున్నాం అన్నారు. ఈ సందర్బంగా స్కూల్ మానేజ్మెంట్ హనుమాన్ దళ్ వారిని సంప్రదించగా హనుమాన్ దళ్ వారి ప్రోత్సాహంతో 2022-23 విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం ఇస్కాన్ వ్రజ రాజ కుమార్ శ్యామ్ దాస్ (రాజా గోవిందా ప్రభు) భగవద్గీత తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు అనర్గళంగా భగవద్గీత శ్లోకాలు చెపుతుండటం పట్ల రాజా ప్రభుజీ,శ్రీ విద్య వికాస్ మానేజ్మెంట్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమాన్ దళ్ అధ్యక్షులు గణేష్ కన్నా, ప్రధాన కార్యదర్శి నేమాల వరహాలు, కాళిబోయిన రాధాకృష్ణ పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మతిభ్రమణ : ఎమ్మెల్సీ ఇజ్రాయిల్



**అమలాపురం, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడుకి మతి చలించి చిత్తూరు జిల్లా పుంగనూరులో చేసిన ఆరోపణలకు స్థానిక తెలుగుదేశం కార్యకర్తలు ధర్నా చేయటం హాస్యాస్పదమని శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. ఎలాంటి పిలుపు ఇచ్చిన ప్రజా స్పందన లేని తన కార్యక్రమాలు చూసి నిరాశ, నిస్పృహలతో చంద్రబాబు చేస్తున్న పస లేని ఆరోపణలు ప్రజలు గమనిస్తున్నారని శనివారం బొమ్మి ఇజ్రాయిల్ హెచ్చరించారు. పోలీసులకు ఇచ్చిన రోడ్డు మ్యాప్‌లో లేని విధంగా పుంగనూరు వైపుకు వచ్చి తెలుగుదేశం గుండాలు చేసిన దాడిలో పోలీసులు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు దాదాపు ముప్పై మందిని గాయపరచడం హేయమైన చర్య అన్నారు. వైస్సార్సీపీ శ్రేణులు చేయని దాడులను చేసినట్లు చెబుతూ, పథకం ప్రకారం చేసిన రాక్షస క్రీడను ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని కోరారు. శాంతి భద్రతలు కాపాడిన జిలా పోలీస్ సూపరింటెండెంటును, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిలను ఇష్టం వచ్చిన రీతిలో చంద్రబాబు మాట్లాడటాన్ని ఇజ్రాయిల్ దుయ్యబట్టారు. వై నాట్ కుప్పం, వై నాట్ 175 అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపును కూడా కాపీ కొట్టి వై నాట్ పుంగనూరు అని చంద్రబాబు అనటాన్ని బొమ్మి ఎద్దేవా చేసారు. మంత్రి పెద్దిరెడ్డి చెప్పినట్లు గొడవలు స్వయంగా సృష్టించుకుని సానుభూతి పొందేందుకు పక్కా స్కెచ్‌తో చంద్రబాబు పుంగనూరు వచ్చారన్న మాట నూటికి నూరుపాళ్లు నిజమని అన్నారు. అబద్దాలను మంచినీళ్ల తగినంత సునాయాసంగా చెప్పటం తెలుగుదేశం అలవాటని మరోసారి రుజువు అయిందన్నారు.

## టీడీపీ గ్రామ-శాఖ సమావేశం



**మామిడికుదురు, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ సమావేశం శనివారం మామిడికుదురు మండలంలోని నగరం గ్రామంలో కోళ్ళ సురేష్ స్వగృహం వద్ద గ్రామశాఖ అధ్యక్షుడు జాలెం సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు బోనం బాబు,పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చుట్టుగుల్ల కిషోర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతీ నెల ఐదవ తేదీన గ్రామశాఖ సమావేశం నిర్వహించడం జరుగుతోందన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతీ ఒక్కరూ కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించాలని, ఎవరు ఎన్ని ప్రలోభాలు పెట్టినా దేనికీ తలొగ్గకుండా ఓ సైనికుడిలా ముందుకు సాగాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జాలెం రమణ కుమారి, వర్ధినేని వెంకట రామయ్య, మద్దాల నాగబాబు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎస్వీ విద్యార్థులకు ఉద్యోగాలు



**అమలాపురం టౌన్, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** స్థానిక శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కాలేజ్ విద్యార్థులు అయిన కాండ్రేగుల సంతోషికి హెచ్.సి.ఎల్.టెక్ సాఫ్ట్ వెర్ వార్షిక జీతం (5.60 లక్షలు) మరియు ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీలో యాళ్ల రమ్య ఉద్యోగాలు సాదించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.నరసింహా రావు ,ప్రిన్సిపాల్ మనోహర్,వైస్ ఛైర్మన్ కరాటం ప్రవీణ్, ఎమ్.డి శ్రావణ్ దిలీప్, యాలంగి వరప్రసాద్, అనూరాధ, శ్రీనివాస్, జాన్ పాల్, వెంకటేష్, సూర్యకుమారి తదితరులు అభినందించారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి




**సీతానగరం, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** మండలంలో మిర్తిపాడు బొబ్బిలంక కల్వర్టు వద్ద ప్రమాదవశాత్తు నీటిలో పడి పీతల శ్రీనివాస్(35) గల్లంతయినాడు. చేపల వేట జరుగుతున్న విషయం తెలుసుకున్న ఇతను కల్వర్టు ఒడ్డున నుంచుని చేపల కోసం ప్రయత్నిస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో పడినట్లు స్థానికులు తెలిపారు. గల్లంతయిన శ్రీనివాస్ కోసం గ్రామస్తులు రెవెన్యూ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ఇతనికి భార్య ఒక కుమారుడు ఒక కుమార్తె కలరు. మిర్తిపాడు గ్రామానికి చెందిన ఇతని భార్య వాలంటీర్‌గా పనిచేస్తున్నట్లు తెలియగా సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## చంద్రబాబుపై వైసిపి దాడి దుర్మార్గం : దేవాదుల



**అమలాపురం టౌన్, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** ఉమ్మడి చిత్తూరు జిల్లా అంగళ్ళు మరియు పలమనేరులలో ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను అడ్డుకోవాలని వైసిపి నేతలు ప్రయత్నించడం, దాడికి పాల్పడడం చాలా దుర్మార్గం అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎన్‌జేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి తీవ్రంగా ఖండించారు. పోలీసులు కూడా వారి విధులు సక్రమంగా నిర్వర్తించే పద్ధతి లేకుండా అధికార పార్టీకి కొమ్ము కాయడం చాలా శోచనీయం. ప్రజాస్వామ్య పద్ధతిలో ఒక పార్టీ చేసుకొనే కార్యక్రమాలను అడ్డుకోవడం అంటే డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం, ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే. ఇలాంటి దుశ్చర్యలను నేషనలిస్ట్ జనశక్తి పార్టీ ఆంధ్ర ప్రదేశ్ శాఖ తరపున దేవాదుల తీవ్రంగా ఖండించారు.

## మంత్రి రాజాను పరామర్శించిన మంత్రి వేణు



**తుని, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజాను రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ శనివారం పరామర్శించారు. శుక్రవారం మంత్రి మాతృ వియోగం పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే మంత్రి రాజా మాతృమూర్తి దాడిశెట్టి సత్యనారాయణమ్మ చిత్ర పటానికి పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించారు. అదేవిధంగా ప్రతిపాడు శాసన సభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ కూడా మంత్రి దాడిశెట్టి రాజాను పరామర్శించి సత్యనారాయణ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు.

# బహుజనులంతా ఏకమైతే రాజ్యాధికారం



**గోపాలపురం, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** బహుజనులంతా ఏకమై రాజ్యాధికారాన్ని చేజిక్కించుకున్నప్పుడే బాబా సాహెబ్ అంబేద్కర్ కన్న కలలు సాకారం అవుతాయని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి.పరంజ్యోతి అన్నారు. నియోజకవర్గ స్థాయి బిఎస్పీ సమావేశం గోపాలపురంలో శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పరంజ్యోతి అంబేద్కర్, జ్యోతిరావ్ పూలే, కాన్షిరాం చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ.. ప్రతి పల్లెలోను, వాడల్లోను అంబేత్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసి జయంతి, వర్ధంతులు ఘనంగా చేస్తారే గాని, రాజ్యాంగం ద్వారా ఆయన చూపిన బాటలో ఎవరు నడుచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనులంతా ఇప్పుడున్న రాజకీయ పార్టీలను గెలిపించుకుంటున్నారే గాని, సొంత పార్టీ బిఎస్పీను వదిలేస్తున్నారన్నారు. రాజకీయ నాయకులు కూడా అంబేత్కర్ మీద అభిమానంతో పూల మాలలు వెయ్యట్లేదని, కేవలం మన ఓట్ల కోసం గేలం వేస్తున్నారని గమనించాలని పరంజ్యోతి అన్నారు. ఇప్పటికైన కళ్ళు తెరిచి గ్రామల్లో పార్యటించి గ్రామానికి 5 వందల ఓట్లు వేయించుకోగలిగితే సునాయసంగా విజయం సాధించగలుగుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లాతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువకులు బిఎస్పీలో చేరారు. వారికి బీఎస్పీ కండువా కప్పి పరంజ్యోతి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో గోపాలపురం నియోజకవర్గ బిఎస్పీ ఇంచార్జ్ సిర్రా భరత్, నాయకులు వారా ప్రభాకర్, సోల రాజు, కొవ్వడియ్య, అరుణ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనపై గోకవరంలో రాస్తారోకో

**గోకవరం, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** గోకవరం మణిపూర్ ఘటనపై ఏపీ క్రిస్టియన్ మైనారిటీ ఫైనల్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి ప్రసాద్ ఆధ్వర్యంలో మహిళలు దళిత నాయకులు గోకవరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళలను అమానుషంగా దాడులు నిర్వహించిన మణిపూర్ మానవ మృగాలను ఉరితీయాలని మణిపూర్ సీఎం గద్దె దిగాలని నరేంద్ర మోడీ స్పందించాలని ఈ దేశంలో మహిళలకు రక్షణ ఉందా అని నినాదాలు చేసి సుమారుగా 30 నిమిషాల పాటు దేవిచౌక్ సెంటర్లో రోడ్డుపై బైఠాయించారు. నినాదాలు చేస్తూ ర్యాలీగ తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వరసాల కుమారి మాట్లాడుతూ.. స్త్రీలను అగౌరపరిచే ఏ ప్రాంతమైన నాశనం అయిపోతుందని మహిళలు కన్నెర్ర చేస్తే మానవ మృగాలకి మరణం తప్పదని మృగాలు సైతం చెప్పితే వింటున్నాయని ఈ మానవ మృగాలలో మాత్రం మార్పు రాలేదని వారిని వెంటనే శిక్షించాలని కోరారు. యానిమేటర్ ప్రమీల మాట్లాడుతూ ఈ దేశంలో మహిళలకు రక్షణ ఉందా మణిపూర్ సీఎం గద్దె దిగాలని దోసలను శిక్షించాలని కోరారు. మండల మహిళా అధ్యక్షురాలు తుర్రం సత్యవతి మాట్లాడుతూ భారతదేశంలో మణిపూర్ ఘటనపై



నరేంద్ర మోడీ వెంటనే స్పందించాలని లేకపోతే ప్రభుత్వాలు కూలిపోతాయని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిసి నాగమణి, వెంకటలక్ష్మి రాయుడు సరోజినీ, కందికట్ల రాజేశ్వరి, బూక సింగర్ అమ్మ, చీరల నాగమణి, గోలి మేరమ్మ, పెరుమల్ల ధనలక్ష్మి, సామంతుల రాజామణి, దళిత నాయకులు వరసాల ప్రసాద్, బిజ్జి రాజు, మడికి మైనర్ బాబు, మచ్చ మోహన్, మందపాటి సతీష్ కుమార్, మచ్చ మురళి, గాడ రాంబాబు కందికట్ల మూర్తి, కొండేటి పాపారావు, జక్కల వెంకన్న, బరకటి రాజు, నరిశెట్టి రామకృష్ణ, గడ్డం అరుణకుమార్, వజ్రంగి మురళి, దండంగి వీరబాబు, ఆకాశ సన్నీ, షేక్ నన్నేసా, వీరసర్ల కిరణ్, మందపాటి లోకేష్, మాగాపు విన్ను, మచ్చ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# కష్టానికి తగిన గుర్తింపు దక్కింది : మారిశెట్టి తేజో వీరన్నాయుడు



**కోరుకొండ, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** కోరుకొండ వ్యవసాయ పరపతి సంఘంలో రైతులను ఎక్కువ మొత్తంలో చేరుతనం ఉంచేందుకు కృషిచేసిన కష్టానికి తగిన గుర్తింపు దక్కిందని కోరుకొండ పిఎసిఎస్ చైర్పర్సన్ మారిశెట్టి తేజ వీరన్న నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కోరుకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం జిల్లాలో ఉత్తమస్థానం సాధించిందని, స్థానిక శాసనసభ్యులు జక్కంపూడి రాజా సహాయ సహకారాలతో సొసైటీని లాభాల బాటలో తీసుకెళ్లడం జరుగుతుందని దానికి ప్రతిఫలమేఈఉత్తమ అవార్డును శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు. విజయవాడలో నిర్వహించిన కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు ఆకుల వీర్రాజు సమక్షంలో ఆప్కాబ్ ఆధ్వర్యంలో ఈ అవార్డులు అందుకోవడం జరిగిందన్నారు. కోరుకొండ వ్యవసాయ పరపతి సంఘానికి సంబంధించి 2016 నుండి 2021 వరకు ఉన్న 3,200 మంది రైతులకు సుమారు 46 లక్షల రూపాయలు డివిడెంట్లుఅందజేస్తున్నామన్నారు. 2021లో తాను సొసైటీ చైర్పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసేటప్పటికి సొసైటీ టర్నోవర్ 27 కోట్లు ఉండేదని, దానిని ఇప్పటివరకు 47 కోట్లు లాభాల బాటలో పెంచామన్నారు. ఈ సొసైటీ ఇంత అభివృద్ధిచెందడానికి సొసైటీ సీఈఓ గొట్టుముక్కల సుధాకర్ వర్మ ప్రధాన పాత్ర పోషించారని, అలాగే త్రిసభ్య కమిటీ పర్సన్స్ మణి మల్లేశ్వరి, జాజుల నాగేశ్వరరావు, సహాయ సహకారాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ మేనేజర్ డి ఎస్ ఎస్ కిరణ్ కుమార్, సహకార బ్యాంకు మేనేజర్ జి అప్పారావు, సూపర్వైజర్ విష్ణు ప్రసాద్, మండల సర్పంచ్‌ల సమైక్యా అధ్యక్షులు కడియాల పాపారావులు, చొంగా శివయ్య, ఏగుపాటి అర్జున్ రావు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రైతులకు వచ్చిన డివిడెంట్ ఫారాలను రైతులకు అందజేశారు.

# వైయస్సార్ కాంగ్రెస్‌ను మరోసారి గెలిపించండి : కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల

## - కొమరాజులంకలో గడప గడపకు మన ప్రభుత్వం

**రావులపాలెం, ఆగస్టు 05 (ప్రభాతవార్త) :** ఒక పక్క సంక్షేమం, మరో వైపు అభివృద్ధితో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలోని వైసీపీ ప్రభుత్వం ప్రజారంజకంగా పాలన సాగిస్తోందని, మరోసారి మద్దతు ఇవ్వాలని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ప్రజలను కోరారు. రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామంలో శనివారం ఆయన గ్రామ సర్పంచ్ కర్రి గోవింద కృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి 2వ సచివాలయం2 పరిధిలోని మల్లయ్యదొడ్డి ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం గత నాలుగేళ్లలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ కొమరాజులంక గ్రామంలో వివిధ పథకాల రూపంలో లబ్దిదారులకు సుమారు రూ.50 కోట్ల మేర లబ్దిని నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. ఎప్పటి నుంచో గ్రామంలో నిర్మించకుండా వదిలేసిన ప్రధాన రహదారి నిర్మాణం పనులను రూ.4 కోట్లతో చేపట్టినట్టు తెలిపారు. అలాగే రూ.1.81 కోట్లతో ఇంటింటికీ కుళాయి, వాటర్ ట్యాంక్



నిర్మాణ పనులు చేపట్టనున్నారని, గ్రామ నడిబొడ్డున ఉన్న చెరువును పార్కుగా అభివృద్ధి చేసే పనులు శరవేగంగా జరుగుతున్నాయని, మల్లయ్యదొడ్డి ప్రాంతంలో ఎప్పటినుంచో ఉన్న డ్రైనేజి సమస్యను గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలతో పరిష్కరిస్తామని చెప్పారు. వైసీపీకి మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు గాడి క్రిస్టాఫర్, కోనాల రాజు, బొక్కా వెంకటలక్ష్మి, గంధం అన్నవరం, ఎంపీడీవో జి.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబునాయుడు రోడ్ షోను విజయవంతం చేయాలి : బొడ్డు వెంకట రమణ చౌదరి

**కోరుకొండ, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** రాజానగరం నియోజకవర్గంలో ఈనెల ఎనిమిదో తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రోడ్ షోనివిజయవంతం చేయాలని, రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బొడ్డు అనంత వెంకటరమణ చౌదరి కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా రాజానగరం నియోజకవర్గంలోని సీతానగరం మండలం పురుషోత్తపట్నం ప్రాజెక్టు సందర్శన పర్యటనలో భాగంగా రోడ్ షో మ్యాప్ ప్లానింగ్ గురించి దోసకాయలపల్లి జంక్షన్లో ఉన్న నాగసాయిరాం ఫంక్షన్ హాల్‌లో రాజానగరం, కోరుకొండ, మండలముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు.
వారికి పలు చూచనలు అందించారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియంను పరిశీలించిన పరిపాలన అధికారి మునిస్వామి



**యానం, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానంలో వైయస్సార్ ఇండోర్ స్టేడియంలో ఇటీవల పైకప్పు, జిమ్ రూమ్, ఫ్లోరింగ్ మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్ మునిస్వామి పిడబ్ల్యుడి ఇ ఇ వీర సెల్వంతో కలిసి శనివారం పరిశీలించారు. నాణ్యమైన మెటీరియల్స్. ఇంచార్జ్ నక్కల సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## సూర్యారాధన చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా మారుతుంది : యోగా శ్రీనివాస్



**అయినవిల్లి, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** యోగా విషయానికి వస్తే సూర్య నమస్కారం పేరు మొదట వినిపిస్తుందని, నిత్యం సూర్యారాధన చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా మారుతుందని యోగా గురువు ఆయుర్వేదం ఫిజియోథెరపీ వైద్యుడు యోగా శ్రీనివాస్ అన్నారు. అయినవిల్లి మండలం నల్లచెరువు గ్రామంలో గత మూడు నెలల నుంచి స్వామి వివేకానంద యోగా ఆశ్రమంలో ఉచిత యోగా శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. ఈ ఉచిత యోగా శిక్షణ తరగతుల్లో గ్రామ ప్రజలు ప్రతిరోజు వినియోగించుకుంటున్నారని తెలిపారు. యోగాలో ధ్యానం, ప్రాణయమాలు, ఆసనాలు, సూర్య నమస్కారాలు చేస్తున్నవారు ఆహార నియమాలు పాటిస్తూ ఆరోగ్యంగా జీవిస్తున్నారని తెలిపారు. ఇలా చేయడం వల్ల గుండె, పొట్ట, ఛాతీ, పేగులు, పాదాలు మాత్రమే కాకుండా శరీరంలోని ఇతర భాగాలకు కూడా మేలు జరుగుతుందన్నారు. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడమే కాకుండా, మనస్సులోని ప్రతి ఆందోళన, ఒత్తిడిని కూడా తొలగిస్తుందని తెలిపారు. యోగా అనేది జీవితంలో ఒక భాగమన్నారు. ఆ ఒక్క భాగానికి ప్రతిరోజు యోగాసనాలు చేయడం వల్ల బ్లడ్ సర్కులేషన్ బాగా అయ్యి కీళ్ల నొప్పులు, మలబద్ధకం, అజీర్ణం వంటి వ్యాధులను తగ్గించి బీపీ షుగర్ గ్యాస్టిక్ ప్రాబ్లమ్ దరికి రానివ్వకుండా మానసిక ప్రశాంతత ఇచ్చేదే యోగా అన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఇంటర్నేషనల్ జడ్జి యోగా గురువు మోటూరి బైరవ స్వామి నల్లచెరువు గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొంటున్నారు.

## మెట్టను సస్యశ్యామలం చేయడమే జగనన్న లక్ష్యం : ఎంపిపి చలగళ్ళ దొరబాబు



**గండేపల్లి, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** మెట్ట ప్రాంతానికి శ్రీ తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలు అందించి సస్యశ్యామలం చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని మండల పరిషత్ అధ్యక్షులు చలగళ్ళ దొరబాబు అన్నారు. గండేపల్లి మండలం ఎర్రంపాలెంలో పంపు హౌస్‌ను ఎంపీపీ దొరబాబు చేతులు మీద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుంచే రాజా ఎర్రంపాలెం గ్రామ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పంపు హౌస్ ఇంజినీర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా తల్లి పాల వారోత్సవాలు



**గండేపల్లి, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం మల్లేపల్లిలో తల్లిపాల వారోత్సవాలు సిడిపిఓ పూర్ణిమ ఆదేశాల మేరకు ఐసిడిఎస్, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గండేపల్లి మండలం మల్లేపల్లిలో 4 అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తల్లిపాల యొక్క విశిష్టతను గురించి గర్భిణీలకు బాలింతలకు వివరించారు. అనంతరం వైయస్సార్ పోషకాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్‌లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# వరద గ్రామాల్లో చురుగ్గా పారిశుద్ధ్య పనులు



**సఖినేటిపల్లి, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** మండలంలోని అప్పనరాము నిలంక, సఖినేటిపల్లి లంక, టేకిశెట్టిపాలెం, గీతా మందిరం ప్రాంతాల్లో వరద నీరు తగ్గిపోవటంతో పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ పనులు వేగంగా సాగుతున్నాయి. శనివారం అప్పన రామునిలంక గ్రామంలో సర్పంచ్ ఇందుకూరు సుబ్బరాజు, కార్యదర్శి బుల్లి సూరన్న జరుగుతున్న పారిశుద్ధ పనులను పరిశీలించారు. ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిచ్చి వరద ముంపు గురైన ప్రాంతంలో శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లుతున్నట్లు సర్పంచ్ సుబ్బరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తాటికాయల వెంకన్న, సుందర శ్రీను, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## పుంగనూరులో టిడిపి నాయకులపై దాడి దారుణం : మాజీ ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు



**ముమ్మిడివరం, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేక వైసీపీ పార్టీ వారు టిడిపి నాయకులు కార్యకర్తలపై దౌర్జన్యాలకు దిగుతున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పుంగనూరులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై వైసీపీ మూకలు దాడికి పాల్పడడం దారుణం అన్నారు. అధికార మదంతో వారి దాడులకు పాల్పడుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డిలా ఆలోచించి ఉంటే ఈరోజు జగన్మోహన్ రెడ్డి ఎక్కడ ఉండేవాడని ఆయన ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారికి పోలీసులు వత్తాసు పలుకుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డిజిపి అమరనాథరెడ్డి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు కాన్వాయ్ పై దాడికి పాల్పడిన వారిని తక్షణం అరెస్ట్ చేసి దాడిలో గాయపడిన టిడిపి కార్యకర్తలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద నాగిడి నాగేశ్వరరావు గుత్తుల సాయి గొల్లకొటి దొరబాబు పేరాబత్తులు రాజశేఖర్ తాడి నరసింహారావు చెల్లి అశోక్ పొద్దోకు నారాయణరావు అద్దాని శ్రీనివాసరావు చిక్కాల అంజి నడింపల్లి శ్రీనివాసరాజులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీ రామానుజ ప్రియా గోవర్ధన కళ్యాణోత్సవాన్ని జయప్రదం చేయండి



**జగ్గంపేట, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈనెల 6న శ్రీ రామానుజ ప్రియ గోవర్ధన కళ్యాణం మహోత్సవాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని ఆహ్వాన కమిటీ కోరారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ మానేపల్లి బంగార్రాజు మాట్లాడుతూ త్రిదండి చిన్న జియర్ శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనముతో శ్రీమాన్ పరాసర రఘునాధ బట్టర్ స్వామి వారి నేతృత్వంలో పురుషోత్తమ మాసంలో ఈనెల 6న ఉదయం 10 గంటలకు జరుగుతుందన్నారు. జగ్గంపేట పుర ప్రజల సహకారంతో ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్ వనిత క్లబ్, వాసవి బిటెక్ యూత్ జగ్గంపేట వారి ఆధ్వర్యంలో పురుషోత్తం మాసంలో శ్రీ రామానుజ గోవర్ధన కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని 125 జంటలతో ఈ కళ్యాణ మహోత్సవం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆర్యవైశ్య ప్రముఖులు మానేపల్లి బంగార్రాజు, వి.నాగసత్య, బోండ నూకబాబు, మాతం శెట్టి సాయిబాబా, కంచర్ల బాబు, కొత్త వెంకట నాగ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై దాడి హేయమైన చర్య



**జగ్గంపేట, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై వైసీపీ గుండాల దాడిని హేయమైన చర్యని రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో తంబలపల్లి, పుంగనూరు నియోజవర్గాల్లో అశేష జనవాహిని మధ్య చంద్రబాబు రోడ్ షో జరుగుతుండగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు రాళ్లతో దాడి చేసి పలువురిని గాయపరిచారన్నారు. అనంతరం పలు వాహనాలు పలు షాపులు దగ్ధం చేశారని, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుకు కూడా గాయాలు అయ్యాయన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఒకటే ప్రశ్నిస్తున్నానని నువ్వు ప్రతిపక్షనేతగా రెండు సంవత్సరాల పాటు పాదయాత్ర చేస్తే నీకు ఏ అడ్డంకులు కలిగించకుండా పాదయాత్రకు సహకరించి సెక్యూరిటీ కూడా ఏర్పాటు చేస్తే ఈరోజు నువ్వు చేసేది ఏమిటిని ఇదే సైకో చర్యలు అంటారన్నారు. ఇప్పటికైనా గుర్తెరిగి తెలుగుదేశం పార్టీ నాయకులు పైన కార్యకర్తల పైన దాడులు మానుకో లేదంటే రేపు రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మీకు తగిన గుణపాఠం చెప్తామని సోషల్ మీడియా వేదిక మీ తాంబూలం బ్యాచ్ ఎన్ని అసత్య ప్రసారాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఇక్కడ ఎమ్మెల్యేగా జ్యోతుల నెహ్రూ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గెలుపొందడం తధ్యమని వెంకటేశ్వరరావు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండపాక వెంకటాచలం (చిన్న) జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, గ్రామ టిడిపి అధ్యక్షులు మండపాక పెద్ద కాపు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మండపాక వెంకటేశ్వర్లరావు, మండపాక పాపారావు, మండపాక శ్రీ బాబు, నీలం నాగులు, దాట్ల సుబ్బరాజు, అడబాల పకీరయ్య, చేదులూరి పెద్దకాపు, గుర్రాల వెంకటరమణ, చనిబోయిన నూకరాజు, దండ్రు తిరుపతయ్య, గుర్రం వీరబాబు, గారపాటి శివ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుంది : మంత్రులు సిహెచ్ శ్రీనివాసవేణుగోపాలకృష్ణ, తానేటి వనిత

(5వ పేజీ తరువాయి)

సమీక్ష చేస్తూ ప్రతి స్కూల్‌లో టాయిలెట్స్, అదనపు తరగతి నిర్మాణం, జగనన్న గోరుముద్దలపై సమర్థవంతంగా అమలు చెయ్యాలన్నారు. త్వరితగతిన పెండింగు పనులు పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది నియోజక వర్గ పరిధిలో 2 వేల మంది విద్యార్థులు కొత్తగా ప్రభుత్వ స్కూల్స్‌లో జాయిన్ అవ్వడం ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు నిదర్శనంగా మంత్రి పేర్కొన్నారు. హోమ్ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజక వర్గాలలో ఇటు వంటి సమీక్షలు చేసి విశ్లేషణల ద్వారా వచ్చిన సూచనలు అమలుకు ఒక మంచి వేదికగా పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి దిశగా ఇటు వంటి సమీక్షలు తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. పార్లమెంటు సభ్యులు మార్గాని భరత్‌రామ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ, అభివృద్ధి పధకాలు నియోజకవర్గాల వారీగా ఎలా అమలు జరుగుతున్నాయి, వాటి పురోగతిపై సమస్యలు ఏమైనా ఉంటే, ఏవిధంగా పరిష్కరించాలనే అంశాలను అన్ని శాఖలతో నియోజక వర్గ స్థాయి పనుల పురోగతిపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షిస్తున్నామన్నారు. ఎన్నికల కాలవ్యవధి మరో 8 మాసాలు మాత్రమే ఉన్నందున ప్రభుత్వ ప్రాధాన్యత పనుల పురోగతిని వేగవంతం చెయ్యాలన్నారు. రాజమండ్రి రూరల్ మండలంలో ఎన్ఆర్ఈజిఎస్, ఆర్ అండ్ బి పనులు జాప్యానికి తావు లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా రాజమండ్రి రూరల్ మండ లంలో మోరంపూడి, బొమ్మూరు, వేమగిరి వద్ద చేపట్ట వలసి ఉన్న పై వంతెనల నిర్మాణాలు మంజూరు అయ్యాయన్నారు. ఇందు లో ఇప్పటికే మోరంపూడిపై వంతెన పనులు పురోగతిలో ఉన్నా యన్నారు. అదేవిదంగా పిడింగొయ్యి వంతెనకు సంబందించి పరిపాలన ఆమోదం పొందినట్లు ప్రకటించారు. కలెక్టర్ డా. కె. మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో నియోజకవర్గాల వారీగా వున్న సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కారం కొరకు జిల్లా మండల స్థాయి అధికారులతో సమీక్షిస్తున్నామన్నారు. కొన్ని సమస్యలు అక్కడకి అక్కడే పరిష్కరించుకో దగినవి కొన్ని, మండల, జిల్లా స్థాయిలో పరిష్కరించుకోదగినవని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కరించేందుకు జిల్లా ఇంచార్జి మంత్రి ద్వారా ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. రాజమహేంద్ర వరం రూరల్ మండలంలో జిల్లా ఇంచార్జి మంత్రి, హోమ్ మంత్రి నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ సమక్షంలో సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యనిస్తున్నట్లు పేర్కొన్నారు. స్కూల్స్‌లో చేపట్టే నాడు నేడులో పెండింగ్ లో వున్న పనులు ప్రత్యేక డ్రైవ్ ద్వారా చేపట్టాలని అన్నారు. సమావేశం దృష్టికి వచ్చిన వివిధ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పనులలో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్‌లపై క్రిమినల్ కేసులు నమోదుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు బుచ్చియ్య చౌదరి మాట్లాడుతూ రాజమండ్రి రూరల్ మండలంలో తెల్ల కాలువ షేట్టర్లు తెరచు కోకపోవడం వలన గోదావరి వరద సమయంలో 2,050 ఎకరాలు నీటమునిగాయని అన్నారు.

అదేవిధంగా రాజమహేంద్రవరం అర్బన్ డ్రైనేజీ వాటర్ సజావుగా పోయేందుకు ధవళేశ్వరం పూర్తి స్థాయిలో పంప్ సెట్ ఏర్పాటు చెయ్యాలన్నారు. ఇందు కొరకు గత ప్రభుత్వం లోనే రూ.100 కోట్లు మంజూరు అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఇంఛార్జి మంత్రి వేణు మాట్లాడుతూ, శాససభ్యులు చేసిన సూచన లను పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టరు స్పందిస్తూ ఆవ డ్రైన్ పూర్తి స్థాయి నిర్మాణం కొరకు రు.270ల కోట్లుతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రస్తుతం రు.5 కోట్ల మేరకు పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. రాజమండ్రి రూరల్ ప్రాంతంలో 3 లక్షల జనాభా ఉందని, తాగునీరు ఇబ్బంది లేకుండా పంపు హౌస్‌లు ఏర్పాటు చేయాలన్నారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా తాగునీటి సమస్య లేకుండా పనుల పురోగతిని వేగవంతం చెయ్యాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో రూరల్ కోఆర్డినేటర్ చంద్ర నాగేశ్వర్, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, జిల్లా అధికారులు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం : ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు





**గండేపల్లి, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. గండేపల్లి మండలం మురారిలో ఉప సర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇంటింటా పర్యటించి ప్రభుత్వ కార్యక్రమాలను అందిస్తున్న పథకాల గురించి ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకుని సమస్యల గురించి, ప్రభుత్వ పనితీరు, స్థానిక ప్రజాప్రతినిధుల పనితీరు, ఉద్యోగుల పనితీరు గడపగడపకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని పనిచేసే నాయకుడు జగనన్న అని ఏమైనా సంక్షేమ పథకాలు ఆన్లైన్ సమస్యల వల్ల అందకపోతే వాటి పరిష్కారం కోసం జగనన్న సురక్ష పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వాటిలో చాలామందికి సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ చలగళ్ళ దొరబాబు, జెడ్ పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, వైస్ ఎంపీపీ కుంచే రాజా,ఏఎంసీ చైర్మన్ జనపరెడ్డి బాబు, తాళ్లూరి మధు కుమార్, సర్పంచ్ కుక్కల ఆనందబాబు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపిడిఓ వెంకట్రామన్, తహసీల్దార్ కెవిఎస్.సత్యనారాయణ, కార్యదర్శి పోతుల శిరీష, వివిధ శాఖల అధికారులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం



**మామిడికుదురు, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం రెండవ రోజు మండలంలోని ఈదరాడ గ్రామంలో జరిగింది. ఈకార్యక్రమంలో రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే, పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు ఎమ్మెల్యేకు హారతులు ఇచ్చి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్, రాజోలు ఎంపిపి మట్టా శైలజ, సర్పంచ్ చుట్టుగుల్ల లక్ష్మి, యెరుబండి సూరిబాబు, వడ్డి ఆదిబాబు, సూరిశెట్టి బాబి, చాట్ల సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు యెరుబండి సత్యనారాయణ మూర్తి, పిఏసీఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్, ఎండివై షరీఫ్, వర్ధినేని తులసీ రామ్, కాండ్రేగుల బంగారు శెట్టి, కంచి సత్యనారాయణ, నయినాల తమ్మారావు, తదితరులతో పాటు వాలంటీర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందుపల్లి పిఏసిఎస్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**అమలాపురం రూరల్, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి పిఏసిఎస్ నూతన కార్యవర్గం శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. చైర్‌పర్సన్‌గా జొన్నవిత్తుల కళ్యాణి అమర్నాథ్, డైరెక్టర్లుగా యనమదల వినయ్ కుమార్, బొంతు రామచంద్రరావులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ దంగేటి డోలమణి రుద్ర, జడ్పిటిసి పందిరి శ్రీహరి రామ్ గోపాల్, మండల వైస్ చైర్మన్ పొలమూరి బాలకృష్ణ, వైకాపా రూరల్ అధ్యక్షులు బొంతు గోవింద్ శెట్టి, గ్రామ సర్పంచ్ చొల్లంగి శివాలిని అప్పాజీ, చొల్లంగి సుబ్రామ్, ఇళ్ల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నన్ను ఆశీర్వదించండి...గడప గడపకు ఎమ్మెల్యే చిట్టిబాబు



**అయినవిల్లి, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** వైయస్సార్ ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అయినవిల్లి మండలంలోని వీరవల్లిపాలెం గ్రామంలో గడప గడపకు కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని కొనియాడారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దామని, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి గ్రామం లోనే విత్తనాలు, ఎరువులు, రసాయన మందులు, వ్యవసాయ సామాగ్రి అందిస్తున్నామని వివరించారు. నన్ను ఆశీర్వదించండి... రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి మరలా జగన్ ను ముఖ్యమంత్రిని చెయ్యాలంటూ ఎమ్మెల్యే చిట్టిబాబు ఈసందర్భంగా గడప గడపకు చేతులు జోడించి నమస్కారం చేసి విన్నవించుకున్నారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి రాజా, మిండగుదిటి చిన్ని, దామిశెట్టి బుజ్జి, బొంతు రాజేంద్రప్రసాద్, మిండగుదిటి రాంబాబు, అడపా బాలాజీ, బొంతు రాజేంద్రప్రసాద్, బయ్యా చిన్నబాబు, అడపా సూర్యనారాయణ, దామిశెట్టి నాగయ్య, గొల్లకోటి బాబోజీ, పోతంశెట్టి సత్తిరాజు, వార లక్ష్మీనరసింహ రామ్, సచివాలయ సిబ్బంది, విఓఏలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps

## రూ.8వేల కోట్ల రాబడి బిసిసిఐ టార్గెట్

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత సంపన్న బోర్డుగా ఉన్న బిసిసిఐ రానున్న ఐదేళ్లకాలంలో ఎనిమిదివేలకోట్లకుపైగా రాబడులు సాధించాలని లక్ష్యంతో ఉంది. విదేశీ కరెన్సీ లెక్కల్లోచూస్తే 100 కోట్ల డాలర్ల ఆర్జన లక్ష్యంతో ఉంది. భారత్ వేదికగా 2028 మార్చివరకూ జరిగే 88




మ్యాచ్‌లకు సంబంధించి టివి, డిజిటల్‌హక్కులను విక్రయించడం ద్వారా ఎనిమిదివేలకోట్లు బిసిసిఐ ఖాతాలోపడే సూచనలున్నాయి. గతఐదేళ్లకాలంలో 2018-23వరకూ బిసిసిఐ 6138 కోట్లు ఆర్జించింద.ఇ ఒక్కో అంతర్జాతీయ మ్యాచ్‌కు సరాసరి 60 కోట్లు దక్కాయి. వచ్చే ఐదేళ్లకాలంలో భారత్ వేదికగా 88 మ్యాచ్‌లున్నాయి. ఇందులో ఆసీస్‌తో 21ఉన్నాయి.ఐదు టెస్టులు,ఆరువన్డే, పది టి20లున్నాయి. ఇంగ్లండ్‌తో 18మ్యాచ్‌లు పది టెస్టులు, మూడు వన్డేలు ఐదు టి20లు ఆడుతుంది. మిగతా జట్లతో 25 టెస్టులు, 27 వన్డేలు,36 టి20లు జరగుతాయి. ఈవేలంలో 8వేలకోట్లకుపైగా బిడ్‌లు దాఖలయితే వచ్చే ఐదేళ్ల కాలపరిమితికి ఒక్కో మ్యాచ్‌పై దాదాపు 90 కోట్లకుపైగా ఆదాయం బిసిసిఐకి వస్తుంది. టివి డిజిటల్‌హక్కులకు సంబంధించి బిడ్డింగ్‌ప్రక్రియను ఈవేలంద్వారా నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లుచేసింది. దరఖాస్తులకు ఆగస్టు 25వరకూ గడువు ఇచ్చింది.

## ఆర్చరీలో స్వర్ణం సాధించిన అదితి



**బెర్లిన్:** భారత యువ ఆర్చర్ ఆదితిస్వామి చెలరేగిపోయింది. తొలిసారి సీనియర్‌ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ బరిలో దిగిన ఈమె 17 ఏళ్లకే సీనియర్‌ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. బెర్లిన్‌లో శనివారం జరిగినప్రపంచ ఛాంపియన్‌షిప్ మహిళల వ్యక్తిగత కాంపౌండ్ ఫైనల్‌లో అదితి మెక్సికోకు చెందిన ఆండ్రియా బెక్రెరాను ఓడించి స్వర్ణం సాధించింది అంతకుముందు సెమీ ఫైనల్‌లో తన మార్గదర్శి భారత సీనియర్ ఆర్చర్ వెన్నంజ్యోతిసురేఖను ఓడించి అదితి ఫైనల్‌కు దూసుకువెళ్లింది. ఇక సెమీస్‌లో ఓడిన జ్యోతిసురేఖమూడోస్థానానికి జరిగిన ప్లే ఆఫ్‌లో నెగ్గి కాంస్యపతకం సాధించింది. మహారాష్ట్రలోని సతారాకు చెందిన అదితి ఈ ఏడాదిసూపర్‌ఫామ్‌లో ఉంది.నెలక్రితమే మహిళల వ్యక్తిగత కాంపౌండ్‌లో అండర్18 ప్రపంచ రికార్డు బద్దలుకొట్టింది. జులైలో జరిగినప్రపంచ యూత్ ఆర్చరీఛాంపియన్‌షిప్‌లో రెండు స్వర్ణాలు ఖాతాలో వేసుకుంది. ఈ ఛాంపియన్‌షిప్‌లో పసిడిలో నెగ్గిన తొలి కాంపౌండ్‌ఆర్చర్ అదితియే. ఇపుడు సీనియర్‌ప్రపంచ ఛాంపియన్‌గా వచ్చింది. ప్రపంచ ఆర్చరీఛాంపియన్‌షిప్ కాంపౌండ్‌మహిళల జట్టులో భారత్ తొలిస్వర్ణం సాధించింది. జ్యోతిసురేఖ నేతృత్వంలోని ఈజట్టులో అదితి కూడా ఉంది. ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ఏవిభాగంలో అయినా దేశానికి ఇదే మొదటి పసిడికావడం గమనార్హం.చ వ్యక్తిగత విభాగంలోనూ అదితి సత్తా చాటడంతో భారత్ ఖాతాలో మరో స్వర్ణం వచ్చింది.



## మీకృషి, పట్టుదలకు దేశం గర్విస్తోంది

### ఆర్చరీ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత్ స్వర్ణపతకం సాధించింది. బెర్లిన్ వేదికగాజరిగిన పోటీల్లో భారత్‌కు చెందిన మహిళల కాంపౌండ్ జట్టు వెన్నం జ్యోతిసురేఖ, ప్రణీత్‌కౌర్, అదితి గోపీచంద్‌స్వామి మెక్సికో జట్టును ఓడించి బంగారుపతకం సాధించింది. ప్రధాని నరేంద్రమోడీ వారిని ప్రశంసించారు. మీ కృషి పట్టుదల అకుంఠిత దీక్ష ఈ విజయానికి దారితీసాయని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్చరీఛాంపియన్‌షిప్ జట్టు భారత్‌కు తొలిసారి బంగారుపతకం అందించినందుకు మిమ్మల్నిచూసిదేశం గర్వపడుతోందని మోడీ వారిని అభినందించారు. భారత్‌కు తొలిసారిగా బంగారుపతకం రావడంతో పలువురుప్రముఖులు అభినందించారు. పారిశ్రామిక వేత్త ఆనంద్‌మహీంద్రఫోటోను ట్వీట్‌చేస్తూ వారి విజయాలు విస్తుపోవాల్సినపనిలేదని, ఎందుకంటే వారు అర్జునుడిలా పక్షిని మాత్రమే చూస్తారు. మా అందరినీ గర్వించేలా చేసినందుకు ధన్యవాదాలన్నారు. బెర్లిన్‌లోజరిగిన ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లోప్రత్యర్థులతో 235న239తోఒ విజయం సాధించి బంగారుపతకం వారి ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే.

## క్రికెటర్లకు నాలుగురెట్లు ప్యాకేజి పెంచిన పిసిబి



**కరాచి:** ఆసియాకప్, వన్డే వరల్డ్‌కప్ టోర్నీలు సమీపిస్తున్న క్రమంలో పాకిస్థాన్ ఆటగాళ్లకు ఆదేశ క్రికెట్‌బోర్డు ప్యాకేజిలను భారీగా పెంచింది. సెంట్రల్ కాంట్రాక్టులో ఉన్న క్రికెటర్ల వేతనాలనున పెంచుతున్నట్లుప్రకటించింది. గతం ప్యాకేజితోపోలిస్తే ఇపుడు నాలుగురెట్లు పెంచిందని తేలింది. పాకిస్థాన్ సెంట్రల్ కాంట్రాక్టులో ఏ కేటగిరిలో పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్, షాహీన్‌షా అఫ్రిదీలు ఉన్నారు. పిసిబి వారికి నెలకు సుమారుగా 13 లక్షలు ఇస్తుంది. గతంలో నెలకు 3.88 లక్షలు మాత్రమే ఇచ్చేది. పాకిస్థాన్‌క్రికెటర్ల కాంట్రాక్టు గత జూన్‌లోనే ముగిసింది. అప్పటినుంచి ఇప్పటివరకూ ఎలాంటి కాంట్రాక్టు లేకుండానే క్రికెటర్లు ఆడుతున్నారు. ఏగ్రేడ్‌కాంట్రాక్టు ఉన్న ఆటగాళ్లకు సంవత్సరానికి దాదాపు కోటిన్నర వరకూ దక్కుతుంది. ఇప్పటివరకూ 50 లక్షలకంటే తక్కువే అందుకున్నారు. క్రికెటర్లకు తక్కువ జీతాలిచ్చే బోర్డుల్లో పాకిస్థాన్‌కూడా ఒకటి. గతంలో రెడ్‌బాల్, వైట్‌బాల్‌అనే కాంట్రాక్టులుండేవి.

ఇపుడు నాలుగు రకాలుగా మార్చారు. ఏకేటగిరిలో ఉన్నవారికి నెలకు 13 లక్షలు, బికేటగిరిలో ఉన్న క్రికెటర్లకు 8.7 లక్షలు, సిడి కేటగిరిల్లోని ప్లేయర్లకు నెలకు 2.19 లక్షలనుంచి 4.38 లక్షలవరకూ అందుతుందని అంచనా. వచ్చే ఏడాదినుంచి ఐసిసినుంచి పిసిబికి వచ్చే రాబడిపెరుగుతుంది. సుమారు 38 మిలియన్ డాలర్లు అందుతాయని అంచనా. అదేభారత్‌లో అయితేఏకేటగిరి ఆటగాళ్లకు వార్షికంగా ఐదుకోట్లు, బిగ్రేడ్‌లోఉన్నవారికి మూడు కోట్లు, సిగ్రేడ్‌లోని ప్లేయర్లకు కోటిరూపాయలుచొప్పున బిసిసిఐ చెల్లిస్తున్నది. అత్యధికజీతాలిచ్చే బోర్డుల్లో బిసిసిఐ అగ్రస్థానంలో ఉంది.



## స్వదేశంలో ఇంగ్లండ్, ఆసీస్‌తోనే ఎక్కువ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** భారత క్రికెటర్ల జట్టు స్వదేశంలో ఇంగ్లండ్, ఆసీస్ జట్లతోనే ఎక్కువ మ్యాచ్‌లు ఆడనున్నది. బ్రాడ్‌కాస్ట్ సైకిల్ అంటే సెప్టెంబరునుంచి వచ్చే 2028 మార్చి వరకూ టీమిండియా స్వదేశంలో 88 మ్యాచ్‌లు ఆడుతుంది. వీటిలో సగం మ్యాచ్‌లు అంటే 39 ఇంగ్లండ్‌తోను, ఆసీస్‌లతోనే జరుగుతాయని తెలుస్తోంది. సెప్టెంబరులో ఆస్ట్రేలియాతోజరిగే మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌తో మొదలయ్యే ఈసైకిల్ 2028 మార్చిలో ఇంగ్లండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌తో ముగుస్తుంది. మీడియా యహక్కులకోసం బిసిసిఐ ఇటీవలే టెండర్లు ఆహ్వానించింది. ఆగస్టు 25 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఆసక్తి ఉన్న మీడియా సంస్థలు 15 లక్షల తిరిగిచెల్లించలేని ఫీజులు చెల్లించాలి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లతోపాటు ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్,న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వీండీస్, జట్లతోకూడా ఒప్పంద ప్రకారం జరిగే సిరీస్‌లలో పాల్గొంటుందని బిసిసిఐ వర్గాలు తెలిపాయి.

## వన్డే వరల్డ్‌కప్‌లో టాప్‌ఫోర్ జట్లు ఇవే

### ఆసీస్ మాజీ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్



**సిడ్నీ:** భారత్ వేదికగా రెండు నెలల్లోప్రారంభం అవుతున్నఐసిసి వన్డే వరల్డకప్‌కు సంబంధించి అంచనాలు భారీగా ఉన్నాయి. మాజీల అంచనాలు జోరుగా ఉన్నాయి. ఆస్ట్రేలియా మాజీ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్‌కూడా సెమీఫైనల్ జట్లు ఇవే అంటూ తన పోస్టుపెట్టాడు. తమ సొంతజట్టు ఆస్ట్రేలియాను ఇందులోభాగంచేసిన మెక్‌గ్రాత్ భారత్, పాకిస్థాన్, ఇంగ్లండ్‌లను మగిలిన మూడు జట్లుగా వివరించాడు. ఈసారి ఆస్ట్రేలియా సెమీఫైనల్‌చేరేజట్టుగా నిలుస్తుందన్నా ఎవ్వరికీ ఆశ్చర్యం ఉండదని అన్నాడు.

స్వదేశంలో టోర్నీ ఆడనున్న భారత్‌కూడా టాప్‌ఫోర్‌కువెళుతుందని ప్రస్తుత ఫామ్‌నుచూస్తే ఇంగ్లండ్, పాకిస్థాన్‌లు మిగిలిన రెండు బెర్తులను పొందుతాయని అంచనావేసాడు. టాప్ నాలుగు జట్లు ఇవేనని మెక్‌గ్రాత్ వెల్లడించాడు.వీటితోపాటు న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్టుకూడా బలంగానే ఉన్నాయి. అక్టోబరు ఐదున ప్రారంభం అయ్యే మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్,న్యూజిలాండ్లమధ్య తొలిమ్యాచ్ ఉంటుంది. భారత జట్టు తన తొలిమ్యాచ్ అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో ఆడుతుంది. నవంబరు 19న జరిగే ఫైనల్‌తో విజేత ఎవరో తేలిపోతుంది.

## గోధుమలపై దిగుమతి సుంకం తగ్గింపు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** గోధుమలపై దిగుమతి పన్నును తగ్గించడం లేదా తొలగించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా తెలిపారు. ప్రపంచం లోని రెండవ అతిపెద్ద గోధుమ ఉత్పత్తిదారు ధరల పెంపును ఆపడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఇటువంటి ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. రష్యా నుంచి గోధుమలను దిగుమతి చేసుకునే ఆలోచన లేదని చోప్రా తెలిపారు. గత నెలలో ఢిల్లీలో గోధుమల ధరలు 12శాతం పెరిగి మెట్రిక్ టన్ను రూ.25,174కి చేరి ఆరు నెలల గరిష్టస్థాయికి చేరుకున్నాయి. ధరల పెరుగుదలకు కారణం అస్థిర వాతావరణ పరిస్థితులు, ఇది ఉత్పత్తిని ప్రతికూలంగా ప్రభావితంచేసింది. దీన్ని ఎదుర్కోవడానికి, ధరలను తగ్గించే లక్ష్యంతో వ్యాపారుల వద్ద ఉన్న గోధుమ నిల్వలపై ప్రభుత్వం 15 సంవత్సరాలలో మొదటిసారిగా పరిమితిని విధించింది. గోధుమల దిగుమతి సుంకాన్ని తగ్గించడం లేదా తొలగించడం, ధరలను నియంత్రించడానికి స్టాక్ హోల్డింగ్ పరిమితిని మార్చడం వంటి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయని చోప్రా చెప్పారు. ప్రస్తుతం గోధుమ దిగుమతి సుంకం 40శాతం ఉంది. ఇది ఏప్రిల్ 2019లో 30శాతంగా ఉండేది. 2023లో రికార్డుస్థాయిలో 112.74 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ఉన్నప్పటికీ, భారతదేశపు గోధుమ పంట ప్రభుత్వ అంచనాకంటే కనీసం 10శాతం తక్కువగా ఉందని ఒక ప్రధాన వాణిజ్య సంస్థ నివేదించింది. దేశంలోని వార్షిక వినియోగం 108 మిలియన్ మెట్రిక్ టన్నుల గోధుమల కారణంగా, దిగుమతిపన్నును సమీక్షించాల్సిన అవసరం వచ్చింది. ప్రభుత్వం మొత్తం దృష్టి గోధుమలభ్యతపైనేఉంది. ఇటీవల ప్రభుత్వం బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతులన్నింటినీ కేంద్రం నిషేధించడం విశేషం. అస్థిరమైన వాతావరణ సంబంధిత ఉత్పత్తి కారణంగా దేశీయ ధరలు బహుళ సంవత్సరాల గరిష్టస్థాయికి చేరుకున్నందున, వాటిని నియంత్రణలో ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో బియ్యంధరలు తగ్గుముఖంపట్టే అవకాశం ఉంది. భారత్ బియ్యం ఎగుమతి చేసే దేశాలలో మెజారిటీ వాటా కలిగి ఉంది.



## సిప్లా కోసం బ్లాక్ స్టోన్ కొత్త ప్లాన్!


**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్ బ్లాక్‌స్టోన్ భారత్‌లోని మూడో అతిపెద్ద జెనరిక్స్ కంపెనీ అయిన సిప్లాలో మొత్తం 33.47శాతం ప్రమోటర్ వాటాను కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. దీంతో సిప్లా షేరు 1,238.55కి చేరుకుంది. హమీద్ కుటుంబం 1935 సిప్లా కంపెనీని ప్రారంభించారు. ఇప్పుడు వీరికున్న వాటాలనుమొత్తం విక్రయిస్తే, కంపెనీ హమీద్ కుటుంబం పూర్తి నిష్క్రమించినట్లు అవుతోంది. ఒకవేళ బ్లాక్ స్టోన్ సిప్లాలో ప్రమోటర్ వాటా సొంతం చేసుకుంటే, ఇది ప్రైవేట్ ఈక్విటీలో అతిపెద్ద ఒప్పందం కానుంది. ఈ డీల్ ఓకే అయితే, బ్లాక్‌స్టోన్ కంపెనీలో అదనంగా 26శాతం వాటా కొనుగోలుచేయడానికి ఓపెన్ ఆఫర్ ప్రకటించే అవకాశం ఉంది. దీంతో సిప్లాను 59.4శాతం వాటాతో బ్లాక్‌స్టోన్ సొంతం చేసుకోవచ్చు. సిప్లా వృత్తిపరంగా నడిచే సంస్థ. ప్రమోటర్ మార్పు వ్యాపార కార్యకలాపాలపై స్వల్ప ప్రభావాన్ని చూపుతుంది. ఏదేమైనప్పటికీ ఈ డీల్ ఓకే అయితే కొత్త ప్రమోటర్‌గా ప్రభావం కూడా కంపెనీపై పడుతోంది. సిప్లా భవిష్యత్తు గమనం చాలా వరకు కొత్త ప్రమోటర్‌పై ఆధారపడి ఉంటుంది అని కూడా ఒక నివేదిక వెల్లడించింది. 1935లో




ఖ్వాజా అబ్దుల్ హమీద్ స్థాపించిన సిప్లా భారతదేశ సామాజిక-రాజకీయ, ఆర్థిక చరిత్ర లో లోతుగా పాతుకుపోయిందని ఆయన చెప్పారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, మౌలానా అబుల్ కలాం ఆజాద్‌లతో సహా భారతీయ ప్రముఖులచే హమీద్ గణనీయంగా ప్రభావితమయ్యారు. ఔషధ పరిశ్రమలో సిప్లా అసమానమైన స్థానం, ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా తక్కువ ధర జనరిక్ ఔషధాలను ఉత్పత్తి చేయడంలో ఈ కంపెనీ పాత్ర కీలకం. అమెరికన్, జర్మన్, బ్రిటీష్ గుత్తాధిపత్యాన్ని, పేటెంట్ హోల్డర్‌లను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేస్తూ సిప్లాను సరసమైన ఔషధాల ప్రపంచ సరఫరాదారుగా మార్చినందుకు హమీద్ కుమారుడు యూసుఫ్ హమీద్ కృషి చేశారు.

## ఎడెల్వీస్ గ్రూప్ ఛైర్మన్ సహా ఐదుగురిపై కేసులు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఆర్ట్ డైరెక్టర్ నితిన్ దేశాయ్ ఆత్మహత్యకు కారణమయ్యారని ఆరోపణలపై మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ పోలీసులు ఎడెల్వీస్ గ్రూప్ ఛైర్మన్ రాషెష్ షాతో సహ ఐదుగురిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. రుణం చెల్లించాలంటూ దేశాయ్‌ను నిందితులు వేధించారని అతని భార్య





ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు. ఎడెల్వీస్ ఎఆర్‌సి ఒక ప్రకటనలో రుణ రికవరీ కోసం దేశాయ్‌పై ఎటువంటి అనవసరమైన ఒత్తిడి తీసుకురాలేదని ఖండించారు. దేశాయ్ భార్య నేహా దేశాయ్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఖలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్లు 306 ఆత్మహత్యకు ప్రేరేపణ, 34 సాధారణ ఉద్దేశ్యం కిందఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసినట్లు ఒక అధికారి తెలిపారు. ఎఫ్ఐఆర్‌లో ఎడెల్వీస్ ఛైర్మన్ రాషెష్ షా, కంపెనీ అధికారి స్మిత్ షా, కెయూర్ మెహతా అనే మరో వ్యక్తి, ఎడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన ఆర్‌కె బన్సాల్, మధ్యంతర రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా ఎన్‌సిఎల్‌టి నియమించిన జితేందర్ కొఠారీ పేర్లు ఉన్నాయని పోలీస్ అధికారి తెలిపారు. నిందితులను విచారణలో చేరాల్సిందిగా కోరతామని తెలిపారు. తన కంపెనీ తీసుకున్న అప్పుల విషయంలో తన భర్తను పదే పదే మానసిక వేధింపులకు గురిచేశారని, అందుకే ఆత్మహత్య చేసుకున్నాడని నేహా దేశాయ్ ఫిర్యాదులో పేర్కొంది. 'లగాన్', 'జోధా అక్బర్' వంటి ప్రశంసలు పొందిన బాలీవుడ్ చిత్రాలకు పనిచేసిన దేశాయ రాయ్‌గడ్ జిల్లాలోని కర్జాత్‌లోని తన స్టూడియోలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని కంపెనీ రుణదాతలకు రూ.252 కోట్ల రుణాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ చేసింది. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ముంబై బెంచ్ దానిపై దివాలా ప్రక్రియను ప్రారంభించింది. దేశాయ్ కంపెనీ ఎన్‌డి ఆర్ట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ 2016, 2018లో ఇసిఎల్ ఫైనాన్స్ నుంచి రెండు దఫాలుగా రూ.185 కోట్లు అప్పుగా తీసుకుంది. జనవరి 2020 నుంచి తిరిగి చెల్లించడంలో ఇబ్బందులు మొదలయ్యాయి. ఇసిఎల్ ఫైనాన్స్ అనేది ఎడెల్వీస్ గ్రూప్‌కు చెందిన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ విభాగడం. రుణాల రికవరి కోసం దేశాయ్‌ను రషెష్ షా, ఇతరులు 'హింసలు, మానసికంగా వేధించారు' అని నేహా దేశాయ్ తన ఫిర్యాదులో ఆరోపించింది. తన భర్త కష్టపడి కట్టుకున్న స్టూడియోను షా కబ్జా చేసేందుకు ప్రయత్నించారని నేహా దేశాయ్ ఫిర్యాదులో పేర్కొంది.

## వాణిజ్యం

## 88% పెరిగిన బ్యాంకు ఆఫ్ బరోడా లాభం

**ముంబై, ఆగస్టు 5:** ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకు ఆఫ్ బరోడా తాజాగా తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. జూన్ 30, 2023తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభం 87.7 శాతం పెరిగి రూ.4,070 కోట్లకు చేరుకుంది. క్రితం సంవత్సరం ఇదే కాలంలో బ్యాంకు రూ.2,168 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకు మొదటి త్రైమాసిక ఫలితాలు మార్కెట్ అంచనాల కంటే తక్కువగా ఉన్నాయి. సమీక్షిస్తున్న త్రైమాసికంలో నికర వడ్డీ ఆదాయం యేడాది ప్రాతిపదికన 24.42 శాతం పెరిగి 10,997 కోట్ల రూపాయలకు చేరుకుంది. నికర వడ్డీ మార్జిన్ 3.03 శాతం నుంచి 3.31 శాతానికి పెరిగింది. స్థూల నాన్‌పెర్ఫార్మింగ్ అసెట్ రేషియో గత త్రైమాసికంలో 3.79 శాతం నుంచి 3.51 శాతానికి తగ్గడంతో బ్యాంకు ఆస్తి నాణ్యత స్థితి మెరుగు పడింది. అలాగే డిపాజిట్ వృద్ధి కూడా బలంగా ఉంది.





## వరుణ్ బెవరేజెస్ ఫలితాలు భేష్

**ముంబై, ఆగస్టు 5:** వరుణ్ బెవరేజెస్ బలమైన రెండవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. కంపెనీ ఎబిటా వృద్ధిని సంవత్సరానికి 21శాతం నివేదించింది. అయితే ఎబిటా మార్జిన్లు 169 బిపిఎస్ పెరిగి 26.9శాతానికి చేరుకుంది. వరుణ్ బెవరేజెస్ షేరు ధర గత ఒక నెలలో 3శాతం, గత ఆరు నెలల్లో 35శాతానికి పైగా పెరిగింది. యాక్సిస్ సెక్యూరిటీస్, ఎమ్కే వరుణ్ బెవరేజెస్ స్టాక్‌పై 'బై' రేటింగ్‌ను సిఫార్సు చేయగా, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ 'హోల్డ్' రేటింగ్‌ను సిఫార్సు చేసింది. 'మేము డిమాండ్‌పై ఆశాజనకంగా ఉన్నాము. కోర్ కేటగిరిలలో తక్కువ చొచ్చుకుపోవడం, ఎనర్జీ డ్రింక్ స్టింగ్‌కు బలమైన ఆమోదం, కొత్త కేటగిరీలలోకి ప్రవేశించడం. టిపి 5శాతం పెరుగుతుంది. మేము బై రేటింగ్ ఇస్తున్నాం. టార్గెట్ ప్రైస్ రూ.970 అంచనా వేస్తున్నాం' అని ఎమ్కే పేర్కొంది. కంపెనీ అంతర్జాతీయ వ్యాపారం బలమైనపనితీరును నివేదించింది. అయితే ఉత్తర భారతదేశంలో అధిక అకాల వర్షపాతం కారణంగా భారతదేశ వ్యాపారం ప్రభావితమైంది. అయినప్పటికీ, తక్కువ పిఇటి ధరలు. కార్యాచరణ సామర్థ్యాల కారణంగా దాని స్థూల, ఎబిటా మార్జిన్ విస్తరించింది. 2023 కోసం కంపెనీ తన గ్రోత్ మొమెంటం గైడెన్స్‌ను కొనసాగిస్తూనే ఉంది. దాని బలమైన ఆన్-గ్రౌండ్ ఎగ్జిక్యూషన్, విస్తరిస్తున్న తయారీ సామర్థ్యాలు, పంపిణీ పరిధిని పెంచడం ద్వారా మద్దతు ఇస్తుంది. మేము పైన పేర్కొన్న థీసిస్ ఆధారంగా మా బై సిఫార్సును కొనసాగిస్తామన్నారు.




## ఫిషింగ్ స్కామ్‌తో జాగ్రత్త.. ఐఆర్‌సిటిసి వార్నింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** నిత్యం లక్షల సంఖ్యలో ప్రజలు తమ రైలు ప్రయాణం కోసం ఐఆర్‌సిటిసి యాప్‌ను వీక్షిస్తుంటారు. దీని సాయంతోనే డబ్బును చెల్లించి టిక్కెట్లు బుక్ చేసుకుంటుంటారు. ఇప్పుడు సైబర్ నేరగాళ్ల కన్ను వీరిపై పడింది. ఐఆర్‌సిటిసి యాప్ వినియోగించే వారినే లక్ష్యంగా చేసుకొని ఫిషింగ్ స్కామ్ పేరుతో కొత్త తరహా మోసానికి తెరలేపారు. దీంతో భారత్ రైల్వే అత్యవసర హెచ్చరికలు జారీచేస్తూ ఓ ట్వీట్ చేసింది. 'మోసగాళ్లు పెద్దఎత్తున ఐఆర్‌సిటిసి పేరున నకిలీ లింక్‌లను సర్క్యులేట్ చేస్తున్నారు. దాని సాయంతో ఫేక్ 'ఐఆర్‌సిటిసి రైల్ కనెక్ట్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొనే విధంగా ప్రోత్సహిస్తున్నారు. ఈ విషయం మా దృష్టికి వచ్చింది. ఇలాంటి వారి వలలో పడకండి. కేవలం ఐఆర్‌సిటిసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే టిక్కెట్ బుక్ చేసుకోండి. లేదా గూగుల్ ప్లే, యాప్ స్టోర్ల ద్వారా ఐఆర్‌సిటిసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి అని ఐఆర్‌సిటిసి తన అధికారిక ట్విట్టర్ ఖాతా నుంచి హెచ్చరిక జారీచేసింది. అనుమానాస్పద లింక్‌లు కనిపిస్తే వాటిని క్లిక్ చేయకండి అని ఐఆర్‌సిటిసి తెలిపింది. వ్యక్తిగత సమాచారం తెలుసుకోవడం కోసమే సైబర్ నేరగాళ్లు ఇలాంటి చర్యలకు పాల్పడుతుంటారని పేర్కొంది. అధికార వెబ్‌సైట్ కాదనే విషయం తెలియక చాలా మంది ఫేక్ లింక్ సాయంతో నకిలీ వెబ్‌సైట్‌లో తమ సమాచారాన్ని నమోదు చేసి చిక్కుల్లో పడే ప్రమాదం ఉందంటూ హెచ్చరించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.